**మిర్యాలగూడలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు**
➤ మిగతా 2వ పేజీలో..

# నిజం చెపుతాం
Nijam Cheputham — తెలుగు దినపత్రిక

**కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి**
➤ మిగతా 2వ పేజీలో..

సూర్యాపేట | సోమవారం | 26-08-2024 | ఎడిటర్: కామళ్ల కాంతయ్య | సంపుటి: 3 | సంచిక: 183 | పేజీలు: 4 | వెల: రూ.1/-

## ఆ ఆటో డ్రైవర్ లే...

# రూ.175 కోట్లు కొట్టేశారు

**రూ.175 కోట్లు దోచేశారు!- పేదల పేరిట ఆరు ఖాతాలు- రెండేళ్లలో భారీగా లావాదేవీలు- హవాలా మార్గంలో మళ్లింపు- షంషీర్‌గంజ్ ఎస్‌బీఐలో బాగోతం- అధికారుల ఫిర్యాదుతో పోలీసుల దర్యాప్తు- ఇద్దరు నిందితుల అరెస్టు, రిమాండ్**

హైదరాబాద్, ఆగస్ట్25(( నిజం చెపుతాం న్యూస్ )

హైదరాబాద్ నగరంలో ఎస్‌బీఐ బ్యాంక్‌లో భారీ కుంభకోణానికి పాల్పడిన ఇద్దరు నిందితులను సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులిద్దరూ ఆరుగురు పేరిట నకిలీ బ్యాంక్ ఖాతాలు తెరిచి రూ.175 కోట్ల కుంభకోణానికి పాల్పడినట్లు సైబర్ సెక్యూరిటీ బ్యూరో అధికారులు గుర్తించారు. హైదరాబాద్ పాతబస్తీలోని షంషీర్‌గంజ్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఆరు ఖాతాల్లో నగదు లావాదేవీలపై అనుమానంతో బ్యాంక్ అధికారులు ఫిర్యాదు చేశారు.

విచారణలో భాగంగా నకిలీ ఖాతాల్లో అనతికాలంలోనే భారీగా లావాదేవీలు జరిగినట్లు- సైబర్ -క్రై-మ్ పోలీసులు గుర్తించారు. నిందితులు పేదల పేరుతో ఖాతాలు తెరిచి సైబర్ నేరాలకు పాల్పడ్డారని, వివిధ బ్యాంకుల ఖాతాదారుల నుంచి పెద్ద ఎత్తున నకిలీ బ్యాంకు ఖాతాలకు నగదు జమ అయినట్లు- పోలీసుల విచారణలో తేలింది. నిందితులు నగదును క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్, కాంబోడియా తదితర దేశాలకు తరలించినట్లు పోలీసులు కీలక ఆధారాలు సేకరించారు.

ఇటీవకాలంలో హైదరాబాద్‌లోనూ సైబర్-క్రై-మ్ నేరాలు పెరిగిపోవడంతో సైబర్ -క్రై-మ్ పోలీసులు ప్రత్యేక దృష్టిసారించారు. ఈ ముఠాల కోసం వేట మొదలుపెట్టిన సైబర్ -క్రై-మ్ పోలీసులు ఎస్‌బీఐలో నకిలీ ఖాతాల గుట్టరట్టు- చేశారు.

సైబర్ ముఠాలకు అకౌంట్స్ సప్లయ్ చేస్తున్న వారితో పాటు- అకౌంట్ హోల్డర్లలను విచారించి డబ్బు రికవరీ చేసే ప్రయత్నం చేస్తున్నామని పోలీసులు పేర్కొంటున్నారు.

**ఇలా వెలుగులోకి.**

పాతబస్తీ షమ్‌షీర్‌గంజ్‌లోని ఎస్‌బీఐ బ్యాంక్‌లో ఆరు ఖాతాలలో రూ.175 కోట్ల లావాదేవీలకు సంబంధించి ఫిర్యాదులందాయి. ఇద్దరు అటోడ్రైవర్లకు చెందిన ఈ రెండు ఖాతాల ద్వారా రెండు నెలల స్వల్ప వ్యవధిలో పెద్ద మొత్తంలో డబ్బు లావాదేవీలు జరిగినట్లు- గుర్తించారు. ఖాతాదారులు సైబర్ మోసాలకు పాల్పడి గుర్తించారు. ఈ ఖాతాలకు ఉన్న లింక్‌లపై విచారణ



చేపట్టగా ప్రధాన నిందితుడు దుబాయ్ కేంద్రంగా పనిచేస్తున్నట్లు- సైబర్ పోలీసులు గుర్తించారు.

అతనికి చెందిన ఐదుగురు సహచరులు పేద ప్రజలను బ్యాంకు ఖాతాలు తెరిచేందుకు, సైబర్ నేరాలు, హవాలా కార్యకలాపాలకు కమీషన్ ప్రాతిపదికన ఉపయోగించుకున్నట్లు- పోలీసులు గుర్తించారు. బ్యాంకు ఖాతాలు తెరవడంలో అవసరమైన అన్ని పత్రాలను సిద్ధం చేయడంలో షోయిబ్ కీలక పాత్ర పోషించినట్లు- సైబర్ -క్రై-మ్ పోలీసులు నిర్ధారించారు. ఖాతాలు తెరిచిన తర్వాత, చెక్కులపై ఖాతాదారుల సంతకాలు చేయించి తన సహచరులలో ఒకరి కస్టడీలో ఉంచినట్లు తేలింది. కాగా ఇందులో కొంత డబ్బును క్రిప్టో కరెన్సీ ద్వారా దుబాయ్‌కి పంపించారని, ఈకేసులో ప్రధాన నిందితుడి ఆదేశాలను అనుసరించి సహచరులు డబ్బును విత్‌డ్రా చేసినట్లు పోలీసులు గుర్తించారు.

**హవాలా మార్గంలో**

%పాతబస్తీకి చెందిన ఇద్దరు ఆటో డ్రైవర్‌లు వారి బ్యాంక్ అకౌంట్స్ నుంచి హవాల మార్గంలో దుబాయ్‌కి డబ్బుని ట్రాన్స్‌ఫర్ చేశారు. కొంత నగదు డ్రా చేసి మరో అకౌంట్‌లలో డిపాజిట్ చేశారు. ఆటోడ్రైవర్లతో పాటు మరో నలుగురి వెరసి ఆరు బ్యాంక్ అకౌంట్‌లకు 600 కంపెనీలతో లింకు ఉన్నట్లు- సైబర్ -క్రై-మ్ బ్యూరో అధికారులు గుర్తించారు. క్రిప్టో కరెన్సీ ద్వారా డబ్బుని విదేశాలకు పంపారని, అలాగే కొంత డబ్బును హవాలా ద్వారా దుబాయ్, కంబోడియా దేశాలకు పంపించినట్లు పోలీసుల విచారణలో తేలింది.

**కేవలం కమిషన్ మొత్తాలకు ఆశపడే**

హైదరాబాద్‌లోని పాతబస్తీకి చెందిన ఆరుగురు అకౌంట్లు- తెరిచారు. రూ.175 కోట్ల ఈ భారీ స్కాంపై సైబర్ సెక్యూరిటీ- బ్యూరో పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపడుతోంది. కమీషన్ ఒప్పందంఈ కేసులో కీలక నిందితుడు షోయిబ్‌తోపాటు- ఇతర సహచరులు కొంతమంది పేదలతో ఈ ఏడాది ఫిబ్రవరి నగరంలోని షమ్‌షీర్‌గంజ్ ఎస్‌బీఐ బ్రాంచ్‌లో ఆరు కరెంట్ ఖాతాలను తెరిచారు. పథకం ప్రకారం నిరుపేదలను ఎంచుకుని వారి పేరిట బ్యాంక్ ఖాతాలను తెరిచేందుకు ఒప్పించి వారికి కమీషన్ ఆశ చూపించారు. ఈ ఏడాది మార్చి, ఏప్రిల్ నెలలో ఈ ఆరు ఖాతాలలో రూ.175 కోట్లు- లావాదేవీలు జరిపినట్లు బ్యాంక్ అధికారుల ఫిర్యాదు మేరకు సైబర్ పోలీసులు విచారణ ప్రారంభించారు. అయితే సైబర్ నేరగాల కోసం పనిచేసిన మహ్మద్ షాహిబ్, బిన్ హమాద్‌లను సైబర్ సెక్యూరిటీ- బ్యూరో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు.

**అప్రమత్తంగా ఉండాలి**

సైబర్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచిస్తున్నారు. కమిషన్ వస్తుందని వేరొకరి కోసం బ్యాంకు ఖాతా తెరవవద్దని, అనుమానాస్పద లావాదేవీలలో పాల్గొనవద్దని హెచ్చరిస్తున్నారు. బ్యాంకు ఖాతాలను తెరిచి వేరొకరికి వాటిని అప్పగించడం నేరం కిందకు వస్తుందని, మోసగాళ్లు ఇచ్చే కమిషన్ కోసం నేరస్థులుగా మారొద్దని హితవు పలుకుతున్నారు. బ్యాంక్ ఖాతా దారుల సైతం వారి ఖాతా కార్యకలాపాన్ని క్రమం తప్పకుండా పర్యవేక్షించాలని పోలీసులు సూచిస్తున్నారు. పెరిగిన -టె-క్నాలజీని ఆసరాగా చేసుకుని ఇటీ-వల సైబర్ క్రిమినల్స్ మోసాలకు పాల్పడుతున్నారని వివరిస్తున్నారు. ముఖ్యంగా ఓటీ-పీ, లింక్‌ల పేరుతో క్షణాల్లోనే కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారని ఇలాంటి వాటిపట్ల జాగ్రత్తగా ఉండాలని పోలీసులు హెచ్చరిస్తున్నారు.



## రాజేంద్రనగర్‌లో డ్రగ్స్ కలకలం.. నైజీరియన్ కీ లేడీ అరెస్ట్ !

హైదరాబాద్,ఆగస్ట్25( నిజం చెపుతాం న్యూస్ )

హైదరాబాద్ నగరంలోని రాజేంద్రనగర్‌లో మరోసారి డ్రగ్స్ కలకలం రేగింది. ఈక్రమంలో డ్రగ్స్ విక్రయిస్తున్న నైజీరియన్ కిలాడీ లేడీ తంబా ఫిడెల్మా నుంచి 50 గ్రాముల ఎండీఎంఏ, 25 గ్రాముల కొ-కై-న్‌ను సీజ్ చేశారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు నైజీరియన్ కిలాడీ లేడీని అరెస్ట్ చేయగా, మరో నలుగురు పరారీలో ఉన్నారని పోలీసులు వివరించారు.నైజీరియన్ మహిళ నలుగురు సభ్యులతో ముఘా ఏర్పాటు చేసుకుని బెంగుళూరు నుంచి హైదరాబాద్‌కు డ్రగ్స్ సరఫరా చేసి విక్రయిస్తున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ నేపథ్యంలో నైజీరియన్ మహిళ భర్తతో పాటు మరో ముగ్గురు నగరంలోని ప్రముఖులకు డ్రగ్స్ విక్రయిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. గత కొంత కాలంగా నగరంలోని రాజేందర్‌నగర్, సన్‌సిటీ కేంద్రంగా డ్రగ్స్ దందా కొనసాగుతోందని, నిందితులపై ఎన్‌డీపీఎస్ యాక్ట్ కింద కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. నైజీరియాకు చెందిన తంబా ఫిడెల్మాను అరెస్ట్ జైల్‌కు తరలించారు. ఈ కేసులో ప్రధాన నిందితురాలు తంబా ఫిడెల్మా తన ముఠా సభ్యులతో ఎవరెవరికి డ్రగ్స్ విక్రయించిందన్న కోణంలో పోలీసులు విచారణ చేపడుతున్నారు. కాగా వినియోగదారు లలో ప్రముఖులు ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో తేలినట్లు సమాచారం.

## మంచిర్యాలలో పులి సంచారం.. ప్రజల్లో భయం భయం..

జన్నారం, ఆగస్ట్25((( నిజం చెపుతాం న్యూస్ )



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం పొనకల్ గ్రామపంచాయతీ పరిధిలోని పోలీస్ స్టేషన్ వెనుక ఉన్న జువ్విగూడకు చెందిన ఆడే మోహన్ అనే వ్యక్తి ఆవు, దూడపై ఈ నెల 21న పులి దాడి చేసి గాయపరిచింది. గమనించిన యజమాని మోహన్ వెంటనే అప్రమత్తమై అటవీశాఖ అధికారులకు సమాచారం అందించాడు.కాగా, పులి జాడ కోసం సీసీ కెమెరాలు, యానిమల్ ట్రాకర్లు, బేస్ క్యాంపు సిబ్బంది, అటవీశాఖ అధికారులు, హెచ్ టీసీఎస్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు విస్తృతంగా వెతికినా ఆచూకీ లభించలేదు. ఆదివారం నాడు పులి దాడి చేసిన ఆవు, దూడను ప్రభ న్యూస్ రహస్యంగా చిత్రీకరించింది.అయితే, పులిని ఇక్కడే ఉంచేందుకు అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ మేరకు మంచిర్యాల డీఎఫ్‌వో శివ ఆశిష్‌సింగ్ ఆధ్వర్యంలో అటవీశాఖకు చెందిన యానిమల్ ట్రాకర్లు, తాళ్లపేట రేంజ్ అధికారి సుష్మారావు, ఇతర అధికారులు పులి పాదముద్రలను స్పష్టంగా గుర్తించారు. పులి దాదాపు మూడున్నర సంవత్సరాల వయస్సు గల మగ పులిగా భావిస్తున్నారు.

## ప్రభుత్వ చమురు కంపెనీలకు జరిమానా..




హైదరాబాద్,ఆగస్ట్25(( నిజం చెపుతాం న్యూస్ )

దేశంలోని అతి పెద్ద చమురు సంస్థలపై స్టాక్ ఎక్స్ఛేంజీలు బీఎస్ఈ, ఎన్ఎస్ఈ జరిమానా విధించాయి. ప్రమాణాల ప్రకారం ఆయా కంపెనీల బోర్డుల్లో నిర్దేశిత సంఖ్యలో స్వతంత్ర, మహిళా డైరెక్టర్లు ఉండాలన్న లిస్టింగ్ నిబంధనలను పాటించడంలో విఫలమైనందుకే ఈ చర్యలు తీసుకున్నట్లు తెలిపాయి. ఇలా చమురు సంస్థలపై జరిమానాలు విధించడం వరుసగా ఇది ఐదో త్రైమాసికం. జరిమానాకు గురైన కంపెనీల్లో ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ (హెచ్‌పీసీఎల్), భారత్ పెట్రోలియం కార్పోరేషన్ (బీపీసీఎల్) ఆయిల్ ఇండియా, గెయిల్, మంగళూర్ రిఫైనరీ వంటి సంస్థలు ఉన్నాయి. జరిమానాకు సంబంధించిన వివరాలను ఆయా కంపెనీలు ప్రత్యేకంగా స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో పేర్కొన్నాయి. ఈ కంపెనీలపై ఎక్స్ఛేంజీలు 2.41 నుంచి 5.46 లక్షల వరకు జరిమానా విధించాయి. బీపీసీఎల్‌కు 2,41,900 రూపాయలు, హెచ్‌పీసీఎల్‌కు 5,36,900 రూపాయలు, ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్‌కు, మంగళూర్ రిఫైనరీకి 5,36,900 రూపాయల చొప్పున ఫైన్ పడింది. లిస్టింగ్ నిబంధనల ప్రకారం కంపెనీలకు ఎగ్జిక్యూటివ్ లేదా ఫంక్షనల్ డైరెక్టర్ల నిష్పత్తిలో స్వతంత్ర డైరెక్టర్లు ఉండాలి. కనీసం ఒక మహిళా డైరెక్టర్‌కు స్థానం కల్పించాలి.

## ఎస్‌సీవో సమావేశానికి రావాలని మోదీకి పాక్ ఆహ్వానం..



ఇస్లామాబాద్ పర్యటనకు ప్రధాని వెళ్తారా..?

హైదరాబాద్,ఆగస్ట్25(( నిజం చెపుతాం న్యూస్ )

SCO ఎ షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ SCO సమావేశానికి హాజరయ్యేందుకు పాకిస్తాన్‌కు రావాలని ఆ దేశం ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించింది. ఈ ఏడాది ఇస్లామాబాద్‌లో సమావేశం జరుగనున్నది. ఈ భేటీకి షాంఘై కో ఆపరేటివ్ ఆర్గనైజేషన్ సభ్యదేశాల అధినేతలు భేటీకి హాజరుకానున్నారు. అయితే, భారత్-పాక్ మధ్య ప్రస్తుత సంబంధాల నేపథ్యంలో ప్రధాని పాక్‌కు వెళ్లే అవకాశాలు కనిపించడం లేదు. ప్రధాని ఇస్లామాబాద్ పర్యటకు వెళ్తారా..? ఆయన తరఫున ఎవరైనా మంత్రులను పంపిస్తారా? అనేదానిపై వేచి చూడాల్సిందే. ఎస్‌సీవో సమావేశం అక్టోబర్ 15-16 తేదీల మధ్య జరుగనుండగా.. భేటీకి పాక్ ఆతిథ్యం ఇస్తున్నది. సమావేశానికి ఆతిథ్యం ఇచ్చేందుకు సభ్య దేశాలకు అవకాశం ఉంటుంది.

ఇందులో భాగంగా ఈ సారి ఆతిథ్యమిచ్చే బాధ్యత పాక్‌కు దక్కింది. ఇంతకు ముందు కజకిస్థాన్‌లో జరిగిన సమావేశానికి ప్రధాని దూరంగా ఉన్నారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో భేటీకి దూరంగా ఉన్నారు. ఆయన స్థానంలో విదేశాంగ మంత్రి జైశంకర్ హాజరయ్యారు. పాకిస్థాన్‌లో జరిగే సమావేశంలో నేతలకు వర్చువల్‌గా ప్రసంగించే వెసులుబాటు కల్పిస్తారా? లేదా? అన్న విషయంపై ఇప్పటి వరకు స్పష్టత లేదని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎస్‌సీవోలో చైనా, రష్యా, భారత్‌తో పాటు పాక్ సభ్యులు. షాంఘై కో ఆపరేషన్ ఆర్గనైజేషన్‌పై చైనా ఆధిపత్యం ఎక్కువగా ఉంటుంది. చైనా తన బీఆర్ఐ (%దీవత్రీ ఖఅఎ =శ్రీుఎ ×అꠂఱ్‌ఱుజవ%) ప్రోత్సాహం కోసం ఈ వేదికను ఉపయోగిచుకుంటున్నది.

ఈ చైనా ప్రాజెక్టుకు భారత్ మద్దతు ఇవ్వడం లేదు. గతేడాది సైతం ఎస్‌సీవో సంయుక్త ప్రకటనలోనూ బీఆర్ఐ ప్రస్తావనకు భారత్ అనుమతించలేదు. అయితే, భారతదేశం-పాకిస్తాన్ కలిసి పనిచేసే ఏకైక బహుపాక్షిక సంస్థ ఎస్‌సీవో. ఇది శాశ్వత ప్రభుత్వ అంతర్జాతీయ సంస్థ. ఈ ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని కొనసాగించడం దీని లక్ష్యం. 2001 సంవత్సరంలో ఎస్‌సీవో ఏర్పాటు కాగా.. 2003లో అమలులోకి వచ్చింది. ఈ సంస్థ లక్ష్యం సభ్య దేశాల మధ్య పరస్పర విశ్వాసం, సద్భావనను బలోపేతం చేయడం. రాజకీయాలు, వాణిజ్యం, ఆర్థిక వ్యవస్థ, పరిశోధన, సాంకేతికత, సంస్కృతి రంగంలో సమర్థవంతమైన సహకారాన్ని ప్రోత్సహించడం. విద్య, ఇంధనం, రవాణా, పర్యాటకం, పర్యావరణ పరిరక్షణ మొదలైన రంగాల్లో సంబంధాలను మెరుగుపరచడం. సంబంధిత ప్రాంతంలో శాంతి, భద్రత, స్థిరత్వాన్ని నిర్ధారించడం. ఇందులో చైనా, రష్యా, భారతదేశం, పాకిస్తాన్, తజికిస్తాన్, ఉజ్బెకిస్తాన్, కిర్గిజిస్తాన్, కజకిస్తాన్ సభ్య దేశాలుగా ఉన్నాయి.

## ఐఏఎస్ అధికారులకు బదిలీలు, పోస్టింగ్స్

హైదరాబాద్,ఆగస్ట్25(( నిజం చెపుతాం న్యూస్ )

ఏపీలో పలువురు ఐఏఎస్‌లను బదిలీ చేస్తూ ఈరోజు (ఆదివారం) ఉత్తర్వులు జారీ చేసింది. ఇటీవలే శిక్షణ పూర్తి చేసుకున్న కొత్త ఐఏఎస్ లకు పోస్టింగ్ ఇస్తూ 8 జిల్లాలకు సబ్ కలెక్టర్లను ప్రభుత్వం నియమించింది. మార్కాపురం సబ్ కలెక్టర్‌గా వెంకట్ త్రివినాగ్, పాలకొండ సబ్ కలెక్టర్‌గా యశ్వంత్‌కుమార్ రెడ్డి, నర్సీపట్నం సబ్ కలెక్టర్‌గా కల్పశ్రీ, పెనుకొండ సబ్ కలెక్టర్‌గా మౌర్య భరద్వాజ్, తిరుపతి సబ్ కలెక్టర్‌గా రాఘవేంద్ర మీనా, పాడేరు సబ్ కలెక్టర్‌గా శౌర్యమన్ పటేల్, కందుకూరు సబ్ కలెక్టర్‌గా తిరుమణిశ్రీ పూజ, తెనాలి సబ్ కలెక్టర్‌గా సంజన సింహ నియామకమయ్యారు.

# కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వాలి



కాంగ్రెస్ పార్టీ నాయకులు నర్సింహ్మా

సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 25(నిజం చెపుతాం):మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు కుక్కల నరసింహ్మా,ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడటంలో రాజగోపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని,కెసిఆర్ కి ఎదురు నిలబడిన ఒకే ఒక్క నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ప్రజల్లో ఆదరణ ఎక్కువగా ఉన్న వ్యక్తి,ఆపదలో ఉన్న పేద ప్రజలను ఆదుకునే నాయకుడు రాజగోపాల్ రెడ్డి,ఇలాంటి వ్యక్తికి మంత్రి పదవి ఇచ్చినట్లయితే మునుగోడు నియోజకవర్గంతో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్తారని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# కంపసాగర్ గ్రామ పారిశుద్ధ్య కార్మికుడికి ఆర్థిక సహాయం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం)

కంపసాగర్ గ్రామానికి చెందిన మైనం పెంటయ్య, గ్రామ పారిశుద్ధ్య కార్మికుడు, కొద్ది రోజుల క్రితం ప్రమాదంలో గాయపడిన విషయం తెలిసింది. ప్రమాదం తరువాత, ఆయన హైదరాబాద్‌లో చికిత్స తీసుకోగా, ప్రస్తుతం ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ పరిస్థితిలో, పెంటయ్యను పరామర్శించేందుకు కొండ భాస్కర్ గారు గ్రామానికి వచ్చి, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. పెంటయ్యకు ఆర్థికంగా సహాయంగా, రూ. 10,000/- మద్దతుగా అందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, స్నేహితులు, మరియు అనేక మంది గ్రామస్తులు పాల్గొన్నారు. వారిలో ముఖ్యులు మైనం నాగయ్య, పరంగి నాగరాజు, మామిడి వెంకన్న, కోట్టల కోటయ్య, పాతకోటి గురువయ్య, మైనం కృష్ణ, బోల్లెంపల్లి రేవంత్, దైద అరుణ్, వల్లపు వెంకన్న, ఎల్లవుల శీను, బందారపు యాదగిరి, మేదరి సైదులు, జిట్టబోయిన నాగరాజు, ఎల్లవుల మహేష్, డాక్టర్ లక్ష్మణ్, బోడ్డుపల్లి సతిష్, సింగం సైదులు తదితరులు ఉన్నారు.ఈ సంఘటన గ్రామ ప్రజల మద్దతు మరియు సహకారం ఎంతటి విలువైనదో తెలిపింది. గ్రామస్థులు, పేదలకు, వృద్ధులకు, అనారోగ్య బాధితులకు ఎల్లప్పుడూ చేయూత అందించాలని అనుకుంటున్నారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో సామాజిక బాధ్యతను అవగాహన చేయడమే కాకుండా, బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందించడం జరిగింది.

## మిర్యాలగూడలో ఘనంగా బీపీ మండల్ జయంతి



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద బీహార్ మాజీ ముఖ్యమంత్రి బిందేశ్వరీ ప్రసాద్ మండల్ (బీపీ మండల్) జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు చేగొండి మురళీ యాదవ్, కొర్ర పిడత సురేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రసంగించారు. వారు మాట్లాడుతూ, బీసీలకు 27% రిజర్వేషన్ ప్రాధాన్యతను మరియు బీపీ మండల్ యొక్క ప్రత్యేకతలను వివరించారు.

బీపీ మండల్ ప్రత్యేకతలు:

1. లిమండల్ కమిషన్:లి 1979లో బీపీ మండల్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన కమిషన్, భారతదేశంలో ఆర్థిక మరియు సామాజికంగా వెనుకబడిన కులాల పరిస్థితులను అధ్యయనం చేసింది. ఈ కమిషన్ సిఫారసు చేసిన 27% రిజర్వేషన్ ప్రాతిపదికన అణగారిన తరగతులకు విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ కల్పించబడింది.2. లిరిపోర్ట్లి: మండల్ కమిషన్ 3743 పేజీల రిపోర్ట్ సమర్పించింది, ఇందులో 52% మంది జనాభా సామాజిక, ఆర్థికంగా వెనుకబడినవారని గుర్తించింది. ఇందులో 11 రకాల మల్టీ-డైమెన్షనల్ పారామీటర్స్ ఆధారంగా బీసీల గుర్తింపు జరిగింది.3. లిరిజర్వేషన్ల అమలు:లి బీపీ మండల్ సిఫారసుల ఆధారంగా 1990లో కేంద్ర ప్రభుత్వం 27% రిజర్వేషన్లు అమలులోకి తెచ్చింది. ఇది అప్పటి భారతదేశ రాజకీయ, సామాజిక రంగాలలో గొప్ప పరిణామంగా నిలిచింది.

4. లిసామాజిక న్యాయం:లి మండల్ కమిషన్ రిపోర్ట్ ద్వారా బీసీల హక్కుల పరిరక్షణకు, సమాన అవకాశాలు కల్పించేందుకు బీపీ మండల్ కృషి చేశారు. ఆయన ప్రతిపాదించిన విధానాలు బీసీల సామాజిక, ఆర్థిక, విద్యా రంగాలలో ఎదుగుదలకు బాటలు వేశాయి.5. లిస్వచ్ఛంద ఐక్యత:లి బీపీ మండల్ ఆశయాలను సాధించడానికి, బీసీ సంఘం నాయకులు బీసీలందరినీ ఐక్యంగా ఉండాలని, కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజు, శివకృష్ణ, ఉమామహేశ్వరరావు, జలనీల రాజశేఖర్, చెరుపల్లి సుధాకర్, సుదర్శన్, మందా లక్ష్మణ్, హరీష్ తదితరులు పాల్గొన్నారు. బీసీల హక్కుల కోసం బీపీ మండల్ ఆశయాలను నిలబెట్టుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆవశ్యకతను నేతలు వివరించారు.

# ప్రొఫెసర్ కోదండరామ్ ని కలిసి ఆంధ్రలో పనిచేస్తున్న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల గూర్చి వినతిపత్రం అందజేత

**మన్నె నర్సింహ్మ రెడ్డి**



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 25 (నిజం చెపుతాం):శాసనమండలి ఎమ్మెల్సీగా ప్రమాణం చేసిన ప్రొఫెసర్ కోదండరాం,ని మన్నె నరసింహారెడ్డి కలవడం జరిగింది.సందర్భంలో ఒక ప్రధాన సమస్యని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకెల్లారు.సామ సుధాకర్ రెడ్డి గ్రామం ఆరెగూడెం,మండలం చౌటుప్పల్ వీరు ప్రస్తుతం ఉమ్మడి కర్నూల్ డిస్టిక్ ఆదోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజ్ ప్రిన్సిపల్ గా పనిచేస్తున్నారు.రాష్ట్రం విడిపోయినప్పుడు సుమారు 1380 పదమూడు వందల ఎనభై,మంది తెలంగాణలో పుట్టి పెరిగి చదువుకొని ప్రభుత్వ ఉద్యోగంలో చేరి ఆంధ్రప్రదేశ్లో ఉద్యోగం కేటాయించడం జరిగింది.ఇలా మన తెలంగాణ రాష్ట్రానికి సంబంధించిన వాళ్ళు 1380 మంది ఆంధ్రప్రదేశ్లో ఉద్యోగం చేస్తున్నారు.గత 10 పది సంవత్సరాలుగా ఇలా ఉద్యోగం చేస్తున్న వాళ్ళు కుటుంబాలకు దూరంగా ఆంధ్రప్రదేశ్లో ఉండాల్సి వస్తుంది.వీరిని తెలంగాణ రాష్ట్రంలో తిరిగి తీసుకురావాల్సిన అవసరం తెలంగాణ ప్రభుత్వం మీద ఉంది.ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ని కలిసి విజ్ఞప్తి చేశారు.

## కట్టమీది ముత్యాలమ్మ తల్లికి బోనం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం)

శ్రావణమాసపు బోనాల పండుగ సందర్భంగా మిర్యాలగూడ 2వ వార్డులో పందిర్లపల్లి చెరువు కట్ట పక్కన కొలువైన కొంగు బంగారు తల్లి శ్రీ శ్రీ శ్రీ కట్టమీది ముత్యాలమ్మ తల్లికి ఈ రోజు భక్తిశ్రద్ధలతో బోనాలను సమర్పించడం జరిగింది. 2వ వార్డు కౌన్సిలర్ బాసాని అలివేలు గిరి ఆధ్వర్యంలో ఈ పండుగను ఘనంగా నిర్వహించారు.తాళ్లగడ్డ, చైతన్య నగర్, చౌదరి కాలనీ, రామచంద్ర గూడెం నుండి అధిక సంఖ్యలో మహిళలు బోనాలను తీసుకువచ్చి ముత్యాలమ్మ తల్లికి సమర్పించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి హాజరయ్యారు. అలాగే గాయం ఉపేందర్ రెడ్డి, స్కైలాబ్ నాయక్, చిలుకూరి బాలకృష్ణ, జలంధర్ రెడ్డి, మేకల శ్రీనివాస్, బంటు లక్ష్మీనారాయణ తదితరులు కూడా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు తమ ప్రసంగంలో ఈ ప్రాంతీయ సంస్కృతి, సంప్రదాయాల మహత్తును వివరిస్తూ, భక్తుల భక్తి శ్రద్ధలను అభినందించారు. భక్తులతో కళకళలాడిన ఈ వేడుకలో పాల్గొన్న వారంతా తల్లికి తమ పూజలు సమర్పించుకుని, కట్టమీది ముత్యాలమ్మ తల్లికి శిరస్సు వంచారు.

## బీపీ మండల్ స్ఫూర్తితో కులగణన సాధించుకుంటాం



బీసీ నేత జూకంటి ప్రవీణ్ కుమార్

రాజాపేట,ఆగస్టు 25(నిజంచెపుతాం)

బీసీ రిజర్వేషన్ల పితామహుడు ,బీహార్ మాజీ ముఖ్యమంత్రి,భిందేశ్వరి ప్రసాద్ మండల్ 106వ జయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల కేంద్రంలోని గాంధీ కూడలిలో బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ దేశంలోని వెనుకబడిన వర్గాల స్థితిగతుల అధ్యయనం కోసం ఏర్పడిన జాతీయ బీసీ కమిషన్ ( మండల్ కమిషన్ )చైర్మన్ గా వ్యవహరించి బీసీల అభ్యున్నతి కోసం 40 సిఫార్సులు చేసిన మహనీయుడు బీపి మండల్ మాత్రమేనన్నారు. బీసీలకు కేంద్రీయ విద్యాలయాల్లో, ఉద్యోగాల్లో 27 శాతం రిజర్వేషన్లు అమలు అవుతున్నాయంటే ఆ మహనీయుని కృషి ఫలితమేనన్నారు. బీపీ మండల్ స్ఫూర్తితో బీసీల సమగ్ర కులగణన సాధించుకొని బిసి రిజర్వేషన్ల పెంపు కోసం ఉద్యమిస్తామన్నారు. బీసీల సంక్షేమానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చిమ్మి సత్యనారాయణ,బాల్ద శ్రీకాంత్,బత్తిని యాదయ్య గౌడ్ మరియు వివిధ కుల సంఘాల నేతలు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం ప్రారంభం: ప్రజల కోసం ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం)

లిదామరచర్ల మండలం వీర్లపాలెం గ్రామంలో మ్యాక్స్ కేర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ, "వ్యాధులను నివారించడానికి కంటే ముందుగానే జాగ్రత్తలు తీసుకోవడం ముఖ్యం," అని ఎమ్మెల్యే అన్నారు. వర్షాకాలం సమయంలో విష రోగాల ప్రమాదం అధికంగా ఉండటంతో, గ్రామస్థులు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన మ్యాక్స్ కేర్ హాస్పిటల్ బృందానికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

మిర్యాలగూడ నియోజకవర్గంలో ఉన్న డాక్టర్లు, హాస్పిటల్స్ ఇలా ఉచిత వైద్య శిబిరాల ద్వారా తమ సేవలు అందించాలని ఆయన పిలుపునిచ్చారు.

## మిర్యాలగూడలో రెండు ఘోర రోడ్డు ప్రమాదాలు



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం)

నల్గొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో రెండు వేరువేరు ఘోర ప్రమాదాలు సంభవించాయి. ఓ ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు డి సి ఎం ను ఢీకొట్టడంతో ఒక ప్రమాదం సంభవించగా అదుపుతప్పి మరో ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఈ రెండు సంఘటనలు ఆదివారం తెల్లవారుజామున చోటు చేసుకున్నాయి.

వివరాల ప్రకారం.. వేములపల్లి మండలం శెట్టిపాలెం సమీపంలో అద్దంకి, నార్కట్ పల్లి రహదారిపై బాపట్ల నుంచి హైదరాబాద్ వెళుతున్న ప్రైవేట్ బస్సు డిసిఎంను ఢీ కొట్టింది. ట్రావెల్స్ బస్సు క్లీనర్ అక్కడికక్కడే మృతి చెందాడు. ముందు భాగంలో కూర్చున్న మరో ఐదు మందికి తీవ్ర గాయాలయ్యాయి.గాయాలైన వారిని మిర్యాలగూడ ఏరియా ఆసుపత్రికి తరలించారు. ట్రావెల్స్ బస్సులో 30 నుంచి 40 మంది ప్రయాణికులు ప్రయాణిస్తున్నట్లు తెలిసింది. ట్రావెల్స్ బస్సు నిద్ర మత్తులో ఉండటం వలన ఈ ప్రమాదం సంభవించినట్లు కూడా భావిస్తున్నారు.అదేవిధంగా వేములపల్లి సమీపంలో మరో రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అద్దంకి నార్కట్ పల్లి రహదారిపై అదుపుతప్పి ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. బస్సు బోల్తా ఘటనలో బస్సులో ఇరుక్కున్న వారిని బయటకు తీశారు.స్వల్ప గాయాలు కావడంతో పలువురిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ బస్సు జగిత్యాల నుంచి దర్శి వెళుతున్న ప్రైపెట్ ట్రావెల్స్ బస్సు బోల్తా పడిన సంఘటనలో పలువురికి గాయాలయ్యాయి. బస్సు బోల్తా ఘటనలో బస్సులో ఇరుక్కున్న వారిని బయటకు తీశారు.స్వల్ప గాయాలు కావడంతో పలువురిని మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ బస్సు జగిత్యాల నుంచి దర్శి వెళుతున్నట్లు సమాచారం. బస్సు డ్రైవర్ నిద్ర మొత్తం ఉండటం వల్లనే ఈ ప్రమాదం కూడా సంభవించిందని పోలీసులు భావిస్తున్నారు. ఈ ప్రమాదాలకు సంబంధించి పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

## మదర్ సర్వీస్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవం - డాక్టర్ మూసా అలీఖాన్ కు ఆహ్వానం




మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం)

విజయవాడలో ఘనంగా జరుగుతున్న మదర్ సర్వీస్ సొసైటీ ద్వితీయ వార్షికోత్సవానికి ఆత్మీయ అతిది గా ఆహ్వానించినందుకు సదా మే సంతోషం. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం, జనసేన ఉమ్మడి పార్టీల నాయకులు, ఎమ్మెల్సీ లు, మంత్రులు, స్థానిక శాసన సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, సేవా సంస్థల ప్రతినిధులు, సినీ, రాజకీయ నాయకులు, మరియు సమాజ సేవకులు పాల్గొంటున్నారని తెలుసుకొని మదర్ సర్వీస్ సొసైటీకి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలి -ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25(నిజం చెపుతాం). పట్టణంలోని తాళ్ళగడ్డ పందిర్లపల్లి చెరువు కట్ట లిముత్యాలమ్మ తల్లి బోనాల మహోత్సవం మరియు యాద్గరిపల్లి గ్రామంలోని లిముత్యాలమ్మ తల్లి బోనాల జాతరలోలిపాల్గొన్న మిర్యాలగూడ



శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆడపడుచులతో కలసి అమ్మవారికి బోనాలు సమర్పించి మిర్యాలగూడ నియోజకవర్గ ప్రజలందరు ఆయురారోగ్యాలతో ఉండాలంటూ ప్రత్యేక పూజలు చేశారు.. . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## మిర్యాలగూడ మండలంలో గుడిసెలకు మంట: జన విజ్ఞాన వేదిక నేతలు స్పందన





మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం)

మిర్యాలగూడ మండలం కురియ తండా గ్రామంలో గత మూడు నెలలుగా గుడిసెలు గడ్డివాములు దగ్ధమవుతున్న విషయాన్ని తెలుసుకున్న జన విజ్ఞాన వేదిక పౌర ప్రజాసంఘాల నాయకులు ఆదివారం ఆ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ధనావత్ సూర్య మరియు ఉప సర్పంచ్ ధనావత్ థావు మాట్లాడుతూ, గ్రామంలో మధ్యాహ్న సమయాల్లో ధనావత్ నంధ్యా, సోమ్లా గుడిసెలు, ధనావత్ విజయేందర్ 500 కట్టల గడ్డివాము కాలిపోయిందని తెలిపారు.జన విజ్ఞాన వేదిక పౌర ప్రజాసంఘాల నాయకులు డాక్టర్ రాజు, కోల శ్రీనివాస్, కస్తూరి ప్రభాకర్ పేర్కొంటూ, గ్రామ ప్రజలు మంత్ర తంత్రాలకు భక్తిపాలకులు కావడం వల్ల ఆర్థిక, మానసిక నష్టాలను ఎదుర్కొనకుండా శాస్త్రీయంగా ఆలోచించి తగు నివారణ చర్యలు చేపట్టాలని సూచించారు. జె కొండల్ రెడ్డి, సుదర్శన్ రెడ్డి, కందుకూరి సుదర్శన్ మాట్లాడుతూ, గ్రామంలో త్వరలో మూఢనమ్మకాల నిర్మూలనకై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ధనావత్ బలరాం, మహేష్, హరి, వాల్య, తేజ, బబ్రు తదితరులు పాల్గొన్నారు.

## నారాయణపురంలో ఘనంగా మద్దెలమ్మ పండుగ నిర్వహించిన పద్మశాలీలు



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం ఆగస్టు 25 (నిజంచెపుతాం):సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో పద్మశాలి నాయకులు,కార్మికులు ఆధ్వర్యంలో ఘనంగా మద్దెలమ్మ పండుగను నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నందున ఈ యొక్క మద్దెలమ్మ దేవతకు పండుగ చేసినట్లయితే విస్తారంగా వర్షాలు కురుస్తాయని,పంటలు బాగా పండుతాయని సకల జీవరాసులకు ఉపయోగ చేకూరుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి కుల సంఘం అధ్యక్షులు సూరెపెల్లి జెన్నయ్య,వంగరి రఘు, చెరుపల్లి లక్ష్మయ్య,సోలాపురం వెంకటేశం,గంజి రాములు,దోర్నాల శ్రీను,విడెం జనార్ధన్,దువ్వ అంజయ్య,మేకని రామకృష్ణ,గంజి వేణు,సూరపల్లి జవహర్,గర్దాస్ రాఘవేంద్ర,బొల్ల వినోద్,ప్రతాప్,తదితరులు పాల్గొన్నారు.

## మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



రిపోర్టర్ కృష్ణ,సంస్థాన్ నారాయణపురం,ఆగస్టు 25 (నిజం చెపుతాం):ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పాలిటి వరం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,సిఫార్సుతో సంస్థాన్ నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన చిలువేరు గాలయ్య కు50000/-,జక్కిడి శ్రీధర్ రెడ్డి,కి 60000, కోనేటి వెంకటమ్మ,60000 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు బాధిత కుటుంబాలకు సంస్థాన్ నారాయణపూర్ మండల కాంగ్రెస్ నాయకులు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి,మండల పార్టీ అధ్యక్షులు ఏపూరి సతీష్,జిల్లా ఉపాధ్యక్షులు మ%శీ%దుగుల బాలకృష్ణ,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ,జక్కిడి బాల్ రెడ్డి,బాలు నాయక్,అందే యాదయ్య,జక్కల యాదయ్య,ఉప్పల కృష్ణ, రాచకొండ రమేష్ బాబు,చిలుకూరి శీను,గుదే మల్లేష్ అంతటి ఇస్తారి,బుషి, బల్గురి శివ,నవీన్,మారగోని శంకర్,హేమెంధర్,బాకారం శీను తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి... కర్రె ప్రవీణ్




యాదగిరిగుట్ట,ఆగష్టు25(నిజంచెపుతాం)

భారతీయ జనతా పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం యాదగిరిగుట్ట పట్టణంలో ఆదివారం పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్,మండల అధ్యక్షులు గుంటిపల్లి సత్యంఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈనెల 27న మున్నూరు కాపు సంఘంలో జరిగే సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజ్యసభ సభ్యులు, ఓబిసి జాతీయ అధ్యక్షుడు డాక్టర్ లక్ష్మణ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ కాసం వెంకటేశ్వర్లు హాజరవుతారని. నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. రాబోయే స్థానిక సంస్థల్లో ఎన్నికల్లో పార్టీని బలోపేతం చేస్తామన్నారు.పార్టీ సభ్యత్వ నమోదు ప్రబారి కాదూరి అచ్చయ్య మాట్లాడుతూ గ్రామ స్థాయిలో పార్టీని బలోపేతం చేయడానికి ప్రతి ఒక్క కార్యకర్త అహర్నిశలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గజం సంతోష్ కుమార్,ఆకుల చంద్రమౌళి,దొమ్మాట ప్రభాకర్, నరేష్, శ్రావణ్, శివ, కర్రే శ్యామ్, భోగ అజయ్, గాదె వంశీ, తదితరులు పాల్గొన్నారు.

## అకస్మాత్తుగా అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసిన ఐసిడిఎస్ అధికారిణి శైలజ



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 25(నిజం చెపుతాం)

భువనగిరి పట్టణ కేంద్రంలోని అకస్మాత్తుగా ఆర్బి నగర్ అంగన్వాడి కేంద్రాలు ఐ సీ డి ఎస్ ప్రాజెక్ట్ భువనగిరి సిడిపిఓ అధికారిణి శైలజ సందర్శించి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... లబ్ధిదారులందరికీ పౌష్టికాహారం అందించాలి ప్రీ స్కూల్ కార్యక్రమాలు టైం టేబుల్ ప్రకారం నడిపించాలి అందరూ అంగన్వాడి కేంద్రంలోని భోజనాలు చేయాలి గర్భిణీలు బాలింతలు ప్రతిరోజు వచ్చి వేడి అన్నము పాలు గుడ్డు తినాలి అని టీచర్ల కు హెల్పర్ కు చెప్పారు. పౌష్టికాహారం పై నిర్వహణలో నిర్లక్ష్యం వస్తే తగిన చర్యలు తీసుకుంటామని సిడిపిఓ శైలజ హెచ్చరించారు.

## రాణి రుద్రమదేవి వినాయక ఉత్సవ కమిటీ నియామకం -అధ్యక్షురాలు గా పోలోజు శ్రీలత





చౌటుప్పల్,ఆగష్టు25 (నిజంచెపుతాం):

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని విద్యానగర్ లోని (చందన ప్లే స్కూల్ పక్కన) రాణి రుద్రమదేవి వినాయక ఉత్సవ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా పోలోజు శ్రీలత ఎన్నికయ్యారు. కమిటీ సభ్యులుగా చోల్లేటి పద్మజ,గుత్తికొండ ఉషారాణి,ఎర్రగొల్ల అరుణ,వినుకొండ సరిత,బైరు ఝాన్సీ,సంగెం ప్రశాంతి,బొజ్జ రజని, దంతూరి రాజశ్రీ,ఎలవర్తి నవ్య శ్రీ, పుట్ట రమణ,బొమ్మ రమ్య,దాసోజు సంధ్య,కాలుముల ఈశ్వరి లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు పోలోజు శ్రీలత మాట్లాడుతూ కాలనీ ప్రజలు మరియు భక్తుల సహకారంతో వినాయక నవరాత్రి ఉత్సవాలు,సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించేందుకు తీర్మానించామన్నారు.

## కూచిపూడి నాట్యంతో యూనివర్సల్ బుక్ ఆఫ్ అవార్డు అందుకున్న కుమారి జ్యోతిర్మయి రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 25(నిజం చెపుతాం)

హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం రోజు మైథిలి ఆర్ట్స్, హైదరాబాద్ వారు నిర్వహించిన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్టణానికి చెందిన మోత్కూపల్లి ప్రియాంక రెడ్డి,హరినాథ్ రెడ్డి గారి కుమార్తె కుమారి జ్యోతిర్మయి రెడ్డి కూచిపూడి నాట్యమును చూసీ యూనివర్సల్ బుక్ ఆఫ్ అవార్డు కార్యక్రమ నిర్వాహకులు ఆమెకు అందజేశారు. ఈ సందర్బంగా డాన్స్ మాస్టర్ రమేష్ రాజ్, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు డాక్టర్ ఏంపల్ల బుచ్చిరెడ్డి,గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి తదితరులు కుమారి జ్యోతిర్మయికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.

## బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ 106వ జయంతి వేడుకలు



బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి

యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 25(నిజం చెపుతాం)

యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద బీసీ రిజర్వేషన్ల పితామహుడు మాజీ ముఖ్యమంత్రి మాజీ జాతీయ బీసీ కమిషన్ చైర్మన్ బిందేశ్వర ప్రసాద్ బిపి మండల్ 106వ జయంతిని జిల్లా బీసీ సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి అధ్యక్షత వహించి ఈ సంధర్బంగా మాట్లాడుతూ..బీసీల అధ్యుడు.(బీపీ మండల్) బిందెశ్వరి మండల ప్రసాద్ ఉత్తర ప్రదేశ్ లో 25 ఆగస్టు 1918లో జన్మించారు. ఆయన పెరిగింది. బీహార్ లోని మాదాపూర్ జిల్లా మోరి గ్రామంలో 1952లో బీహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరపున తొలిసారి గెలుపొందారు. బలహీన వర్గాలైన కుర్మీలపై అగ్రవర్ణ రాజపుత్రుల దాడులను ఖండించారు. ఈ దాడులపై అసెంబ్లీలో మాట్లాడానికి నాడు అసెంబ్లీలో బీహార్ సీఎం అవకాశం ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం సంయుక్త సోషలిస్టు పార్టీని స్థాపించారు. బీహార్ లో ఏడవ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన వెంటనే 1978లో మండల కమిషన్ ఏర్పాటు చేశారు.1980 డిసెంబర్ 31న నివేధిక కూడా సమర్పించారు. ఆ నివేదిక పది సంవత్సరాల తర్వాత వీపీ సింగ్ ప్రధాని కలిసి మండల కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. ఈ రకంగా ఆయన ఎన్నో సేవలను బీసీల కోసం అందించడం జరిగింది. మనమంతా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని బీసీలను కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు పథకం లక్ష్మీనారాయణ గౌడ్, సాబన్ కార్ వెంకటేష్, రేకల శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్ వెంకటాచారి,నరేష్, నారాయణ,మోహన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

## యాదాద్రిశూడీని దర్శించుకున్న జస్టిస్ పీసీ ఘోష్



యాదగిరిగుట్ట,ఆగస్టు25(నిజంచెపుతాం)

యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని ఆదివారం కాళేశ్వరం ప్రాజెక్టు కమిషన్ చైర్మన్ జస్టిస్ పినాకి చంద్ర ఘోష్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. అర్చకులు ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి. ప్రధాన ఆలయంలో స్వయంభుని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముఖముండపంలో అర్చకులు వేదాశీర్వచనం నిర్వహించారు. ఆలయ ఈవో భాస్కరరావు స్వామి వారి ఫోటో అభిషేక లడ్డూ ప్రసాదం అందజేశారు.

## శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆహ్వానం



మిర్యాలగూడ ప్రతినిధి ఆగస్టు 25 (నిజం చెపుతాం)

ఆగస్టు 26 సోమవారం ఉదయం 9:30 నిమిషాలకు శ్రీ కృష్ణ జన్మాష్టమి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని నాగార్జున నగర్ లోని యాదవ సంఘం భవనంలో మిర్యాలగూడ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి మరియు డిసిసి అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్ విచ్చేస్తున్నారు .. కావున మిర్యాలగూడ నియోజకవర్గ యాదవ సోదరులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొని విజయవంతం చేయగలరు..

## శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ను దర్శించుకున్న శ్రావణి



సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతా%శీ% న్యూస్

శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దీవెనలు ప్రజలందరి పై ఉండాలని శ్రావణి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం తాళ్లగడ్డ లోని శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం లో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించు కొని మాట్లాడారు సూర్యాపేట ప్రజలందరిని అమ్మవారు చల్లగా చూడాలని అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో గాజుల సైదులు ప్రవీణ్ రాజు ఎల్లయ్య విజయ్ వెంకన్న కుటుంబ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

# వర్ధమానుకోట మట్టిలో మెరిసిన మాణిక్యం.. డాక్టరేట్ రామచంద్రు

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 25 నిజం చెపుతాం



సూర్యాపేట జిల్లా నాగారం మండలం, వర్ధమానుకోట గ్రామానికి చెందిన మట్టిపెల్లి చక్రయ్య (లేట్) - కొమురమ్మ దంపతుల రెండవ కుమారుడైన మట్టిపెల్లి రామచంద్రు కి ప్రొఫెసర్ చెన్న కృష్ణారెడ్డి పర్యవేక్షణలో " హీట్ అండ్ మాస్ ట్రాన్స్‌ఫర్ అనాలసిస్ ఆఫ్ ఎంహెచ్డి నాన్-న్యూటోనియన్ నానో ఫ్లూయిడ్స్ ఫ్లో విత్ గైరోటాక్టిక్ మైక్రో ఆర్గానిసమ్స్ ఇన్ ఎ పోరస్ మీడియం ఓవర్ డిఫరెంట్ జామెట్రీస్" అనే అంశంపై పరిశోధనలు చేసి గ్రంథాన్ని సమర్పించినందుకుగాను ఉస్మానియా యూనివర్సిటీ డాక్టరేట్ అవార్డును ప్రకటించింది. రామచంద్రు విద్యాభ్యాసం తన స్వగ్రామంలోనే ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి వరకు పూర్తి చేసి, ఉన్నత విద్యను అభ్యసించాలన్న పట్టుదలతో ఇంటర్, డిగ్రీ అనంతరం పీజీ, బీఈడీ ఎంట్రెన్స్ లో ఉత్తమ ర్యాంక్ సాధించి ఎమ్మెస్సీ, బీఎడ్ ఉస్మానియా క్యాంపస్ లో పూర్తి చేశారు. విద్యాభ్యాసం చేస్తూనే తెలంగాణ వస్తే మన జీవితాలు మారతాయి తెలంగాణ నిర్మాణం మా హక్కు అంటూ తెలంగాణ ఉద్యమంలో డిగ్రీ చేస్తున్న నాటి నుండే సూర్యాపేట తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టెంట్ వేసి నిరాహార దీక్షలు, పలు కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. నాడు జెఎసి తలపెట్టిన విద్యార్థి మహా గర్జనకు సూర్యాపేట నుండి విద్యార్థులను మమేకం చేసి కొట్లాడిన వారిలో తను ఒక్కడు. ఆ తర్వాత వరంగల్ కాకతీయ యూనివర్సిటీలో పోలికేక సభకు పూర్వ నల్గొండ జిల్లా అర్వపల్లి నుండి కాకతీయ యూనివర్సిటీ పొలికేక సభ వరకు 150 కిలోమీటర్ల మేర పది రోజులపాటు పాదయాత్ర చేసి పొలి కేక సభలో పాల్గొన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వేదికగా 18 మార్చ్ 2011 రోజున తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశ పెట్టాలని 33 మందితో ఆమరణ నిరాహార దీక్షను చేపట్టిన వారిలో రామచంద్రు(చందు) ముఖ్యుడు. దీక్షను ప్రస్తుత ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం 5 రోజుల అనంతరం నిమ్మరసం ఇచ్చి విరమింప చేశారు. ఉద్యమంలో జేఏసీ తలపెట్టిన ఎన్నో ఉద్యమాలలో చురుగ్గా పాల్గొని జైలు గోడల మధ్య బతికి, లాఠీ దెబ్బలు సైతం లెక్కచేయకుండా ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాల్లో పాల్గొన్నారు. విద్యాభ్యాసం పూర్తయ్యాక బోధన మీద ఉన్న మక్కువతో మహాత్మ గాంధీ యూనివర్సిటీలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తూ, గణిత శాస్త్రం మీద ఉన్న ఆసక్తి, కొత్త ఆవిష్కరణలు చేయాలన్న తపనతో పీహెచ్డీ లో జాయిన్ అయ్యి ఉత్తమ జర్నల్స్ లలో పరిశోధన పత్రాలు ప్రచురితం చేసి ఉస్మానియా యూనివర్సిటీ కి థీసిస్ సమర్పించినందుకు గాను ఓయూ డాక్టరేట్ పట్టాను ప్రకటించింది. 100 యేండ్ల చరిత్ర కలిగిన ప్రతిష్ఠాత్మక ఉస్మానియా యూనివర్సిటీ నుండి పట్టా అందుకోవడం పట్ల ప్రొఫెసర్లు ,మిత్రులు, కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తులు రామచంద్రు ను అభినందించారు...

# వ్యాయామ ఉపాధ్యాయురాలిగా కొండగడుపుల మంజుల



కష్టపడి చదివి మంచి మార్కులు సాధించి, ప్రభుత్వ ఉద్యోగంతో, పేదింటి కల నెరవేరింది

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 25 నిజం చెపుతాం

సంక్షేమ గురుకులలో ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్(పీఈటి-ప్రకటన నం.16-2017) ఏడు సంవత్సరాల తర్వాత తుది ఫలితాలు ఈనెల 21న విడుదలైన విషయం తెలిసిందే. ఈ ఫలితాలలో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కొండగడుపుల మంజుల చిన్నతనం నుండి కష్టపడి చదివి ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం చేసి తన తల్లిదండ్రుల కోరిక నెరవేర్చింది .తల్లిదండ్రులు కొండగడుపుల ఎల్లయ్య- పూలమ్మ (లెట్) కూతురు పి ఈ టి గా ఎంపిక కావడం జరిగింది.ఈ విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు కాలనీవాసులు ప్రశంసించారు. ఈ సందర్భంగా మంజుల మాట్లాడుతూ ఆ ఫలితాల జాబితాలో నేను ఉండడం ఆనందకరంగా ఉంది. 7 సంవత్సరాల నా నిరీక్షణ కు ఫలితం నా..విజయం...ఈ వృత్తి లోనికి రావడానికి స్ఫూర్తిదాయకమైన నా గురువు మద్దికుంట్ల .శ్రీనువాస్ వ్యాయామ ఉపాధ్యాయులు, నాకు మార్గ దర్శకులు మేక.వెంకటేశ్వర్లు( గణిత ఉపాధ్యా యులు) ముఖ్యంగా నా కుటుంబ సభ్యుల యొక్క ప్రోత్సాహం, సహకారంతో నేను నా యొక్క లక్ష్యాన్ని చేరుకోగలిగాను .ఈ నా విజయం వెనుక ఉండి నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికి నేను రుణపడి ఉంటానని ఆమె పేర్కొన్నారు. దీనితో తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన కుటుంబ సభ్యులు మిత్రు లు ,శ్రేయోభిలాషులు, ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక సభ్యత్వాలు చేయాలి

సంకినేని వెంకటేశ్వరరావు

సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతాం న్యూస్

ఈరోజు భారతీయ జనతా పార్టీ సూర్యాపేట పట్టణం మరియు సూర్యాపేట మండల సభ్యత్వ నమోదు కార్యక్రమ వర్క్ షాప్ ను పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.. ఇట్టి సమావేశానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు సంకినేని వెంకటేశ్వరరావు గారు హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ మొదటివారం నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్రంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు... భారతీయ జనతా పార్టీ నాయకులు అందరూ సమన్వయంతో పనిచేసి సూర్యాపేట నియోజకవర్గంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు చేయాలన్నారు... 100 సభ్యత్వాలు చేసిన వారికే క్రియాశీల సభ్యత్వం వస్తుందని క్రియాశీలక సభ్యత్వం వచ్చిన వారికే మండల, జిల్లా స్థాయిలో పదవులు వస్తాయని కాబట్టి ప్రతి ఒక్కరూ ప్రతి పోలింగ్ బూత్ లో సభ్యత్వాలు చేయాలన్నారుఈ సందర్భంగా సూర్యాపేట పట్టణ బిజెపి సభ్యత్వ ఇన్చార్జిలుగా రంగినేని లక్ష్మణ రావు, గోగుల రమేష్, సలిగంటి శ్రీనివాస్, నూకల శైలేందర్ ను నియమించడం జరిగింది.... సూర్యాపేట మండల సభ్యత్వ ఇన్చార్జిలుగా ఉప్పు శ్రీనివాస్, జ్యోతుల యుగేందర్, పలస వెంకన్న, రవి లను నియమించడం జరిగింది

# బి ఆర్ఎస్ నాయకులు సింగం అంజయ్య మృతి పట్ల పలువురి సంతాపం

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 25 నిజం చెపుతాం:



మండలంలోని బీఆర్ఎస్ సీనియర్ నాయకులు సింగం అంజయ్య అనారోగ్యం తో ఆదివారం చెట్ల ముకుందాపురం గ్రామంలో మృతి చెందిన సింగం అంజయ్య పార్థివ దేహానికి పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించినారు ఈ సందర్భంగా మండల బి ఆర్ఎస్ పార్టీ మాజీ అధ్యక్షులు మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సింగం అంజయ్య తెలంగాణ మలిదశ ఉద్యమంలో ప్రత్యేక తెలంగాణ ధ్యేయంగా గాయకుడిగా ఊరు ఊరు పాటలు పాడుతూ తెలంగాణ ఉద్యమాన్ని ఉత్తేజపరిచారని 2001 నుండి ప్రత్యేక తెలంగాణ వచ్చేంతవరకు అలుపెరగని పోరాటం చేశారని ఆయన అన్నారు. బి ఆర్ ఎస్ మండల నాయకులు కొండమీది గోవిందరావు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమము లో తొలి ఉద్యమకారులలో ఒకరైన ప్రత్యేక తెలంగాణ ధ్యేయంగా అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుడు సింగం అంజయ్య ఉద్యమ సమయంలో వాసా గోపయ్య తో కలిసి గడపగడపకు ఊరూరా తిరుగుతూ తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిని తెలియపరచాడని ఆయన మరణం బి ఆర్ ఎస్ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు కార్యక్రమంలో సీనియర్ నాయకులు మామిడి వెంకటయ్య,అన్నదేవర అంజయ్య , శవ్వ వెంకటయ్య, కట్టెల వెంకటేశ్వర్లు, పొనుగోటిసత్యం, గడ్డం రామకృష్ణ, వెంకన్న, రాములు, ఎల్లావుల వెంకన్న, నేమానందం నరసయ్య, బుచ్చయ్య చారి, అనంతుల సైదులు, టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షులు మిరియాల సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# అపన్న హస్తం కోసం.... ఎదురుచూపు..



45000 రూపాయలు ఆర్థిక సాయం అందజేస్తున్న గ్రామ యువకులు గ్రామస్తులు.. శభాష్ అంటున్న మేధావులు.

తుంగతుర్తి ఎంపీ ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు సహకారం చేయాలని వేడుకుంటున్న గ్రామస్తులు.

తుంగతుర్తి ప్రతినిధి ఆగస్టు 25 నిజం చెపుతాం

తుంగతుర్తి మండలం కర్విరాల గ్రామానికి చెందిన

వగలగాని మహేష్..అపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నాడు....అసలే పేదరికం, చిన్నతనం లోనే మహేష్ తండ్రిని కోల్పోయాడు.తల్లి, కొడుకు కూలి పనిచేసుకుంటూ చెల్లె పెళ్లి చేశారు....మహేష్ కుటుంబ కష్టాలు బాధలూ తెలుసుకొని బ్రతుకు తెరువు కోసం చెన్నై వెళ్ళారు...మహేష్ బియ్యం షాపులో పనిచేస్తున్నాడు,తల్లి ఇండ్లల్లో పనిచేసుకుంటున్నారు........... మంచిగా వుంటున్న సమయంలోనే మహేష్ పెళ్లి కూడా చేసుకున్నాడు..ఇంతలో మాయదారి జబ్బు మహేష్ వెంట పడింది. మహేష్ కి రెండు కిడ్నీలు ఒకేసారి చెడిపోయాయి... చెన్నై లో పలు హాస్పిటల్ తిరిగిన లాభం లేక సొంత గ్రామానికి వచ్చారు... హైదారాబాద్ గాంధీ హాస్పిటల్లో రెండు నెలల పాటు వున్న కిడ్నీ దొరక్క, డయాలసిస్ వరకి రెండు సార్లు పెట్టుకోవాలి అని చెప్పడంతో అక్కడినుండి సూర్యాపేట ఏరియా హాస్పిటల్ కి వచ్చారు... కొన్ని రోజులకు ఆరోగ్యం క్షీణిస్తూ వుండడంతో వారానికి మూడసార్లు డయాలసిస్ చేయాలని చెప్పడం జరిగింది.... మహేష్ భార్య విడాకులు ఇచ్చి వెళ్లి పోయింది....తల్లి కూలి పనులకు వెళ్తూ కొడుకుని కాపాడుకుంటూ వస్తుంది....అతని తల రాత ఏమో కానీ తల నస్తుందని హన్మకొండ హాస్పిటల్ కి వెళ్తే బ్రెయిన్ లో మచ్చ అని చెప్పడంతో దిక్కు తోచని స్థితిలో తల్లి..,కొద్ది రోజులకి కడుపులో మంట, ఛాతిలో నొప్పి అని హాస్పిటల్ కి వెళ్తే (హృదయం)గుండె సాగిందని డాక్టర్ చెప్పడంతో.... దిక్కులేని స్థితి లో కుంటంబం, కొడుకు నీ కాపాడుకోవడం కోసం తల్లి దాతల సహాయం కోసం ఎదురుచూస్తుంది....దయచేసి కన్న తల్లి బాధ అర్థం చేసుకొని తోచిన సహాయం చేయగలరు... ఫోన్ పే గూగుల్ పే నెంబర్ 9618278911 ప్రస్తుతం గ్రామంలోని యువకులు గ్రామస్తులు కలిపి 45 వేల రూపాయల పోగుచేసి అందించారు. ప్రతి ఒక్కరు సహకారం అందించాలని కరివిరాల గ్రామ యువకులు గ్రామస్తులు కోరుతున్నారు....

# రైతు భరోసా అందక- వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు

పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 25 నిజం చెపుతాం:



రైతు భరోసా అందక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు, రైతు భరోసా కోసం రైతుల ఎదురుచూపులు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే రైతు భరోసాను 7500 ఇస్తామని చేసిన వాగ్దానం ప్రకటనకే పరిమితమై నీటి మీద మూటలుగా మారింది, వానాకాలం సీసన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా వ్యవసాయ నాట్లు ముమ్మరంగా కొన సాగుతున్న నేటికి రైతుల అకౌంట్లో రైతు భరోసా జమ కాక రైతులు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు. ఏ పథకానికి లేని అభిప్రాయ సేకరణ రైతు సంక్షేమ పథకాలకు ఎందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట వేసే ముందు ఇవ్వాల్సిన రైతు సాయం ఇవ్వకుండా రుణమాఫీ పేరుతో రైతులను ఆగం చేస్తున్నారని రైతు భరోసా ఇవ్వకుండా కప్పిపుచ్చుకోవడం కోసం కాలయాపన చేస్తున్నారని విమర్శలు రైతుల నుండి, సర్వత్ర రైతు సంఘం నాయకుల నుండి, వినవస్తున్నాయి కొంతమంది నాయకుల పొంతనలేని ప్రకటనలు చేయడంతో అసలు వస్తాయా రావా అని సందిగ్ధంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. సేద్యం చేసే భూమికి ఇస్తామని ఒకసారి, 10 ఎకరాలు వరకేనని ఒకసారి, ఐదు ఎకరాల అని ఒకసారి చేస్తున్న ప్రకటనలతో రైతులు అయోమయానికి గురి అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధప్రాద పదికన రైతు సహాయం అకౌంట్లో జమ చేసి వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల నుండి రైతులను కాపాడాలని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

# బీపీ మండల్ జయంతి



సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతాం న్యూస్

సూర్యాపేట జిల్లా కేంద్రంలో బాబు బిందెశ్వర్ ప్రసాద్ మండల్ యాదవ్ జయంతి కార్యక్రమం జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు తగుళ్ళ జనార్ధన్ యాదవ్ ఆధ్వర్యంలో 60 ఫీట్ల రోడ్లో మహర్షి డిగ్రీ కళాశాలలో ఆదివారం నాడు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి డాక్టర్ పూర రామూర్తి ముఖ్యఅతిథిగా విచ్చేసి బీపీ మండల్ వల్లనే బీసీలకు విద్య, ఉద్యోగాలో 27% రిజర్వేషన్లు వచ్చాయని తెలియజేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. మల్కాజ్గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ శీలం యాదగిరి మాట్లాడుతూ వెనుకబడిన తరగతులకు అండగా ఉన్నది బీపీ మండల్, వారి ఉద్యమ స్ఫూర్తితో 1993 నుండి బీసీలకు 27% విద్యా ఉద్యోగులో రిజర్వేషన్లు పొందుతున్నారు అని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వము సమగ్ర కులగణన జరిపి చట్టసభలలో వెనకబడిన తరగతులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. సభా అధ్యక్షులు జనార్దన్ మాట్లాడుతూ ప్రతి జిల్లా కేంద్రంలో బీపీ మండల్ విగ్రహాలను ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా తెలియజేశారు. భారతదేశంలో ఎన్నో ఉద్యమాలు జరిగాయి, ఇప్పుడు జరగవలసిన ఉద్యమం బీసీల రిజర్వేషన్ల ఉద్యమం, మండల్ ని స్ఫూర్తిగా తీసుకొని ప్రతి బీసీ బిడ్డ మన రిజర్వేషన్ల కోసం పోరాడవలసిన అవసరం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వెంకట నరసయ్య, ముద్దం బిక్షపతి, తోట శ్రీనివాస్, గోపీనాథ్, జటంగి వీరస్వామి, వెంకట్, వీరబోయిన లింగయ్య, భారి అశోక్, పల్లెటి రమేష్, మధుకర్, మహేష్, రాజేష్, మల్లేష్, శ్రీను, నగేష్, అమర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# పదవ తరగతిపూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రగతి విద్యాలయం పాఠశాలలో.1998- 99, 2000- 2001 పదవ తరగతి విద్యార్థుల బ్యాచ్ .**



నేరేడు చర్ల 25(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల లోని ప్రవేట్ పాఠశాల ప్రగతి విద్యాలయంలో ఘనంగా పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం పూర్వ విద్యార్థుల బ్యాచ్1998&1999, 2000-2001 పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఘనంగా సమ్మేళనం నిర్వహించారు పదవ తరగతి విద్యార్థులంతా కలిసి ప్రగతి విద్యాలయం పాఠశాలలో ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు తర్వాత ఆటపాటలతో పూర్వ విద్యార్థులు అందరూ కలిసి ఒకరిని ఒకరిని ఆప్యాయతంగా పలకరించుకొని విద్యార్థులు వివిధ హోదాలో ఉండి కూడా పదవ తరగతి చదివిన విద్యార్థులు అందరూ ఒకే దగ్గరికి రావడం ఆనందంగా వున్నదని పాఠశాల కరస్పాండెంట్ కొప్పుల రంగారెడ్డిపాఠశాలప్రధానోపాధ్యాయులు కొప్పుల భాస్కర్ రెడ్డి తెలిపారు .ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఉపాధ్యాయులు కొప్పుల రంగారెడ్డి భాస్కర్ రెడ్డి పుల్లారెడ్డి రాంరెడ్డి నరజాల వెంకటేశ్వరరావు కొణతం సైదిరెడ్డి రమేష్ యూసఫ్ బాబా వెంకటేశ్వర్లు పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వనమోత్సవ కార్యక్రమం

**నూతన రామాలయం దేవాలయం ప్రాంగణంలో చెట్టు నాటుట కార్యక్రమం.**




నేరేడుచర్ల 25(నిజం చెపుతాం న్యూస్):

నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వన మహోత్సవంలో భాగంగా స్థానిక నూతన రామాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి మొక్కలు నాటి పెంచాలని ప్రకృతి సమతుల్యతకు వన సంరక్షణ అత్యంత ఆవశ్యకమని అన్నారు జోన్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మానవాళి మనుగడ ప్రకృతి సంరక్షణపై ఆధారపడి ఉందని ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరారు డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ బట్టు మధు మాట్లాడుతూ వనమహోత్సవ ఉద్యమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు కార్యక్రమంలో నూతన రామాలయ కమిటీ సభ్యులు కృపాకర్ నరసింహస్వామి క్లబ్ ప్రధాన కార్యదర్శి గుండ్రెడ్డి సైదిరెడ్డి మాజీ అధ్యక్షులు ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి సుంకర క్రాంతి కుమార్ లయన్స్ క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్ కీత కనకయ్య చిలకరాజు శీను గంట రంగారెడ్డి ధనుంజయ నాయుడు ఆదినారాయణ తక్కెళ్ళ నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్(TWJF) జిల్లా అధ్యక్షుడిగా ఐతబోయిన రాంబాబు గౌడ్ (10TV)

సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతా%శీ% న్యూస్

జిల్లా కార్యదర్శిగా బుక్క రాంబాబు (మనం)

జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యునిగా పాల్వాయి జానయ్య (సూర్యసేన)

జిల్లా నుండి రాష్ట్ర కమిటీ కి వెళ్లనున్న పాల్వాయి జానయ్య,నాయిని శ్రీనివాస్ రావు (%అవషం 24 ష్ట్రశీబతీం) జిల్లా కోశాధికారిగా పాల్వాయి యామిని , రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలిగా జి. జామున

జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షునిగా లింగాల సాయి (మహా న్యూస్),కార్యదర్శిగా నంది పాటి సైదులు (సత్య న్యూస్)

## శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ ను దర్శించుకున్న అనతువుల యాదగిరి 29 వార్డు కౌన్సిలర్ గౌడ్



సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతా%శీ% న్యూస్

శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దీవెనలు ప్రజలందరి పై ఉండాలని కాంగ్రెస్ పార్టీ 29వ వార్డు కౌన్సిలర్ నాయకులు అనంతుల యాదగిరి గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆదివారం తాళ్లగడ్డ లోని శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ దేవాలయం లో బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకొని మాట్లాడారు సూర్యాపేట ప్రజలందరిని అమ్మవారు చల్లగా చూడాలని అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతుల యాదగిరి మాజీ మంత్రులు రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి కొప్పుల వేణు రెడ్డి అనంతుల యాదగిరి గౌడ్ నరసింహ మన్సూర్ గౌడ్ పూరా నాగరాజు బొడ్డు సాయి తేజ వెంకటేశు కుమారు కిరణ్ సందీప్ కన్నయ్య నాగరాజు మహేష్ సభ్యులు ఇతరులు పాల్గొన్నారు.

## గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలి



బీసీ ఉద్యమకారుడు ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతాం న్యూస్

తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ హాస్టల్స్ మరియు గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రస్తుతం ఉన్న విద్యార్థులకు ఇస్తున్న మెస్ చార్జీ లను 15 వందల రూపాయల నుంచి నాలుగు వేల రూపాయలకు పెంచాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధూళిపాళ ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు

ఆదివారం నాడు ఆయన నడిగూడెం మండల కేంద్రంలో పాత్రికేయులతో మాట్లాడుతూ....

పెండింగ్లో ఉన్న ఫీజు రియాబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్పులను వెంటనే విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనారిటీ గురుకులాలకు పూర్తిస్థాయి ప్రిన్సిపాల్ ను నియమించాలని, సంక్షేమ హాస్టల్స్ గురుకులాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, ప్రభుత్వ కాలేజీలలో సీట్ల సంఖ్య పెంచాలని, ప్రభుత్వ హాస్టల్స్ గురుకులాలు ఖాళీగా ఉన్న వార్డెన్స్ మరియు వర్కర్స్ పోస్టులను నింపాలని హాస్టల్స్ లో చదువుతున్న విద్యార్థులకు డిజిటల్ లైబ్రేరియన్ సౌకర్య%శీ%తో పాటు స్పోకెన్ ఇంగ్లీష్ సెంటర్లను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేయబడిన నూతన జిల్లాల్లో ఇంజనీరింగ్ కాలేజీలు ఫార్మాసికాలేజీలు స్టూడెంట్ పే ఏర్పాటు చేయాలని నిరుద్యోగ భృతి చెల్లించాలని విద్యార్థులకు నిరుద్యోగులకు ప్రభుత్వ%శీ% అండగా ఉండాలని ఆయన కోరారు

బీసీ నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం ఎంతో ఆర్భాటంగా మండల స్థాయిలో ఇంటర్వ్యూ నిర్వహించి ఐదు లక్షల మంది లబ్దిదారులను ఎంపిక చేశారని కానీ ఏ ఒక్కరికి కూడా రుణమిచ్చిన పాపాన పోలేదని,అందువల్ల ఈ ప్రభుత్వమైనా నిరుద్యోగ యువతకు భృతి చెల్లిస్తూ... అర్హత కలిగిన వారికి బ్యాంకులతో సంబంధం లేకుండా రుణ సౌకర్యం కల్పించాలని ధనుంజయ నాయుడు కోరారు

## సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డలో శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా...



సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతా%శీ% న్యూస్

అమ్మవారిని దర్శించుకున్న మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి అనంతల యాదగిరి గౌడ్ కంకినేని శ్రీనివాస్ నరసింహ మన్సూర్ గౌడ్ 27 వార్డు రాంబాబు గౌడ్ కాంగ్రెస్ పార్టీ ఇతర నాయకులు పాల్గొన్నారు

## ఘనంగా టిడబ్ల్యూజేఎఫ్ జిల్లా మూడో మహాసభ

- జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తున్న సంఘం టిడబ్ల్యూజేఎఫ్
- పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా నిలవాలి
- మూడోసారి జిల్లా అధ్యక్షులుగా ఐతబోయిన రాంబాబు గౌడ్,కార్యదర్శిగా బుక్క రాంబాబు ఎన్నిక



సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతాం న్యూస్

ఘనంగా టిడబ్ల్యుజేఎఫ్ సూర్యాపేట జిల్లా మూడవ మహాసభలు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ ... ప్రభుత్వాలు ఎన్ని మారిన రాష్ట్రంలో జర్నలిస్టుల జీవితాలు ఆగమ్య గోచరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల కాలంలో జర్నలిస్టులపై దాడులు పెరిగాయని దీన్ని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని, దాడులను నిరోధించేందుకు ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక జీవో తీసుకురావాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టులకు గత ప్రభుత్వాలు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చకుండా తాత్పర్యం చేశాయని,ఈ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జర్నలిస్టులకు హామీలు ఇచ్చి విస్మరిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల కుటుంబాల కోసం ఎడ్యుకేషన్ సిస్టం లో ప్రత్యేక జీవ తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. ఇటీవల కాలంలో అనారోగ్య సమస్యలతో మృత్యు వాత పడుతున్న జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి ఎలాంటి ఎక్స్గ్రేషియా అమలు చేసి వారి కుటుంబానికి బాసరగా నిలవాలన్నారు. సీనియర్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం కల్పించి,జీతాలు ఇవ్వాలన్నారు. చనిపోయిన జర్నలిస్ట్ కుటుంబానికి 10 లక్షల ఎక్స్గ్రేషియా మంజూరు చేయాలన్నారు. అనంతరం జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక...తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (%ఖఔజీఖీ%) జిల్లా అధ్యక్షులుగా ఐత బోయిన రాంబాబు గౌడ్,జిల్లా కార్యదర్శిగా బుక్క రాంబాబు, ఉపాధ్యక్షులుగా ఎస్కే .జానీ, ధరావత్ రవీందర్ నాయక్, చల్ల రామారావు, సంయుక్త కార్యదర్శి ఎరుకల సైదులు గౌడ్, టేకుల సుధాకర్, వంగాల వెంకన్న, కుర్ర గోపి, బి శ్రీనివాస్, తొట్ల ఉపేందర్, కోశాధికారిగా పాల్వాయి యామిని, జిల్లా కార్యవర్గ సభ్యులుగా రావుల రాజు, లింగమూర్తి, శ్యామ్, జగదీష్, అజయ్, పరమేష్, గుడిపూడి ప్రభాకర్, రెడ్డి బిక్షం రూథర్, శంకర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులుగా సలిగంటి పుల్లయ్య, పి వెంకట్ రెడ్డి, బత్తిని వెంకటేష్,నేషనల్ కౌన్సిల్ సభ్యులుగా సట్టు శ్రీను, జిల్లా అక్రిడేషన్ కమిటీ సభ్యులుగా పాల్వాయి జానయ్యను, రాష్ట్ర కమిటీకి నాయిని శ్రీనివాసన్ పంపాలని కమిటీ తీర్మానించింది. తెలంగాణ బ్రాడ్ కాస్టింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులుగా లింగాల సాయి గౌడ్, కార్యదర్శిగా నందిపాటి సైదులు, కోశాధికారిగా వేల్పుల ప్రవీణ్, ఉపాధ్యక్షులుగా వెలుగు సైదులు, సహాయ కార్యదర్శిగా పుట్ట రాంబాబు, నాయిని రమేష్ లింగయ్యను ఎన్నుకున్నారు.

## ఇంద్రవెల్లి ముత్యాలమ్మను దర్శించుకున్న మాజీమంత్రి జగదీష్ రెడ్డి..



సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెబుతాం న్యూస్

సూర్యపేట జిల్లా కేంద్రంలోని తాళ్లగడ్డ లో కొలువుదీరిన శ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీమంత్రి, స్థానిక ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి.... ఘనస్వాగతం పలికి పెద్ద ఎత్తున పాల్గొన్న గౌడ బైరు వెంకన్న గౌడ్ బాల సైదులు గౌడ్ ఆనంద్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు....

## సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డలో శ్రీశ్రీశ్రీ ఇంద్రవెల్లి ముత్యాలమ్మ తల్లి బోనాల పండుగ సందర్భంగా...



సూర్యాపేట ఆగస్టు 25 నిజం చెపుతాం న్యూస్

అమ్మవారిని దర్శించుకున్న మాజీమంత్రి వర్యులు, సూర్యాపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాంరెడ్డి దామోదర్ రెడ్డి ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పబ్లిక్ క్లబ్ కార్యదర్శి కొప్పుల వేణారెడ్డి రాపర్తి శీను కక్కినేని శ్రీనివాస్ సైదులు కాంగ్రెస్ పార్టీ ఇతర ఇతరులు పాల్గొన్నారు

## అనంత జిల్లాలో ఏ పంట నమోదు ప్రక్రియకు వేగవంతం చేయాలి



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 25 :

అనంతపురం జిల్లాలో ఈ పంట నమోదు ప్రక్రియకు వేగవంతం చేయాలని జిల్లా ఇన్చార్జ్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్ లోనే మినీ కాన్ఫరెన్స్ హాల్లో ప్రైమరీ సెక్టర్ అయిన వ్యవసాయ, ఉద్యాన మరియు మార్కెటింగ్ శాఖలపై సమీక్ష నిర్వహించారు. కౌలు రైతు కార్డుల జారీ ప్రక్రియలో అలసత్వం వహించకుండా నిర్దేశిత కాలంలోనే పూర్తి చేయాలన్నారు.

## ఆ ఆలయంలో అంతుబట్టని రహస్యాలు ఎన్నో...



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 25 :

అనంతపురం జిల్లా కుందుర్పిలోని ఓ పురాతన ఆలయంలో అంతుబట్టని రహస్యాలు దాగి ఉన్నాయి. ఇటీవల ఆలయంలో తలుపులు తెరిచి లోపలికి వెళ్లిన పురావస్తు శాఖ అధికారులు కొన్ని విలువైన రాతి విగ్రహాలను గుర్తించారు. అయితే లోపల వాతావరణం అనుకూలించకపోవడంతో, చీకటిగా ఉండటంతో బయటికి వచ్చి ఆలయానికి తాళం వేశారు ఇప్పుడు ఆ ఆలయ చరిత్రపై సర్వత్వత ఉత్కంఠం రేపుతుంది. మరోసారి అధికారులు ఆలయంలోపులికి వెళ్లి పరిశీలించనున్నట్లు సమాచారం.

## సత్యసాయి జిల్లా శ్రీకృష్ణదేవరాయ బట్రేపల్లి వాటర్ ఫాల్స్ ఎకో పార్కుల అభివృద్ధి నిధులు



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 25 :

శ్రీ సత్య సాయి జిల్లా నగరాలు, పట్టణ ప్రాంతాలలో నగర వనాల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం రూపాయలు 15.4 కోట్ల నిధులు విడుదల చేసిందని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు. అందులో భాగంగా శ్రీ సత్యసాయి జిల్లా పెనుగొండలో శ్రీకృష్ణదేవరాయ ఎకో పార్క్, కదిరిలోని బట్రేపల్లి వాటర్ ఫాల్స్ ఎకో పార్కులను అభివృద్ధి చేయనన్నారు. రాష్ట్రంలో పచ్చదనం సుమారు 50 %శఎశీఇ% ఉండాలని, నగర వనాలపై దృష్టి సాదించాలనిఅధికారులకు పవన్ కళ్యాణ్ సూచించారు

## అనంతపురంలో ముస్తాబైన ఇస్కాన్ మందిరం



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 25:

అనంతపురం నగరంలోని ఇస్కాన్ మందిరంలో ఆదివారం నాడు వేడుకలు మొదలవుతాయి. ఈ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అన్ని కృష్ణ మందిరాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఇస్కాన్ మందిరాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు. గోకుల కృష్ణుని దర్శించుకునేందుకు వచ్చే వేలాదిమంది భక్తుల కోసం ఆలయం వద్ద ఏర్పాట్లు.

## అనంతలో నో సెల్ కింద 102 టన్నులు....రైతులకు 12 లక్షల నష్టం



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగష్టు 25 :

అనంతపురం కక్కలపల్లి మండిలో శనివారం కిలో టమోటా గరిష్ట ధర 22 పలికినట్లు మార్కెట్ కమిటీ సెక్రటరీ రాంప్రసాద్ తెలిపారు మార్కెట్లో 3500 టన్నులు సరుకు అమ్మకానికి రాగా.. వాటిని బహిరంగ వేలం వేశామన్నారు. కిలో గరిష్ట ధర రూ 22 కనిష్ట ధర రూ 6 , సరాసరి రూ 11 ప్రకారం అమ్మకాలు జరిగినట్లు తెలిపారు.శనివారం నో సెల్ కింద 102 టన్నులు ఎవరు కొనుగోలు చేయకపోవడంతో రూ 12 లక్షలు రైతులకు నష్టం జరిగిందన్నారు.

## ప్రజలు సేవాగుణం కలిగి ఉండాలి



పార్వతీపురం, ఆగష్టు 25(నిజం చెపుతాం ప్రతినిధి) : ప్రజలు సేవాగుణం కలిగి ఉండాలని, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయాలని జిల్లా కలెక్టరు ఎ. శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ఆదివారం తోటపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వద్ద తోటపల్లి టెంపుల్స్ డవలప్మెంటు ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్యశిబిరానికి జిల్లా కలెక్టరు ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వైద్య శిభిరం ద్వారా ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. మరిన్ని వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని, ప్రజలకు వైద్యసేవలదించుటకు మొదటి ప్రాధాన్యమిస్తామని తెలిపారు. ప్రతిఒక్కరు ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన పంటలను ఆహారంలో తీసుకోవాలని, పోషకాలు గల పౌష్టికాహారంతీసుకొని ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఐ.ఎ.ఎస్. అధికారి దిట్టకవి చక్రపాణి, మనోబంధు వ్యవస్థాపక ట్రస్టీ భూపతిరాజు రామకృష్ణరాజు, జట్టు ఆశ్రమ వ్యవస్థాపకులు డా. పారినాయుడు, వైద్యులు వాడ్రేవు శ్రీ నగేష్, రామానంద సత్పతి, సుప్రియా సత్పతి, బోగి ఈశ్వరరావు, యాళ్ల వివేక్, వై. పద్మజ, జి. ప్రభాకర్, పి. భాస్కరనాయుడు, ఎస్. ప్రతాప్ కుమార్, పి.రాజేష్, జి. శ్రావణ్ కుమార్, డి. శకుంతల, ఎం. ఉపేంద్ర శ్రీనివాస్, చుక్క హేమ ప్రసాద్ పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ కు, డిఎంహెచ్వో కు కృతజ్ఞతలు



మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు వలిరెడ్డి జగదీష్

పార్వతీపురం ఆగష్టు 23,(నిజం చెపుతాం ప్రతినిధి) : పార్వతీపురం మున్సిపాలిటీ పరిధిలో గల జగన్నాధపురం అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ మరియు మున్సిపల్ స్కూల్ ను మున్సిపల్ కమిషనర్ పర్యటించి హాస్పటల్ మరియు స్కూలు పరిసర ప్రాంతాలలో ఆ శుభ్రంగా ఉండడం గమనించిన కమిషనర్ వెంటనే స్పందించి చుట్టుపక్కల ఉన్న చెత్తాచెదారాలను, వ్యర్థాలను మున్సిపల్ కార్మికుల సహాయంతో తొలగించి వెంటనే బ్లీచింగ్ వేయించి శుభ్రపరిచారు . అలాగే త్వరలో హాస్పటల్లో రెగ్యులర్ వైద్యులను నియమిస్తానని, హాస్పటల్లో నిత్యం వైద్యులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని, అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటానని డిఎంహెచ్వో హామీ ఇవ్వడం జరిగింది అని వల్లి రెడ్డి జగదీష్ తెలిపారు. జగన్నాధపురం యూత్ ప్రజల తరఫున, మానవ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు వలిరెడ్డి జగదీష్ మున్సిపల్ కమిషనర్ కు మరియు డిఎంహెచ్వో కు కృతజ్ఞతలు తెలుపుకున్నారు.

## మస్సుమాబీ దర్గా నూతన కమిటీ



నిజం చెబుదాం అనంతపురం టౌన్ ప్రతినిధి నాగేంద్ర ఆగస్ట్ 25

అనంతపురం అర్బన్ పాతవురు బంగారు వీధి లో గల మస్సుమాబీ దర్గా నందు ఆదివారం నాడు నూతనంగా యువతకు కమిటీ వేసి అధికార భాద్యతలు కరపత్ర రూపం లో కమిటీ సభ్యులకు యునస్, బాషా, నూర్, మహమ్మద్, జీలన్, గౌసపీర్, జాఫర్, ఖాజా, షేక్ష, జావీద్ లకు బాధ్యతలు అప్పగించటం జరిగింది, అదేవిధంగా కమిటీ నియమించిన పెద్దలకు ఆల్ హాజ్ కే.ఎం.షఫీల్లాహ్ , మరియు రాష్ట్ర ముతవల్ల అసోసియేషన్ అధ్యక్షులు కే.ఎం.షకీల్ షఫీ కమిటీ సభ్యులతో సన్మానించి ధన్యవాదములు తెలిపారు

## జీడి పండించే గిరిజన రైతులకు భరోసా లేదా? జీడి తోటల పునరుద్ధరణ ఎక్కడ?

ప్రభుత్వ విధానాల వల్ల గిరిజన రైతుల పండించిన జీడి పంట గిరిజన రైతులకు నష్టాలు, దళారులకు లాభాలు కలిగే పరిస్థితి

గత వైయస్సార్ ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల కాలంలో జీడి రైతులకి ప్రోత్సాహం జీరో?

పార్వతీపురం ఆగష్టు 25,(నిజం చెపుతాం ప్రతినిధి) :

2014 సంవత్సరం నుండి 2019 సంవత్సరం వరకు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో కొంత వరకు గిరిజనులకు న్యాయం జరిగిందని ఇలాంటి సందర్భంలో ఇప్పుడు కూటమి ప్రభుత్వం లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చారు కాబట్టి గతంలో మాదిరిగా గిరిజన రైతులకు అన్ని విధాలుగా ప్రోత్సాహం కలిగించే విధంగా ఎరువులు విత్తనాలు తో పాటు జీడి తోటల అభివృద్ధికి కావలసిన అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలని అలాగే పార్వతిపురం మన్యం జిల్లా కి సంబంధించి గుమ్మలక్ష్మీ పురం మండలంలో జీడీ ఫ్యాక్టరీని వెంటనే నిర్మించాలని కోరుతూ పార్వతీపురం మన్యం జిల్లా కొమరాడ మండలం దేవు కోన పంచాయతీలో గిరిజన రైతులు వేసిన జీడి తోటలను ఆదివారం పరిశీలించిన అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొల్లి సాంబమూర్తి జీడి తోట వద్ద నుండి పత్రిక విలేకరులతో మాట్లాడుతూ పార్వతీపురం ఐటీడీఏ పరిధిలో గల 8 మండలాలైన కొమరాడ, కురుపాం, గుమ్మలక్ష్యం పురం, జి ఎం వలస, పార్వతీపురం, పాచిపెంట, మక్కువ, సాలూరు, మండలాల్లో సుమారు 60 వేల ఎకరాల జీడి పంటలను రైతులు పండించే పరిస్థితి ఉందని ఇలాంటి పరిస్థితుల్లో జీడి రైతులకు ప్రభుత్వం ఎటువంటి భరోసా కల్పించకపోవడంతో మధ్య దళారులకు అమ్ముకొని నష్టపోయే పరిస్థితి ఉందని చెప్పక తప్పదు గత వైయస్సార్ ప్రభుత్వం ఐదు సంవత్సరాల కాలం గిరిజన జీడి తోటలకు( ఆర్టికల్చర్) ఉద్యానవన శాఖ అధికారులు ఎటువంటి భరోసా కల్పించకపోవడంతో గిరిజనులు ఇబ్బంది పడే పరిస్థితి ఉందని ఇలాంటి సందర్భంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రభుత్వం వెంటనే గిరిజన రైతులకు అన్ని విధాలుగా ఎరువులు విత్తనాలతో పాటు మొక్కలు బాగా దిగబడి వచ్చే విధంగా అన్ని సౌకర్యాలు కల్పించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు.

### గుమ్మలక్ష్యంపురం మండలంలో ఫ్యాక్టరీని నిర్మించి ఆదుకోండి

పార్వతీపురం మన్యం జిల్లాకు సంబంధించి సితంపేట ఐటీడీఏ, పార్వతిపురం ఐటీడీకి సంబంధించి గిరిజన రైతులకు ఉపయోగకరంగా ఉండే విధంగా జీడి ఫ్యాక్టరీని గుమ్మలక్ష్మీపురం మండలంలో నిర్మిస్తే చాలా



ఉపయోగకరంగా ఉంటుందని ఆ విధంగా గిరిజన రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని అలాగే గత నాలుగు సంవత్సరాలుగా ఆఫీసులకే పరిమితం అయిపోతున్న ఉద్యానవన శాఖ అధికారులు వెంటనే గ్రామాలకు వెళ్లి రైతులకు సూచనలు సలహాలు, జీడి పంట కు దిగబడి వచ్చే విధంగా ఇవ్వాలని సెప్టెంబర్ అక్టోబర్ నెలలో పూత పుంజా వచ్చిన సందర్భంలో జనవరి, ఫిబ్రవరి నెలలో కాయలు కాలుతున్న సందర్భంలో మార్చి నెలలో జీడి పిక్కలు పూర్తిస్థాయిలో కాపు వచ్చే పరిస్థితి ఉందని కావున ఇలాంటి సందర్భంలో జీడి రైతులకు అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## ఘనంగా యన్నం నాయుడు జన్మదిన వేడుకలు.



నిజం న్యూస్ (పొన్నూరు ప్రతినిధి)25- ఆగస్టు

గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి చెందిన రాధా రంగా మిత్రమండలి జిల్లా అధ్యక్షుడు యన్నం నాయుడు జన్మదిన వేడుకలు పొన్నూరు పట్టణంలో కోలాహలంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు, రాధా రంగా మిత్రమండలి సభ్యులతోపాటు మెగా ఫ్యామిలీ అభిమానులు పార్టీలకు అతీతంగా కోలాహలంగా జరిపారు. ఈ జన్మ దిన వేడుకలను స్థానిక శ్రీరామ మందిరం వద్ద యువకులు ఉత్సాహంగా పాల్గొని భారీకే కట్ చేసి యన్నం నాయుడు కు జన్మదిన వేడుకలు తెలియజేశారు. జీవితంలో మరిన్ని పదవులు పొంది అష్టైశ్వర్యాలతో దీర్ఘాయుష్ గా జీవించి పలువురికి సేవ చేయాలని వారు ఈ సందర్భంగా ఆశ భావం వ్యక్తం చేశారు. యన్నం నాయుడు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని పొన్నూరు పట్టణంలోని పలు ప్రాంతాలలో యువత కేకులు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.

## వడ్లమూడిలోని డివిసి హాస్పిటల్ 6వ వార్షికోత్సవం




నిజం న్యూస్( పొన్నూరు ప్రతినిధి)25- ఆగస్టు

గుంటూరు జిల్లా చేబ్రోలు మండలం వడ్లమూడి గ్రామంలో ఉన్న డివిసి హాస్పిటల్ లో శనివారం ఆరో వార్షికోత్సవం జరిగింది. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర కుటుంబ సంక్షేమ వైద్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పాల్గొని కార్డియాక్ ఐసీయూ విభాగాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పాడి రైతులకోసం ధూళిపాళ్ల వీరయ్య చౌదరి వంటి వారు ఎంతో కృషి చేశారు. తండ్రి ఆశయాలను ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ ముందుకు తీసుకెళ్తున్నారు. డివిసి హాస్పిటల్ అందిస్తున్న వైద్య సేవలు ప్రశంసనీయం ఆరోగ్యశాఖను వైసీపీ ప్రభుత్వం గత ఐదేళ్ల పాలనలో అనారోగ్యశాఖగా మార్చిందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్యప్రదేశ్ గా మారుస్తాం. శిశు మరణాల సంఖ్య తగ్గించడమే లక్ష్యం, అమరావతి హెల్త్ సిటీలో అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ఆస్పత్రులు నిర్వహిస్తామని మంత్రి పేర్కొన్నారు. డివిసి హాస్పిటల్ చైర్మన్ ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆరేళ్ల ప్రయాణం ఎంతో సంతృప్తి కలిగించింది. కోవిడ్ సమయంలో కూడా వైద్యం అందించామన్న తృప్తి మిగిలింది. తక్కువ వ్యయంతో అత్యున్నత వైద్యం అందించాలనేది మా లక్ష్యం. డివిసి హాస్పిటల్ క్రిటికల్ కేర్ ద్వారా ఎందరో ప్రాణాలు కాపాడింది. సంగం డెయిరి మాకు ఆత్మసంతృప్తినిచ్చిన సంస్థ - ఈ వ్యవస్థ బతికితేనే వేల కుటుంబాలు బాగుంటాయి అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిసి హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ ధూళిపాళ్ల జ్యోతిర్మయి , మెడికల్ డైరెక్టర్ సి హెచ్ శ్రీనివాస్ , వివిధ వైద్య విభాగాలకు చెందిన ప్రముఖ డాక్టర్లు, డివిసి హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆర్థిక సహాయం ప్రతి ఇంటి ఇంటికి దుప్పటి పంపిణీ చేశారు



నిజం న్యూస్ జి కే వీధి అల్లూరి జిల్లా (ఆగస్టు 25)

అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం సంకాడ పంచాయతీ కుమ్మరపల్లి గ్రామంలో డివిడి ప్రసాద్ గారి ఆధ్వర్యంలో దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రతినిధులు మాన్యులు శ్రీ రాట్నాల సూర్య గారు హైదరాబాద్ కంచర్ల రాజా గారు హైకోర్టు అడ్వాకెట్ తో పాటు ముఖ్య అతిధులు గా శ్రీ శ్రీ శ్రీ అరుణానంద స్వామీజీ కంచి విచ్చేసి ఉన్నారు కుమ్మరపల్లి గోవాడగ్రామాలలో గడప గడపకి స్వామివారు గృహ దర్శనం చేసి ప్రతి ఇంటికి దుప్పటి పంపిణీ చేశారు అలాగే గ్రామంలో ఆదివాసి అర్చకులు సమావేశం ఏర్పాటు చేసి పూజ సామాగ్రి పంపిణీ చేసిన్నారు

ముఖ్య అతిథులుగా విచ్చేసిన స్వామీజీ హిందువులు ధర్మబద్ధంగా జీవించడమే మన ధర్మమని సనాతనం అంటే పెద్దలను తల్లిదండ్రులను గౌరవించడం అని గ్రామాలలో ఉన్న మన దేవీ దేవతలను సంరక్షణ చేసుకొని సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు అలాగే అధ్యక్షులుగా విచ్చేసిన డివిడి ప్రసాద్ గారు దానధనం చారిటబుల్ ట్రస్ట్ మరిన్ని గ్రామాలకు మైక్ సెట్ కూడా ఇవ్వాలని చెప్పి అభ్యర్థించడం జరిగింది ప్రతి గ్రామంలో నగర సంకీర్తన చేసుకున్న ప్రతి గ్రామానికి ఉత్సవమూర్తి హనుమాన్ విగ్రహాన్ని అందిస్తామని సభాముఖంగా తెలియజేశారు

ఈ కార్యక్రమానికి ఆదివాసి అర్చక సంఘం అధ్యక్షులు కొర్ర బలరాం గారు, కంకపాటి గిరిబాబు గారు (దానధర్మ చారిటబుల్ ట్రస్ట్ ప్రచారక్ ) జర్త రాజబాబు సడ్డ వెంకటరమణ చిన్నబ్బాయి గణపతి పంతులుగారు వంతల రామారావు గారు గోవాడ గ్రామ పెద్దలు మహిళామూర్తులు ఆదివాసి అర్చక బృందం సభ్యులు కోలాటం మహిళలు భజన బృందాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు వచ్చిన భక్తులందరికీ అన్న ప్రసాదాన్ని గోవాడ గ్రామస్తులు ఏర్పాటు చేశారు.

## పంట పొలంలో అగ్గి తెగులు గిరి రైతు ఆవేదన



నిజం న్యూస్ జి కే వీధి అల్లూరి జిల్లా (ఆగస్టు 25)

మండలంలోని పనసపల్లి గ్రామానికి చెందిన చిలకల దావీదు,చిలకల బాలకృష్ణ ఇద్దరు రైతులు సుమారు ఎకరం పొలెం వరి నారు వేరు వేసుకున్నాడు వేసుకున్నప్పటి నుండి నీరు బాగానే ఉంది మందులు పిచికారి చేసిన ఫలితం లేకుండా ఎకరం నారుమడి మొత్తం ఇలా అగ్గి తెగులకు వచ్చి పంట నష్టపోయే ప్రమాదం ఉందని తెలుసుకొని ఆ రైతు తీవ్ర భావోద్వేగానికి లోనయ్యారు. అధికారులు గమనించి ప్రత్యమైయ పంటలకు అవకాశం కల్పించి, వరి నారు లో తీవ్ర అధ్యతెగులుతో నష్టపోతున్న ఆ రైతుకి నష్ట పరిహారము అందేలా చూడాలని వేడుకుంటు రైతు ఎదురుచూస్తున్నాడు.

## రంపుల లో లంబసింగి తలపించే మేఘుల సోయగం



నిజం న్యూస్ జి కే వీధి అల్లూరి జిల్లా( ఆగస్టు 25)

జెకె వీధి రంపులు ఘాట్ రోడ్డులో ఉదయం 11 గంటల సమయం లోనూ మంచు సోయగాలు అందాలు ,పాల నురగల్లా తెలియాడుతున్న మబ్బులు . రెండు కనులతో చూసిన తనివి తీరని ఆనందం ..ఈ మార్గంలో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు, ఎంతో ఆహ్లాదకరంగా వారిని రంజింప జేసిన పకృతి సోయగాలు. అందాలు దృశ్యం ఆకట్టుకున్నాయి.

## 27నా ఏజెన్సీ బంద్ ను విజయవంతం చెయ్యండి

నిజం న్యూస్ జి కే వీధి అల్లూరి జిల్లా( ఆగస్టు 25)

అల్లూరి జిల్లా ఈ నెల 27 తేదీన ఏజెన్సీ బంద్ ను విజయవంతం చెయ్యండి అని ఆదివాసీ గిరిజన విద్యార్థులు సంఘ, నాయకులు కోరారు 1,2024, డీఎస్సీ లో ఏజెన్సీ కోట ప్రకటించాలి 2, జీవో నెంబర్ 3 యధావిధిగా కొనసాగించాలి 4, ప్రత్యేక ట్రైబల్ అడ్వటైజర్ కమిటీ ఏర్పాటు చేయాలి నాలుగు ఐటీడీఏ లో ఉన్న




బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి 5, ఏజెన్సీ ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి ఏర్పాటు చేయాలి లని ఆదివాసి గిరిజన విద్యార్థుల విద్యార్థి సంఘం నాయకులు కుల సంఘం నాయకులు నిరుద్యోగ యువతీ యువకులు ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక కర్షక మేధవుల ఏజెన్సీ డిఎస్సి సాధన కమిటీ కోరడమైనది

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

## కాలనీల సమస్యలు తప్పక పరిష్కరిస్తా,ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, ఆగస్టు 25( నిజం న్యూస్) కాలనీ సమస్యలు తన దృష్టికి వచ్చిన సమస్యల పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు.డాక్టర్, ఏ ఎస్ రావు నగర్ డివిజన్ లోని పరిమళ నగర్ లో పరిమళ నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ సీసీ కెమెరా లను ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప్పల్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు సోమ శేఖర్ రెడ్డి మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు %ూ×% సుధాకర్ రెడ్డి మాజీ డివిజన్ అధ్యక్షుడు కాసం మహిపాల్ రెడ్డి కాలనీ అధ్యక్షుడు గణపతి రెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రసాద్ సీనియర్ నాయకురాలు, మనెమ్మా మాజీ ప్రధాన కార్యదర్శి కుమార స్వామి రహీమ్ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురవరం కృషి అనన్యమైనది



వనపర్తి బ్యూరో 25 ఆగస్టు (నిజం న్యూస్) : పత్రిక సంపాదకుడిగా, రచయితగా, పండితుడిగా ఉద్యమకారుడుగా సాగిన సురవరం ప్రతాపరెడ్డి జీవితం అనన్యమైనదని... ఆయన జీవితాన్ని ప్రతి ఒక్కరు ఆదర్శవంతంగా తీసుకోవాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పేర్కొన్నారు.సురవరం ప్రతాపరెడ్డి వర్ధంతి సందర్భంగా ఎంఎల్ఏ వనపర్తి క్యాంపు కార్యాలయం సమీపంలోని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురవరం ప్రతాపరెడ్డి విగ్రహం వద్ద ఆహ్లాదకరమైన పార్క్ చేస్తామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ బి శ్రీనివాస్ గౌడ్ ,మున్సిపల్ చైర్మన్ పుట్టపాకుల మహేష్ , మాజీ డిసిసి అధ్యక్షులు శంకర్ ప్రసాద్ ,మరియు మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణ ,కౌన్సిలర్లు ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి చిలుక నగర్ కన్వీనర్ గా రామరాజు యాదవ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25, ( నిజం న్యూస్) భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి , ఉప్పల్ అసెంబ్లీ కన్వీనర్ రేవల్లి రాజు, అసెంబ్లీ కో కన్వీనర్ గోనె శ్రీకాంత్ ఆధ్వర్యంలో చిలుకనగర్ శాఖ భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నూతన కమిటీ కన్వీనర్ గా రామరాజు యాదవ్, కో కన్వీనర్లు గా పెరుమాళ్ శివకుమార్, రాచకొండ శివకుమార్, ముత్యాల కృష్ణరెడ్డి, రేషం మనోజ్ లను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ పెద్దలు అందరి మార్గదర్శకాలను పాటిస్తూ రాబోయే గణేష్ ఉత్సవాల్లో ప్రభుత్వానికి - మండప నిర్వాహకులకు వారధిగా మనందరం పనిచేసి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నామని తెలియచేసారు.ఈ సమావేశానికి ఉత్సవ సమితి సీనియర్ నాయకులు గోనె అంజయ్య , దేవసాని బాలచందర్ గోపు సధానంద్ భరత్ రెడ్డి గొరిగె వెంకటేష్ మాజీ కన్వీనర్ సునిల్ నాయక్ , నాయకులు-సభ్యులు పలుగుల యాదగిరి, డప్పు దత్తసాయి, శామిర్పేట చంద్రయ్య, పలుగుల నరేష్, ఉపెందర్ రెడ్డి, జోషి, పిట్ల శ్రీనివాస్, అజెయ్ గుప్త, కొండళ్ రావ్,రాయల సతీష్, నామ కార్తిక్, వెంకటేష్, రామరాజ్, దాసరి యాదగిరి, తాటికంటి కిరణ్, తెలంగాణ సంపత్, సుమన్ నాయక్, సత్యనారాయణ, వినయ్ రెడ్డి, లయన్ నాని, వివేక్, సభినయ్, కాలనీ ప్రముకులు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గోన్నారు..!

## మాజీ శాసన సభ్యులు కీర్తిశేషులు కిష్టారెడ్డి గారికి నివాళులర్పించిన ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్



సంగారెడ్డి నారాయణఖేడ్ ప్రతినిధి ఆగస్టు 25(నిజం చెపుతాం)నారాయణఖేడ్ మున్సిపల్ మా ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన కీర్తిశేషులు కిష్టారెడ్డి 9 వ వర్ధంతి సభ లో పాల్గొని నివాళులు అర్పించిన మాట్లాడుతూ కిష్టారెడ్డి గారి నారాయణఖేడ్ ప్రాంతానికి చేసిన సేవలను గుర్తు చేస్తూ కిష్టారెడ్డి తో ఉన్న సంబంధని గుర్తు చేసారు.అయన మన మధ్య లేకపోవడం బాధాకరంఅన్ని అన్నారు జహీరాబాద్ ఎంపీగా, నారాయణఖేడ్ ఎమ్మెల్యే గెలిచి అయన కలలు నిజం చేశామన్నారు .ఈ కార్యక్రమం లో కుమారులు నారాయణఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ సంజీవ్ రెడ్డి, డీసీసీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, పీసీసీ సభ్యులు శంకరయస్వామి,జహీరాబాద్ మైనారిటీ నాయకులు తన్వీర్ నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ ఆనంద్ స్వరూప్ షేట్కార్,రసీద్, కొండాపూర్ సంగ్రమ్ మహారాజ్ తదితరులు కలరు

## నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న జన విజ్ఞాన వేదిక కు అభినందనలు

### - ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ ఉప్పల్, ఆగస్టు 24,( నిజం న్యూస్)పేద ప్రజలకు నిరంతరం వైద్య సేవలు అందించడం సంతోషకరమని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. జన విజ్ఞాన వేదిక కాప్రా మండలం కమిటీ ఆధ్వర్యంలో చక్రిపురంలోని "శ్రీ చక్రి విద్యా నికేతన్" స్కూల్ లో ప్రతినెల నిర్వహిస్తున్న బీపీ, షుగర్ మెడికల్ క్యాంపు 9వ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జెవివి రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సభలో ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. గత తొమ్మిది సంవత్సరాలుగా నిరంతరం వైద్య సేవలు నిర్వహిస్తున్న జన విజ్ఞాన వేదిక ను అభినందించారు. ఇలాంటి వైద్య శిబిరాల నిర్వహణకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు. గతంలో నేను ఎమ్మెల్యేగా లేకపోయినా, ప్రస్తుతం నేను ఎమ్మెల్యేగా ఉన్నా, నా వంతు సహకారం, ఎల్లప్పుడూ జన విజ్ఞాన వేదికకు ఉంటుందని అన్నారు. వైద్య శిబిరంలో నిరంతరం వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్లను, వాలంటీర్లను అభినందించి. అనంతరం వారికి ప్రశంస పత్రాలు అందజేశారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు ఎం.శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఉచిత వైద్య శిబిరానికి తన వంతు సహాయ సహకారం అందిస్తూ, ఎంతోమంది ఎంబిబిఎస్ విద్యార్థులకు సహాయ సహకారాలు అందిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నీట్ 2024 వైద్య విద్య ప్రవేశ పరీక్షలో ఆల్ ఇండియా స్థాయిలో 4924 ర్యాంక్ తెలంగాణ రాష్ట్ర స్థాయిలో 93వ ర్యాంక్ సాధించి, అత్యున్నత ప్రదర్శన కనబరిచిన నాగార్జున నగర్ కాలనీకి చెందిన పిట్టల నాగరాజు, శశికళ దంపతుల కుమార్తె అయిన పిట్టల సంజనని ఘనంగా సన్మానించి, తమ వంతుగా ఆర్థిక సాయం అందజేస్తామన్నారు. అంతకుముందు వైద్య శిబిరంలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక మేడ్చల్ జిల్లా గౌరవ అధ్యక్షులు పిట్టల నాగరాజు, కోశాధికారి జెన్ని, మాజీ కార్పొరేటర్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కొత్త రామారావు, మహిపాల్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు శివగౌడ్, మహేష్ గౌడ్, జన విజ్ఞాన వేదిక నాయకులు సోమయ్యాచారి, అండాలి, దుర్గాచారి, వెంకయ్య, జి.కరుణాకర్ రెడ్డి, నాగేశ్వరరావు, వెంకట్రామయ్య, శివప్రసాద్, శివ శంకర్ రెడ్డి, శ్రవణ్, మధుసూదన్, ఎంఎల్ చౌదరి, వెంకటరమణ, శేషు, స్పందన, సంజన, పీపుల్స్ వెల్ఫేర్ ట్రస్ట్ సభ్యులు సిహెచ్ వరప్రసాద్, చందన్ రాజు, ఉదయ భాస్కర్, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మెట్రో పెయిడ్ పార్కింగ్ ని తత్కాలింగా సెప్టెంబర్ ఒకటి వరకు వాయిదా వేసిన మెట్రో అధికారులు




మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, ఆగస్టు 25,( నిజం న్యూస్) మెట్రో ఫ్రీ పార్కింగ్ ని నిరంతరం కొనసాగించాలని కోరుతూ ప్రోగ్రెసివ్ యూత్ లీగ్(%ూౕ%) ఆధ్వర్యంలో ఉప్పల్ లోని నాగోల్ మెట్రో రైలు స్టేషన్ వద్ద నిరసన, ఈ సందర్భంగా పి ఎల్ వై అధ్యక్షుడు ప్రదీప్ మాట్లాడుతూ సామాన్య ప్రజలకు మెట్రో రైలు ప్రయాణ చార్జీతో, పాటు పార్కింగ్ వంటి చార్జీలతో సుమారు ఆరువేల రూపాయల భారం పడుతుందని వారు అవేదన వ్యక్తం చేశారు.. అనంతరం విశిష్ట మాట్లాడుతూ సాఫ్ట్వేర్ ఉద్యోగులే కాదు సామాన్య ప్రజలు అధికంగా మెట్రోలో ప్రయాణం కొనసాగిస్తున్నారని తెలిపారు.మెట్రో కి సంబంధించిన అధికారులు, రాష్ట్ర ప్రభుత్వం మెట్రో ఫ్రీ పార్కింగ్ పై పర్మినెంట్ ఫ్రీ పార్కింగ్ గా నిర్ణయం తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు...ఫ్రీ పార్కింగ్ ని తాత్కాలికంగా కాకుండా పూర్తిగా ఫ్రీ గా ఉండే విధంగా సంబంధిత అధికారులు నిర్ణయం చేయకపోతే పిఎల్ వై, భవిష్యత్తు పెద్ద మొత్తంలో నిరసన కార్యక్రమాలు చేపడుతుందన్నారు.

## విద్యార్థులకు ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి ఆత్మవిశ్వాసాన్ని నింపాలి.జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (నిజం న్యూస్) యంగ్ ఆరేటర్ క్లబ్స్ ద్వారా విద్యార్థుల్లో ఆంగ్లం పట్ల భయాన్ని తొలగించి, వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపాలని జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్ సూచించారు.విద్యార్థుల్లో సృజనాత్మకతను బయటకు తీసి స్టేజ్ ఫీయర్ ను పోగొట్టేలా ఆంగ్లంలో అనర్గళంగా మాట్లాడేలా ప్రోత్సహించేందుకు జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో రూపొందించనున్న యంగ్ ఆరేటర్ క్లబ్స్ నిర్వహణపై స్థానిక సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో కొనసాగుతున్న రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ట్రైనీ కలెక్టర్ గరిమ నరులతో కలిసి జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ శుక్రవారం సాయంత్రం సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఉపాధ్యాయులతో మమేకమై శిక్షణలో నేర్చుకున్న అంశాలు, కృత్యాలను తరగతి గదుల్లో అమలుపరచాలని, ఆంగ్ల మాధ్యమం కేవలం పాఠశాల బోర్డుల్లో(నామఫలకాల్లో) పరిమితం కాకూడదని ప్రతీ ప్రభుత్వ పాఠశాలలోని ప్రతి విద్యార్థి మార్కులతో సంబంధం లేకుండా ఆంగ్లంలో మాట్లాడగలగడమే మన పనితీరుకు ప్రామాణికంగా తీసుకోవాలని అన్నారు.గత విద్యాసంవత్సరం అమలు పరచిన ఫోనిక్స్ ద్వారా ప్రాథమిక స్థాయిలో గణనీయమైన మార్పు ఉందని విద్యార్థులు ఆంగ్లంలో తప్పులు లేకుండా చదవడం ఉపాధ్యాయులు అంకితభావంతో పనిచేశారని చెప్పడానికి నిదర్శనమని అన్నారు.ఈ విద్యా సంవత్సరం ప్రతీ తరగతిలో విద్యార్థుల్లో ఆంగ్ల భాష సామర్థ్యాలు మెరుగవ్వాలని అందుకు నిర్ణీత లక్ష్యం ఆధారంగా ప్రణాళికను అమలుపరుద్దామని, ప్రతీ వారం రెండు రోజులు దీని కోసం ప్రత్యేకంగా కేటాయించాలన్నారు.జిల్లాలో ఉపాధ్యాయులు గుణాత్మక విద్యా సాధనలో తమవంతు పూర్తి శ్రమ చేయడం ఆనందాన్ని ఇచ్చిందని, ఇలాంటి మహోన్నత లక్ష్యంతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు నా వంతు సహకారం తప్పక ఉంటుందని కలెక్టర్ భరోసా ఇచ్చారు. శిక్షణలో పాల్గొన్న కొందరు ఉపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లాలో నాణ్యమైన విద్య అందించేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవను అభినందిస్తూ, ఈ మనో ధైర్యంతో మరింత మెరుగైన ప్రమాణాలు సాధిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమ రూపాలకల్పనలో విద్యాశాఖకు సహకారం అందిస్తున్న భారత్ దేఖో, ఆలోకిత్, మంత్ర, శిక్ష లోకం స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను కలెక్టర్ అభినందించారు.ఈ కార్యక్రమంలో డీ ఈఓ అబ్దుల్ ఘని, ఏ ఎమ్ ఓ విద్యాసాగర్, ఎ ఏస్ ఓ శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం కాలనీ సమస్యలు సత్వరమే పరిష్కరిస్తాం

### - మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్




వనపర్తి బ్యూరో 25 ఆగస్టు (నిజం న్యూస్) : డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య చెప్పారు. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని చిట్యాల రోడ్డులో ఉన్న డబుల్ బెడ్రూం కాలనీవాసులు ఏర్పాటు చేసుకున్న ప్రత్యేక సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కాలనీవాసులు మాట్లాడుతూ డబుల్ బెడ్రూం కాలనీలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, మిషన్ భగీరథ నీళ్లు ఒకటవ బ్లాక్ నుండి తొమ్మిదవ బ్లాక్ వరకే వస్తున్నాయని, మిగతా 18 బ్లాకులకు మంచినీటి సౌకర్యం లేదని వారి దృష్టికి తెచ్చారు. కాలనీలో వీధిలైట్లు లేక చీకటి మయంగా మారిందని, దీంతో పాములు, తేళ్లు, విష సర్పాలతో ఆందోళన చెందుతున్నామని చెప్పారు. శ్రీ చైతన్య స్కూల్ నుండి మూడవ బ్లాక్ వరకు ప్రధాన రహదారిని మరమ్మతు పనులు చేయాలని, కాలనీలోని అంతర్గతంగా ఉన్న రోడ్లకు సీసీ రోడ్లు వేయాలని కోరారు. ఇండ్ల మధ్యలో పిచ్చి మొక్కలు, చెట్లు ఏపుగా పెరిగి విష సర్పాలకు నిలయంగా మారిందని, పారిశుద్ధ్య కార్మికులతో శుభ్రం చేయించాలని కోరారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించి పేదలకు, రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయిన బాధితులకు ఇక్కడ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించిందని చెప్పారు. కాలనీలో సౌకర్యాలు మాత్రం ఏర్పాటు చేయకుండా మరిచిపోయారని, దీంతో నిత్యం ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వారి దృష్టికి తెచ్చారు. స్పందించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ వెంటనే డబుల్ బెడ్రూం కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని, కాలనీలోని సమస్యలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తేవాలని కోరారు. అనంతరం మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లకు కాలనీవాసులు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో-ఆప్షన్ సభ్యులు ఎండి.మునీరుద్దీన్, సర్దార్ ఖాన్, మండ్ల రాజు, ఎండి.నిరంజన్, వనగంటి రమేష్, రవికుమార్ చారి, వినోద్ చారి, ఖాజా, నరసింహ, రియాజ్, గిరి, వెంకటేష్, శ్రీను, రాజేశ్వరి, విష్ణు, శేఖర్ గౌడ్, మహమ్మద్ ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న తెలంగాణ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శాంతియుత ధర్నాలో పాల్గొన్న మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25 ( నిజం న్యూస్) ధర్నా చేయకపోతే జరుగుతున్న తెలంగాణ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల శాంతియుత ధర్నాలో ఈటల రాజేందర్ మాట్లాడుతూ మొన్ననే ఇలాంటి మీటింగ్ ప్రెస్ క్లబ్లో జరిగినప్పుడు సమగ్రంగా చెప్పాను. ఔట్సోర్సింగ్ ఉద్యోగులు వాటి ఏజెన్సీలు వాళ్ళు పెట్టే ఇబ్బందులు, వివిధ డిపార్ట్మెంట్లలో నాలుగు నెలలకు, ఆరు నెలలకు గ్రాంట్ రూపంలో జీతాలు ఇస్తే... పేద ఉద్యోగులు, ఇల్లు కిరాయిలు, పాల బిల్లులు, స్కూల్ ఫీజులు ఆరు నెలలకు ఒకసారి తీసుకోరు. వారికి జీతభత్యాలు రాకపోతే వాళ్ళ బతుకులు ఎంత ఘోరంగా ఉంటాయో మొన్ననే ప్రెస్ క్లబ్ లో మాట్లాడటం జరిగింది. ఈ మధ్యవర్తుల దోపిడీ ఉండకూడదు, ప్రభుత్వ ఉద్యోగులకు ఎలా అయితే జీతాలు వస్తాయో వీరికి కూడా అలానే జీతాలు ఇవ్వాలి. పీఎఫ్ లు, హెల్త్ కార్డులు ఇవ్వాలని కోరుతున్నాను. మీరు చేస్తున్న ఈ ధర్నాకు నా పూర్తి సంఘీభావం తెలుపుతున్నాను అన్నారు,

## 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 (నిజం న్యూస్) నారాయణపేట మండలం నల్లగుట్ట తండాలో ఆదివారం దాడులు చేసినట్లు మహబూబ్నగర్ జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ సిఐ కవిత తెలిపారు. దాడుల్లో ఆరు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నామన్నారు. సుమారు 50 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం చేసినట్లు పేర్కొన్నారు. ఇద్దరు మహిళలను అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో నారాయణపేట ఎక్సైజ్ సీఐ అశోక్ కుమార్, ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఎస్సై గురుమూర్తి సిబ్బంది పాల్గొన్నారు.

## కుంచెతో కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపిన చిత్రకారుడు కార్టూనిస్ట్ నాగార్జునపు రాము



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్, ఆగస్టు 25,( నిజం న్యూస్ )ఎల్బీనగర్ కు చెందిన ప్రముఖ చిత్రకారుడు కార్టూనిస్టు నాగార్జునపు రాము తన చిత్రకళ ద్వారా తన కుంచెతో బాలకృష్ణుడి ఫోటో చిత్రించి శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన చిత్రకారుడు నాగార్జునపు రాము

## చిల్కానగర్ డివిజన్లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బన్నాల



### - సమస్య తీవ్రతను దృష్టిలో పెట్టుకొని సెలవు దినాన కూడా విధులకు వచ్చిన అధికారులకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపిన కార్పొరేటర్ బన్నాల,

మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, ఆగస్టు 25, ( నిజం న్యూస్)చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి హెచ్ఎండబ్ల్యూఎస్ అధికారులతో పలు కాలనీలో విస్తృతంగా పర్యటించడం జరిగింది. చిల్కానగర్ డివిజన్లోని శ్రీనగర్ కాలనీ ,మల్లికార్జున్ నగర్, ధర్మపురి కాలనీలో జిహెచ్ఎంసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నాగేందర్ హెచ్ఎండబ్ల్యూ ఎస్ జిఎం సంతోష్ కుమార్ తో పర్యటించి సీవరేజ్ పైప్ లైన్ పూర్తిగా పాడైపోయిన విషయాలను వారికి వివరిస్తూ అదేవిధంగా జిహెచ్ఎంసి హెచ్ ఎం డబ్ల్యు ఎస్ కలిసి కొన్ని పైప్ లైన్ల పనులు చేయాల్సిన అవసరం ఉందని కొన్నిచోట స్టోమ్ వాటర్ డ్రైన్ పైప్ లైన్ లను సీవరేజ్ లో మరియు సీవరేజ్ పైప్ లైన్లను స్టమ్ వాటర్ పైప్ లైన్ లో కలపడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి, రెండు డిపార్ట్మెంట్లు సమన్వయంతో ఈ పైప్ లైన్ల పనులు పూర్తి చేయాల్సిందిగా కోరడం జరిగింది. కొత్త సీవరేజ్ మరియు సిసి రోడ్డు ప్రతిపాదనలు పెట్టాల్సిందిగా ఇరు డిపార్ట్మెంట్ల అధికారులను కార్పొరేటర్ గీత ప్రవీణ్ కోరడం జరిగింది.వర్షాకాలం దృష్ట్యా మల్లికార్జున్ నగర్ శ్రీనగర్ కాలనీలో ప్రత్యేక దృష్టి కేంద్రీకరించి ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని కోరడం జరిగింది. కార్పొరేటర్ గీతా ప్రవీణ్ జిహెచ్ఎంసి వాటర్ వర్క్స్ అధికారులు ఈ ఈ నాగేందర్, జిఎం సంతోష్ ఆదివారం సెలవు దినం రోజు కూడా ప్రజల ఇబ్బందులు గ్రహించి వచ్చినందుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎమ్డబ్ల్యూఎస్ ఏజీఎం రవీందర్ రెడ్డి, వర్క్ ఇన్స్పెక్టర్లు కేదార్ శేఖర్ వి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ సీనియర్ నాయకులు ఎదుల్ల కొండల్ రెడ్డి కోకొండ జగన్ మహమూద్ ముద్దం శ్రీనివాస్ శ్యామ్, బస్తీ వాసులు మొదలగువారు పాల్గొన్నారు

# వీటీసీలో.. సైబర్ క్రైమ్ ,నేరాలు, గంజాయి గురించి అవగాహన సదస్సు




రామగుండం ఆగస్టు 25, నిజం న్యూస్. శనివారం రోజున రామగుండం సిపి ఆదేశాల మేరకు ఏసిపి గోదావరిఖని, ఆధ్వర్యంలో.. సింగరేణి వీటీసీ లో సైబర్ క్రైమ్ మరియు మహిళల మీద, నేరాల గురించి గంజాయి మరియు డ్రగ్స్ గురించి అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో గోదావరిఖని పట్టణ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి మాట్లాడుతూ.. సైబర్ నేరగాళ్లు ఎప్పటికప్పుడు తమ పంతాను, నేరాల ప్రవృత్తిని, మార్చుకుంటూ.. ప్రజలను మోసం చేయుచున్నారు. వారిమోసాలకు గురికాకుండా గుర్తుతెలియని వ్యక్తులకు ఓటీపీలు కానీ ,అనుమానిత లింకులు కానీ, ఓపెన్ చేయకూడదు. మరియు గంజాయి, డ్రగ్స్ లాంటి వాటికి యువత బానిస కావొద్దు, అని నూతనంగా ఉద్యోగంలో నియామకం అయ్యే సింగరేణి ఉద్యోగులు తమ వంతు బాధ్యతగా గంజాయి, డ్రగ్స్ కు యువత బానిస కాకుండా పలు కార్యక్రమాలు నిర్వహించాలని, మహిళలపై జరిగే నేరాలను అరికట్టే చర్యలు తీసుకోవాలని వారికి,ఈ కార్యక్రమంలో.. తెలియజేయడం జరిగింది. వీటిపై అవగాహన కల్పించిన వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేనారెడ్డి.

# కొనుక్కునే పెన్షన్ మాకొద్దు

**- తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్**



డోర్నకల్ నియోజకవర్గం ప్రతినిధి మరిపెడ ఆగస్టు 25 నిజం న్యూస్ కొనుక్కునే పెన్షన్ మాకొద్దు అని, కేంద్ర మంత్రి మండలి ఉద్యోగుల కోసం తీసుకున్న నిర్ణయాన్ని తాము ఒప్పుకునేది లేదని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యుటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర కేబినెట్ నిర్ణయాల్లో నూతన పెన్షన్ విధానంపై తీసుకున్న నిర్ణయం వల్ల ఉద్యోగుల కాంట్రిబ్యూషన్ ఇచ్చి పెన్షన్ కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని దీనికి తాము ససేమిరా ఒప్పుకునేది లేదని తెలంగాణ స్టేట్ కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి లింగాల మహేష్ గౌడ్ తెలిపారు. ఖచ్చితంగా 1970 సెంట్రల్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ప్రకారం ప్రభుత్వ ఉద్యోగికి పాత విధానంలోనే పెన్షన్ నిర్ణయం జరగాలని, ప్రభుత్వ ఉద్యోగి తన నెల జీతం కాంట్రిబ్యూషన్ తో సర్వీస్ కాలంలో 50 శాతం జమ చేస్తే 20 శాతం తీసుకొని 30 శాతం తిరిగి ఇస్తుందా అని ఆయన ప్రశ్నించారు. ఏ ఫండ్ లో అయినా పెట్టిన పెట్టు బడికి 25 సంవత్సరాల కాలంలో 20 శాతం నష్టంతో ఇస్తారని తెలిసి ఉద్యోగులు పెట్టుబడి పెడతారా, కేంద్రం దీని గురించి మరోసారి పునరాలోచించాలని అన్నారు. ఉద్యోగుల పెన్షన్ విధానంలో కేంద్రప్రభుత్వ నిర్ణయాలను అనుసరించే పెన్షన్ విధానం వైదొలగి తెలంగాణ రాష్ట్రానికి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ సిపిఎస్ యూనియన్ మండల అధ్యక్షులు దోమల లింగయ్య కోరారు.

# ఎన్సీపీ పార్టీలో యువకుల చేరిక




రామగుండం ఆగస్టు 25, నిజం న్యూస్. స్థానిక గోదావరిఖని పట్టణంలోని ఎన్సీపీ పార్టీ ఉత్తర తెలంగాణ కేంద్ర కార్యాలయంలో పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు ఆధ్వర్యంలో.. రామగుండం కార్పొరేషన్ 46వ డివిజన్ కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు మొలుగూరి మహేష్, ఎన్సీపీ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు, రామగుండం నియోజకవర్గ ఇంచార్జ్ గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ముఖ్య అతిథిగా హాజరై మొగులూరి మహేష్, తన అనుచరులకు ఎన్సీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర మాట్లాడుతూ.. ప్రజలకు సేవ చేయాలనే ఆలోచన కల యువకులకు ఎన్సీపీ పార్టీ ఆహ్వానం పలుకుతుందని, భవిష్యత్తులో మంచి పదవులు లభిస్తాయని, యువనాయకులకు కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేటర్లుగా పోటీ చేయడానికి అవకాశాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్సీపీ పార్టీ జిల్లా నాయకులు చెన్నూరి నాగరాజు,ముజాహిద్ లు పాల్గొనగా, కాకతీయ నగర్ కు చెందిన యువ నాయకులు మొలుగూరి మహేష్, జిల్లాల అక్షయ్, ఒంటేరు మనోజ్, ఆరెపల్లి కౌషిక్, యండి.యూసుఫ్, ఇసకపల్లి వస్తిత్, ఆరెపల్లి రమేష్,దుర్గం సంజయ్ తదితరులు నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది.

# అమీనాబాద్ మోడల్ పాఠశాలని సందర్శించి మొక్క నాటిన ఎమ్మెల్యే దొంతి



చెన్నరావుపేట రిపోర్టర్ ఆగష్టు 25(నిజం న్యూస్ )చెన్నరావుపేట మండల అమీనాబాద్ గ్రామము లోని మోడల్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే మాధవరెడ్డి పాఠశాలలో లైబ్రరీ డిజిటల్ సేవల పని తీరు మరియు డైనింగ్ హాల్ నిర్మాణం తదితర అంశాల పరిశీలన చేశారు ఈ కార్యక్రమం లో నర్సంపేట నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు మండల నాయకులు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవాడికి అందేలా చూడాలి రామగుండం ఎమ్మెల్యే



రామగుండం ఆగస్టు 25, నిజం న్యూస్. అంతర్గామ మరియు పాలకుర్తి మండల కేంద్రంలో ప్రతి గ్రామంలో మంచినీటి, విధి దీపాలు, మురికి కాల్వల సమస్యలు తెలుసుకొండి. ప్రతి ఒక్కరు గ్రామ సమస్య తమ సమస్యకు గుర్తించి పరిష్కరించాలని,ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రభుత్వ పథకాలు ప్రతి పేదవానికి అందేలా చూడాలి అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని పేదవారికి అందేలా చూడాలని ,ఆదివారం రామగుండం ఎం ఎల్ ఏ క్యాంపు కార్యాలయంలో అంతర్గాం పాలకుర్తి మండలాల గ్రామ కార్యదర్శులచే ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. అంతర్గామ, పాలకుర్తి మండలాల పాఠశాలల అభివృద్ధి కోసం రెండు కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగిందని అన్నారు. ప్రతి గ్రామంలో ప్రతి సమస్యను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని కార్యదర్శులను కోరారు. ప్రతి గ్రామంలో వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటాలని, గ్రామాల పరిశుభ్రత, క్లోరినేషన్ మురికి కాలువల పరిశుభ్రత ఎప్పటికప్పుడు చూస్తూ..చేయాలని అన్నారు.అలాగే పాలకుర్తి అంతర్గాం లోని 35 గ్రామాల్లో ప్రతి సమస్యను రాతపూర్వకంగా తీసుకువచ్చి ఆయా గ్రామ కార్యదర్శులు క్యాంపు కార్యాలయంలో అందజేయాలని అన్నారు.యువత కోసం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు అందుబాటులోకి చేస్తామని అన్నారు.అలాగే సింగరేణి సంస్థ సహకారంతో సోలార్ దీపాలు గ్రామాల్లో ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.త్రాగునీటి సమస్య లేకుండా చూడాలని మిషన్ భగీరథ నీరు ప్రతి ఇంటికి చేరేలా కార్యదర్శి చూడాలని అన్నారు.ప్రతి ఒక్కరూ ప్రతి ప్రతి ఒక్కరూ గ్రామ సమస్య తమ సమస్యగా గుర్తించి పరిష్కరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శిలతో పాటు, అధికారులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో పాలకుర్తి, అంతర్గం మండలం సంబంధించిన పంచాయతీరాజ్ కార్యదర్శులు కలవడం జరిగింది.అందేలా చూడాలి రామగుండం ఎమ్మెల్యే

# అధికారులతో జూమ్ మీటింగ్ లో పాల్గొన్న రామగుండం ఎమ్మెల్యే

రామగుండం ఆగస్టు 25,నిజం న్యూస్. మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్,రామగుండం ఆర్ జి వన్,టూ జి ఎం లు లలిత్ కుమార్, సూర్యనారాయణ లు, మునిసిపల్ వివిధ శాఖల అధికారులతో జూమ్ మీటింగ్ లో పాల్గొన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని రోడ్స్ ,లైటింగ్,డ్రైనేజీ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని, మున్సిపల్ అధికారులు టెండర్ అయినా వర్కులను కాంట్రాక్టర్స్ తో త్వరితగతన పనులు పూర్తి చేసెల చూడాలన్నారు. ముస్లిం మైనార్టీ సంబంధించిన కవరేస్తాన్ విషయంలో పెండింగ్ ఉన్నపంలో పూర్తి చేయాలి. సింగరేణి ఏరియా పలు కాలనీలలో చిత్తచెదారం లేకుండా క్లీన్ గా ఉంచాలని, డబుల్ బెడ్ రూమ్ కు అర్హుల అయిన వారి జాబితా సిద్ధం చేయాలని,మున్సిపల్ అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే. ఈ వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# హైడ్రా కూల్చివేత మానుకోటలో కూడా జరపాలి

**- బఫర్ జోన్ లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన బిల్డింగ్,ఫంక్షన్ హాల్, హాస్పటల్,అపార్ట్మెంట్ ఇండ్లను కూల్చవేయాలి.**

**- లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర కమిటీ డిమాండ్.**

**- ప్రభుత్వభూములుకాపాడాలి.**

**- అక్రమ నిర్మాణం చేపట్టిన ఆస్తులను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలి.**

**- గుగులోతు భీమా నాయక్, లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షుడు.**

**- బానోతు విష్ణు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన సలహాదారుడు.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25,( నిజం న్యూస్) హైదరాబాద్ తరహా బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన హాస్పిటల్స్, ఫంక్షన్ హాల్, అపార్ట్మెంట్స్ ఇండ్లు, అక్రమ కట్టడాలను మహబూబాబాద్ జిల్లాలో సైతం కూల్చివేయాలని లంబాడి హక్కుల పోరాట సంఘం రాష్ట్ర అధ్యక్షులు గుగులోతు భీమా నాయక్, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బఫర్ జోన్, ఎఫ్ టిఎల్ భూముల్లో లో అక్రమ నిర్మాణాలు మానుకోట లో అక్రమంగా వెలిశాయి ,అయిన కూడా అధికారులు చూసి చూడనట్టువ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు.మానుకోట మున్సిపాలిటీ పరిధిలో అనేక అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ప్రభుత్వాధికారులకు ఉంధని, అలాంటి కొంత మంది ప్రభుత్వాధికారులే పర్మిషన్స్ ఇచ్చారని, అలాంటి అధికారులను సైతం సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.మానుకోట మున్సిపాలిటీ పరిధిలో బఫర్ జోన్లో నిర్మాణాలు చేసిన వివరాలను సేకరించి త్వరలో జిల్లా కలెక్టర్ కి,ముఖ్యమంత్రి కి ఎల్ హెచ్ పి ఎస్ ఫిర్యాదు అందిస్తామని అన్నారు. చట్ట ప్రకారం ముందుకు వెళ్తున్న రాష్ట్రం ముఖ్యమంత్రి కి అభినందనలు తెలిపిన ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కమిటీ.

# పేద,సాదారణ ప్రజలకు తప్పనున్న తిప్పలు...

**- చనిపోయిన వారిని ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఎక్కడినుండి ఎక్కడికైనా - ఉచితంగా ఇంటి వద్దకు తీసుకెళ్లనున్న పార్థీవ వాహనం.**

**- ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్.**



ఏటూరునాగారం (ములుగు)ఆగస్ట్25 నిజం చెపుతాం న్యూస్ ములుగు జిల్లా బ్యూరో:ఉమ్మడి వరంగల్ జిల్లాలో ని ఎంజీఎం ఆసుపత్రి నుండి మొదలుకొనిములుగు,భూపాలపల్లి, మహబూబాబాద్, జనగాం, హన్మకొండ, జిల్లా ఆసుపత్రులకు మనం ఎదో ఆరోగ్య సమస్యల మీద, మనమో, లేక మన బంధువులూ ఎవరికైనా ఎలాంటి అత్యవసర సేవలకై చిన్నా ఆసుపత్రుల నుండి జిల్లా ,ఆ పైన ఉన్న ఆసుపత్రిలో దురదృష్టవశాత్తు ఎవరైనా చనిపోతే వారి పార్థివ దేహాన్ని ఇంటికి తరలించడానికి ఒకానొక సందర్భంలో చేతిలో రూపాయి ఉండదు అయిన ఏదైనా ప్రయివేటు వాహనాన్ని మాట్లాడుకునితీసుకురావాలంటే వేల రూపాయల చెల్లించాల్సి వస్తుంది కానీ జీవికె ఈ ఎమ్ ఆర్ ఐ హైదరాబాద్ సంస్థ వారు మారూ మూల ఏజెన్సీ చివరి ప్రాంత ప్రజలకు ఉచితంగా శవాలను తరలించడానికి ములుగు జిల్లా ఆసుపత్రి,ఎంజీఎం ,భూపాలపల్లి లో ఒక్కొక్క పార్థివ వాహనాలను సిద్ధం చేసింది, ఐటిడిఎ పరిధిలోని ప్రాథమిక,కమ్యూనిటీ,జిల్లా ఏరియా ఆసుపత్రిలో ఎవరైనా చనిపోయినవాళ్ళు ఉంటే వారు సంబంధిత వాహన నిర్వహణాధికారికి సమాచారం ఇవ్వగా స్వంత జిల్లాల నుండి పక్క జిల్లాల వరకు ఉచితంగా తీసుకెళ్తారని ములుగు జిల్లా ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ తెలిపారు.ప్రజలంతా ఈ ఉచిత పార్థివ వాహనాలనువినియోగించుకోవడానికి 108 కి కాల్ చేసి సమాచారం ఇవ్వొచ్చు లేదా 9121232224 కి కాల్ చేసిన ములుగు జిల్లా నుండి ఎక్కడికైనా వాహనాలు సమకురుస్తామని అన్నారు. సంపాదించాల్సిన నంబర్లు: ఎంజీఎం నుండి ఉమ్మడి వరంగల్ జిల్లా లో ఎక్కడికైనా తీసుకెళ్లడానికి 9121108726 కి సంప్రదించాలి,హన్మకొండ జిఎం హెచ్ నుండి 9492743413 భూపాలపల్లినుండి9154269788 కి సంప్రదించాలి, ములుగు జిల్లా నుండి మొదలుకొని భద్రాద్రి కొత్తగూడెం వరకు కి 9121232224 సమాచారం ఇస్తే మీకు ఉచిత పార్థివ వాహనాలను పంపిస్తామని ములుగు జిల్లా108,102,1962 పార్థివ వాహనాల ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ చంద్రశేఖర్ తెలిపారు, ప్రజలు ఈ ఉచిత సేవలు వినియోగించుకోవాలని సూచించారు.

# రైతు రాజ్య స్థాపనే కిసాన్ పరివార్ లక్ష్యం...

**- కిసాన్ పరివార్ సీఈఓ డాక్టర్ వివేక్.**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, ఆగస్టు 25,( నిజం న్యూస్) డోర్నకల్ నియోజకవర్గం లోని చింతపల్లి టోల్ ప్లాజా సమీపంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు సందర్భంగా భూమి పూజ.భూపాల్ నాయక్ ఇచ్చిన 5 పంచ సూత్రాల హామీ ప్రకారం ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్న కిసాన్ పరివార్ సంస్థ.అనంతరం కందికొండ లక్ష్మీ నరసింహ ఫంక్షన హాల్ సీరోల్ కురవి మండల ఇన్చార్జి విష్ణు నాయక్ - భీమా నాయక్ అధ్యక్షతన సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ముఖ్య అతిథిగా డాక్టర్ వివేక్ హాజరై ప్రసంగించారు.కలకత్తా ఘటన డాక్టర్ మౌమిత కి సంతాపం ప్రకటించారు.ఈ సమావేశంలో కిసాన్ పరివార్ సంస్థ సభ్యులు సురేష్, హరి బాబూ,మరిపెడ మండలం ఇన్చార్జి ఏడేల్లి వెంకన్న,వెంకటేశ్వర్లు, నరసింహుల పేట గణేష్, డోర్నకల్ రామ్మూర్తి, చిన్నగూడూరు శంకర్,వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# హైడ్రా కూల్చివేతలు రంగారెడ్డి, మేడ్చల్, నాగోల్, ఎల్బీనగర్ లో కూడా జరగాలి

**- కే గాంధీ నాయక్, సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, తీపి సీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్.**



స్టేట్ బ్యూరో, ఆగస్టు 25, (నిజం న్యూస్)హైదరాబాద్ తరహా బఫర్ జోన్లో అక్రమ నిర్మాణాలు చేపట్టిన ఆస్పత్రులు ఫంక్షన్ హాల్స్ అపార్ట్మెంట్లు ఇండ్లు అక్రమ కట్టడాలను హైదరాబాద్ రంగారెడ్డి మేడ్చల్ నాగోల్ ఎల్బీనగర్ లో సైతం హైడ్రా కూల్చి వేయాలని సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర అధ్యక్షులు,టీపీసీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ గాంధీ నాయక్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా గాంధీ నాయక్ మాట్లాడుతూ బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ (ఫుల్ ట్యాంక్ లెవెల్ )లో భూములు ఆక్రమించుకున్న వారి కట్టడాలను కూల్చివేయాలని కోరారు. ప్రభుత్వ భూములు కాపాడాలని అక్రమ నిర్మాణం చేపట్టిన ఆస్తులను ప్రభుత్వం తక్షణమే స్వాధీనం చేసుకోవాలని చట్ట ప్రకారం ముందుకు వెళుతున్న రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రికి ఈ సందర్భంగా అభినందనలు తెలుపుతున్నట్లు ఆయన తెలిపారు. బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ భూముల్లో అక్రమ నిర్మాణాలు సిటీ లో అక్రమంగా నిర్మించిన కట్టడాలను తొలగించాలని, గతంలో కొంతమంది ప్రభుత్వ అధికారులు అనుమతులు ఇచ్చారని అలాంటి అధికారు లపై సైతం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సిటీ ప్రాంతంలో మునిసిపాలిటీలో బఫర్ జోన్లలో నిర్మాణాలు చేసిన వివరాలను సేకరించి త్వరలో జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సేవాలాల్ బంజారా సంఘం ఫిర్యాదు అందజేస్తుందని గాంధీ నాయక్ అన్నారు. ముక్కుసూటిగా ప్రజాపాలన చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదలు, పెద్దలు అని చూడకుండా అక్రమ నిర్మాణాలను కూల్చివేసేందుకు హైడ్రాకు అధికారం ఇవ్వడం అక్కడ నిజాయితీగల అధికారి రంగనాథ్ ని నియమించడం అభినందనీయమని నాగార్జున అని కానీ కేటీఆర్ అని కానీమాజీతెరాసప్రజాప్రతినిధులను అని కానీ పల్లా రాజేశ్వర్ రెడ్డి అని కానీ చూడకుండా హైడ్రా అధికారులు తెల్లవారుజామునే కూల్చివేతలకు పాల్పడడం చెరువులను కాపాడడం అభినందనీయమనిటీపీసీసి రాష్ట్ర ఆదివాసీ గిరిజన వైస్ చైర్మన్ కే.గాంధీ నాయక్ అన్నారు.

# నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలి



తొర్రూర్ ఆగస్ట్ 25(నిజం న్యూస్)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ స్కూల్ అండ్ కాలేజీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది సమస్యలు పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐ ఎఫ్ టి యు) మహబూబాబాద్ అధ్యక్షులు కొత్తపల్లి రవి అన్నారు.నేడు తొర్రూర్ లోని కస్తూరిబా గాంధీ స్కూల్లో నాన్ టీచింగ్ సిబ్బంది తో అగస్ట్ 30న ఛలో హైదరాబాద్ కరపత్రం విడుదల చేశారు. అనంతరం జరిగిన సమావేశంలో రవి మాట్లాడుతూ నూతన ప్రభుత్వం కస్తూర్బా గాంధీ స్కూల్ అండ్ కాలేజీలలో బోధన సిబ్బంది వయస్సు 65 సంవత్సరాలకు పెంచాలని,రిటైర్ అయిన వాళ్ళకి ఐదు లక్షల పరిహారం ఇవ్వాలని అన్నారు.చట్టం ప్రకారం ప్రతి ఒక్కరికి నెలకు 18000 చెల్లిస్తూ పీఎఫ్, ఈ ఎస్ ఐ సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యా బోధనలో ఉన్న అన్ని శాఖల వారికి సమాన వేతనాలు ఇవ్వకుండా తేడాలు చూడటం సరికాదని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ లోపాలను సరిచేయాలని డిమాండ్ తొ ఆగస్టు 30న చలో ఎస్ పి డి కార్యాలయం జయప్రదం చేయాలని రవి పిలుపునిచ్చారు. హైదరాబాదులోని స్కూల్ ప్రాజెక్ట్ ఆఫీస్( ఎస్ పి డి)ముందు ఉదయం 11 గంటలకు జరిగే దర్నలో నాన్ టీచింగ్ సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొని ప్రభుత్వానికి కళ్ళు తెరిపించాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టు యు జిల్లా నాయకులు పాడియా బీకు తో పాటు విజయ,లత లక్ష్మి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కోతుల దాడిలో వృద్ధుడికి తీవ్ర గాయాలు

జయశంకర్ భూపాలపల్లి (నిజం న్యూస్) ఆగష్టు 25: భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు జంగేడులో నివాసం ఉంటున్న దుబాసి లక్ష్మీరాజం(70) అనే వృద్ధుడిపై కోతుల గుంపు దాడి చేయగా తీవ్ర గాయాలపాలయ్యారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ఇంటి ముందున్న బావి వద్ద స్నానం చేసి ఇంట్లోకి వెళ్లే క్రమంలో ఉన్నట్టుండి ఒకేసారి కోతుల గుంపు అతనిపై పడి దాడి చేశాయని కుటుంబ సభ్యులు తెలిపారు. వెంటనే అతన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని పేర్కొన్నారు.

## లోక కల్యాణర్థం 17వ మహా పాదయాత్ర ను జెండా ఊపి ప్రారంభించిన ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్



నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 25(నిజం చెపుతాం) సంగారెడ్డి జిల్లా పఠాన్ చేరు పట్టణం విరాశైవ లింగాయత్ సమాజ్ పఠాన్ చేరు వారు లోక కల్యాణర్థం 17వ మహా పాదయాత్ర శ్రీ ఉమామహేశ్వరం దేవాలయం జె పీ కాలనీ నుండి శ్రీ వీరభద్రేశ్వర స్వామి దేవాలయం బొంతపల్లి వరకు సాగే పాదయాత్రను జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ షెట్కార్ జెండా ఊపి పాదయాత్ర ప్రారంభించారు ముందుగా లింగాయత్ సమాజ్ పఠాన్ చేరు వారు పెద్ద ఎత్తున ఘనంగా స్వాగతం పలికారు ఉమామహేశ్వరం దేవాలయం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించరు . సురేష్ కుమార్ షెట్కార్ గారికి మెమొంటుతో ఘనంగా సన్మానించారు .ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ మెట్టు కుమార్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్, వీరేశం, లింగయ్యత్ సమాజ్ సభ్యులు తదితరులు కలరుబి

## చౌక్ బజార్ మిత్రమండలి ఆధ్వర్యంలో ఈనెల 27 న శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



నారాయణపేట జిల్లా ప్రతినిధి ఆగస్టు 25 ( నిజం న్యూస్) నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా చౌక్ బజార్ మిత్ర మండలి ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు మిత్రమండలి అధ్యక్షుడు హరినారాయణ బట్టడ్, సభ్యులు టౌన్ బిల్డర్ వెంకట్ రాములు, రాజేష్ ఘట్, ప్రకాష్ బట్టడ్ , ఆనంద్ పసారి, లక్ష్మణ్ చారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వేడుకల్లో భాగంగా ఈనెల 27న మంగళవారం ఉదయం 9 గంటలకు మెయిన్ చౌక్ లో శ్రీకృష్ణుడి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాయంత్రం ఐదు గంటలకు ఉట్టికొట్టే కార్యక్రమం ఉంటుందన్నారు. అదేవిధంగా వివిధ పాఠశాలల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. వేడుకలకు హిందూ బంధువులు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై ఉట్టి కొట్టే కార్యక్రమం విజయవంతం చేయాలని కోరారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మృతి




నారాయణఖేడ్ నిజాంపేట్ ప్రతినిధి ఆగస్టు 25(నిజం చెపుతాం)కంగ్టి మండలం భీంరా గ్రామానికి చెందిన సునీల్(25)కామారెడ్డి జిల్లా మద్నూర్ మండలం నారంగల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ (27)ఇద్దరు కలిసి బైక్ పైన నారంగల్ నుండి శంకరంపేట వైపు రాంగ్ రూట్ లో వెళ్తుండగా మార్గ మధ్యంలోని నిజాంపేట్161 జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి నాందేడ్ వెళు తున్న లారీ నీ రాంగ్ రూట్ లో బైక్ డి కొని శ్రీనివాస్ అక్కడే మృతి చెందగా ఇంకొకరు సునీల్ తీవ్ర గాయాలు అవగా జోగిపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించాగా జోగిపేట్ ఆస్పత్రి లో మృతి చెందాడు.

## తోటపల్లి గ్రామ శివారులో కెనాల్ ను పరిశీలించిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



కల్వకుర్తి మండలం ఆగస్ట్ 25 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):- కల్వకుర్తి మండలం పరిధిలోని తోటపల్లి గ్రామంలో మన సర్పంచ్ శ్రీలత రాజేష్ రెడ్డి ఆధ్వర్యంలో కల్వకుర్తి కాశిరెడ్డి నారాయణ రెడ్డి తోటపల్లి గ్రామ సరిహద్దులు నుండి ప్రవహిస్తున్న డి -61 కెనాల్ 98% కంప్లీట్ జరిగింది.డి - 62 కెనాల్లకు ఆ సైడ్ ఈ సైడ్ ఉన్న రైతుల పొలాలు పాడైపోవడం చూసి సీసీ కోసం తోటపల్లి గ్రామ సర్పంచి ఎమ్మెల్యే దృష్టికి చెప్పడం జరిగింది దానికి స్పందించి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి ఇప్పుడు సిసి ఇవ్వడం జరిగింది. రైతుల పొలాలు పాడైపోవడం గమనించిమన గ్రామ సర్పంచ్ శ్రీలత రాజేష్ రెడ్డి,ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకరించిన తోటపల్లి గ్రామ సర్పంచ్ రెండు సైడ్ల సీసీ ఇవ్వడం జరిగింది.ఊరు చెరువుకు వరకు సీసీ ఇవ్వడం జరిగింది దీనికి సహకరించిన తోటపల్లి గ్రామ సర్పంచ్ పసుల శ్రీలత రాజేష్ రెడ్డి,కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి కి గ్రామ ప్రజలు రైతులు ధన్యవాదాలు తెలిపారు.

## ప్రతి పోలింగ్ బూత్ లో 200 సభ్యత్వాలు లక్ష్యంగా పనిచేయాలి

**- బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి రాణి రుద్రమదేవి**



(నిజం న్యూస్) వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 25జిల్లా కేంద్రంలోని లక్ష్మీ కృష్ణ గార్డెన్స్ లో జిల్లా బిజెపి సభ్యత్వ నమోదు-2024 కార్యశాల( వర్క్ షాప్) జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.సభ్యత్వ నమోదు-2024 కార్యశాలకు ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర అధికార ప్రతినిధి రాణీ రుద్రమదేవి మాట్లాడుతూ జిల్లా మండల బూత్ స్థాయి మరియు మోర్చాలు ఆగష్టు 30 వరకు వర్క్ షాపులు నిర్వహించి జిల్లాస్థాయిలో ఐదుగురు,మండల స్థాయిలో ముగ్గురు,శక్తీ కేంద్రం లో ఇద్దరు కన్వీనర్లను నియమించి సభ్యత్వ నమోదు పై క్షేత్రస్థాయి వరకు అవగాహన కల్పించాలని ప్రతి బూత్ లో 200 కు తగ్గకుండా సభ్యత్వాలు చేయించాలని వనపర్తి అసెంబ్లీలో 294 బూత్ లకు గాను 48 వేలు లక్ష్యంగా పనిచేయాలని తాజాగా జరిగిన పార్లమెంటు ఎన్నికలలో వనపర్తి అసెంబ్లీలో 63 వేల ఓట్లు వచ్చాయని అందులో 75% తగ్గకుండా 48 వేల సభ్యత్వాలు చేయించి రాష్ట్ర పార్టీకి పంపించాలని సూచించారు.సభ్యత్వాలను నాలుగు రకాల ఫార్మాట్ లలో మొదటిది ఓటరు ఫోన్ తో మిస్డ్ కాల్స్ ద్వారా రెండు నమో యాప్, మూడు ఫోన్ లేని ఓటర్లకు ఫిజికల్ ఫామ్ ఫిలప్ నాలుగు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా సభ్యత్వం పొందవచ్చునని అందరూ కూడా ఆన్లైన్లోనే సభ్యత్వాలు పూర్తి చేయాలని సెప్టెంబర్ 1న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చేతులమీదు ప్రారంభమై 25వ తేదీ వరకు మొదటి దశ పూర్తవుతుందని, అక్టోబర్ 1-15 వరకు చివరి దశ పూర్తవుతుందని 2013 నుంచి ప్రపంచంలోనే అత్యధిక కార్యకర్తల బలం కలిగిన పార్టీగా బీజేపీ చరిత్ర సృష్టించిందని కార్యకర్తల బలంతోనే మూడవ పర్యాయం నరేంద్ర మోడీ గారు ప్రధానమంత్రి అయ్యారన దేశంలో ఏ రాజకీయ పార్టీకి సాధ్యం కాని కార్యకర్తల బలం బిజెపికి ఉన్నదని మరొకమారు సభ్యత్వ నమోదు 2024 కార్యక్రమం ద్వారా మన రికార్డును మనమే తిరగరాయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మున్నూరు రవీందర్ రాష్ట్ర నాయకులు బి శ్రీశైలం చిత్తారి ప్రభాకర్ చిత్తారి ప్రభాకర్ పి అలివేలమ్మ కదిరే మధు కే మాధవరెడ్డి శ్రీమతి సుమిత్రమ్మ ఏ.సీతారాములు ఆర్. వెంకటేశ్వర్ రెడ్డి ముప్పూరి చెన్నయ్య పెద్దిరాజు మనీ వర్ధన్ సాగర్ బచ్చు రాము అశ్విని రాధ రాజశేఖర గౌడ్, గంధం ప్రవీణ్ ఎండి ఖలీల్ సూగూరు లక్ష్మీ కవిత మల్లికార్జున్ బుచ్చిబాబు గౌడ్ వెంకటేష్ అజయ్ గౌడ్ తిరుపతయ్య విష్ణువర్ధన్ నారాయణ మండల కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

## విశ్వ బ్రాహ్మణులకు అన్ని రకాల సహకారం

**- కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి,**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, ఆగస్టు 25, ( నిజం న్యూస్ )విశ్వ బ్రాహ్మణులకు అన్ని వేళల్లో అండగా ఉంటానని ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమం కోసం కట్టుబడి పని చేస్తున్నారని చెప్పారు.ప్రభుత్వం నుంచి కూడా కావాల్సిన సహాయ సహకారాలను అందించే విధంగా కృషి చేస్తామన్నారు.హబ్సిగూడ డివిజన్ శ్రీనివాస్ పురం లో విశ్వకర్మ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణాస్వీకారానికి పరమేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం రామంతాపూర్ అధ్యక్షులు బ్రహ్మశ్రీ నాగారం శ్రీనివాసచారి,ప్రధాన కార్యదర్శి కొడపర్తి రామచందర్ చారి ,కోశాధికారి గోవిందారం కోటేశ్వర్ చారి ,గౌరవ పెద్దలు కుందారం గణేశారి ,మదన్మోహన్ చారి ,శిల్పి శశిధర్ నాగారం భాస్కరాచారి ,బైరోజు రామస్వామి ,వేల్పు కొండ వెంకటేశం చారి, తదితరులు పాల్గొన్నారు.

## తర్నికల్ తండలో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ ద్వారా మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



కల్వకుర్తి మండలం ఆగస్ట్ 25 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి మండలం పరోధిలోని తర్నికల్ తండ గ్రామ పంచాయితీకి చెందిన ఆంబోతు రాజు నాయక్ అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడం జరిగింది.ఈ విషయం తెల్సుకుని మృతుడి భార్య లలిత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు ఉప్పల వెంకటేష్ సహాకారంతో ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.రాజు నాయక్ కుటుంబానికి భవిష్యత్తులో అన్ని రకాలుగా అండగా ఉంటామని ఉప్పల వెంకటేష్ తెలియజేయడం జరిగింది.కార్యక్రమంలో ఉప్పల వెంకటేష్ సైన్యం, బిఆర్ఎస్వి కల్వకుర్తి అధ్యక్షుడు దారమోని గణేష్, యూత్ వింగ్ అధ్యక్షుడు వట్టేపు కిషోర్, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండ్య నాయక్, తాజా మాజీ సర్పంచ్ సోమ్లా నాయక్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్ల సురేష్ గౌడ్,శేఖర్, రవి నాయక్,బాను నాయక్, లక్ష్మణ్ నాయక్, శ్రీను నాయక్ ,మోహన్ నాయక్, హనుమంతు నాయక్, పత్యానాయక్, హనుమా నాయక్, శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ని సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



టేకులపల్లి ఆగష్టు 25 ( నిజం చెబుతాం న్యూస్):టేకులపల్లి ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ని ఇటీవలె ఎన్నుకున్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు కోరం సురేందర్ ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఆదివారం ప్రెస్ క్లబ్ లో జరిగింది. అధ్యక్షుడు గుర్రం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బానోత్ దస్రు, కోశాధికారి గంగారపు శేషయ్య, ఉపాధ్యక్షుడు ఎం. డి. వై. పాషా, సహాయ కార్యదర్శి రాయల ప్రశాంత్ లకు శాలువాలు కప్పి, స్వీట్లు తినిపించి సన్మానించి శు భాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ నాయకులు కోరం ఉమా, భూక్యా సర్దార్, ఈది గణేష్, పాత్రికేయులు తోటకూరి శ్రావణ్ కుమార్, బోడ సూర్య, గుడిపూడి నరేష్, కడుదుల రాము, మాలోత్ వినోద్, చిత్రా సర్వేష్, తావుడోజు సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## లితాలిపేరు మెయింటినెన్స్ పనులు పూర్తి చేయాలి.. లితెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు... వంశీకృష్ణ



చర్ల ఆగస్టు 25 (నిజం న్యూస్) తెలంగాణ రైతు సంఘం (ఎఐకెయస్) చర్ల మండల మహాసభ కామ్రేడ్ బి ఎస్ రామయ్య భవన్లో మచ్చ రామారావు అధ్యక్షత ఆదివారం జరిగింది . ఈ మహాసభలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు యలమంచి వంశీకృష్ణ మాట్లాడుతూ తాలి పేరు మెయింటెనెన్స్ పనులు సరిగా లేకపోవడం వలన 12వేల ఎకరాలకి అందవలసిన నీరు ఎనిమిది వేల ఎకరాలకు మాత్రమే అందుతుందని ఆయన అన్నారు. అట్లాగే కొత్తగా మూడు గేట్లు కట్టడానికి సుమారు 80 కోట్లు ఖర్చుపెట్టి వాటిని అట్లాగే వదిలేసారని వాటిని వెంటనే పూర్తి చేయకపోతే ప్రజాధనం నేలపాలవుతుందని ఆయన అన్నారు. ఆర్ డి వన్ నుంచి ఆర్ డి సెవెన్ వరకు సరైన మెయింటినెన్స్ లేకపోవడం వల్ల చర్ల మండల రైతాంగం నష్టపోవాల్సి వస్తుందని ఆయన అన్నారు. సరిపడినంత మంది లష్కర్లు లేకపోవడం వలన ఉన్న కొద్దిమందికి పరివారం పెరిగిపోతుందని వెంటనే కొత్త లస్కర్లను పెంచాలని ఆయన కోరారు. అలాగే తాలిపేరు అధికారులకు అదరపు బాధ్యతలు, డిప్యూటేషన్ వల్ల ఇక్కడ నష్టం జరుగుతుందని వారు అందుబాటులో లేకపోతే ప్రాజెక్టు పర్యవేక్షణలో తేడా వస్తుందనిఅన్నారు. పైనుంచి నీరు వెళ్లే ప్రతిచోట లీకులు ఎక్కువగా ఉన్నాయని దీనివల్ల పూర్తి స్థాయిలో నీరు పారటం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా తాలిపేరును ఆధునికరించడం వల్ల రైతాంగానికి లాభం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మచ్చ రామారావు, వర్మ, సోంథి నారాయణ, మాజీ మండల కార్యదర్శి కారం నరేష్, వెంకటేశ్వర్లు, నరసింహారావు, శ్రీరాములు, బాబురావు, శ్రీను, వుయికా శ్రీనివాస్, ఊఇక రాము తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి పట్టణంలోని శ్రీ శ్రీ శ్రీ మాతా పోచమ్మ బోనాల పండగ కార్యక్రమంలో పాల్గొన్న - ఉప్పల వెంకటేష్



కల్వకుర్తి పట్టణం ఆగస్ట్ 25 ప్రతినిధి సిద్ధిక్ ( నిజం చెపుతాం ):-కల్వకుర్తి పట్టణంలోని శ్రీశ్రీశ్రీ మాత పోచమ్మ తల్లి బోనాల గౌడ్ ల పోతురాజుల బోనాల ఉత్సవాలలో పాల్గొన్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ . ఈ కార్యక్రమంలో దారమోని గణేష్, వట్టేపు కిషోర్,బగ్గు, రామకృష్ణ, శేఖర్ గౌడ్,నాగరాజు, గణేష్, పాండు, గుండ్య నాయక్ ,రమేష్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ మినీ శిల్పారామం లో ఆకట్టుకున్న కూచిపూడి నృత్యం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి/ఉప్పల్, ఆగస్టు 25( నిజం న్యూస్) ఉప్పల్ మినీ శిల్పారామం లో ఆదివారం సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా కూచిపూడి నాట్య గురువు లక్ష్మి శ్రీ నాయుడు శిష్య బృందం మహాగణపతిమ్, శ్రీ హరి స్తోత్రం, శివ తాండవ స్తోత్రం, భో శంభో, జయ జయ భారతి, అన్నమాచార్య కీర్తన, గరుడగమనా, అయిగిరినందిని, మీనాక్షి పంచరత్న, నమో నమో భారతే మొదలైన అంశాలను యోగ్య, ఇషిక, రియా, అధ్య, తనూజ,సిరి, సమన్విత , చార్వి శ్రీ మొదలైన వారు ప్రదర్శించి మెప్పించారు.

## నాగులవంచ లో ట్రై సైకిళ్ల ను పంపిణీ చేసిన అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని



చింతకాని, ఆగస్టు 25. నిజం చెపుతాం. నాగులవంచ లో అంబటి వెంకటేశ్వరావు ఇంటి ఆవరణంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లిమండలంలోని 20మంది దివ్యాంగులకు ట్రై సైకిళ్ల ను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క ఆదివారం పంపిణీ చేశారు. నందిని విక్రమార్క మాట్లాడుతూ అమ్మ ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామని అలాగే దివ్యాంగులకు మా ఫౌండేషన్ ఎప్పుడు తోడు నిలుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, నాయకులు మదుపల్లి భాస్కర్, కూరపాటి కిషోర్, తిరుపతి గోవిందారావు, కన్నెబోయిన గోపి, బందెల నాగార్జున్, మాజీ యమ్ పి పి కోపూరి పూర్ణయ్య , మాజీ సర్పంచులు కంభం వీరభద్రం, నారపోగు కొండలరావు, ఆళ్ల రవిందర్, కాంద్ర పిచ్చయ్య, దేవాలయ కమిటీ అధ్యక్షులు నారగాని శ్రీను లతో పాటు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ అనుబంధ సంఘ నాయకులు మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు క్లస్టర్ ఇన్చార్జులు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జంపాల సుందరమ్మకు బీపీ నాయక్ ఘన నివాళి



బోనకల్ . ఆగస్టు 25, నిజం చెపుతాం ఆదివారం: జంపాల సుందరమ్మకు కాంగ్రెస్ నాయకులు బీపీ నాయక్ నివాళు లర్పించారు.బీసీ సంఘాల ఐక్యవేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఆళ్లపాడు గ్రామానికి చెందిన జంపాల రవి మాతృమూర్తి జంపాల సుందరమ్మ గత కొంతకాలంగా అనారోగ్య కారణాలవల్ల ఇటీవల స్వర్గస్తులయ్యారు.ఆదివారం ఆళ్లపాడు రవి స్వగృహానికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శ కార్యక్రమంలో బీసీ సంఘాల ఐక్యవేదిక మండల అధ్యక్షులు కాలసాని పరశురాం, భూక్య రమేష్ నాయక్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

## 11మహనీయుల జీవితాలను ఆదర్శంగా తీసుకోవాలి

**- సర్దార్ సర్వాయి పాపన్న అడుగుజాడల్లో నడవాలి.**
**- మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి.**



మహేశ్వరం, ఆగస్టు 25 నిజం, న్యూస్ ప్రతినిధి:మహనీయుల అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి అన్నారు ఆదివారం గట్టుపల్లిలో జరిగిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహావిష్కరణ సభలో మాజీ శాసనమండలి చైర్మన్ స్వామి గౌడ్ తో కలిసి ఆమె పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ఒక దిక్సూచిగా నిలిచి ఎన్నో పోరాటాలు చేశారని ఆమె గుర్తు చేశారు. దొరల భూస్వాముల అరాచకాలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప త్యాగధనుడని ఆమె కొనియాడారు. ప్రతి ఒక్కరూ అమరుల అడుగుజాడల్లో నడవాలని ఆమె సూచించారు. సమ సమాజ స్థాపన కోసం కృషిచేసిన గొప్ప సంఘసంస్కర్త సర్దార్ పాపన్న అని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ చైర్మన్ మంచే పాండు యాదవ్, వైస్ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు హనుమగల చంద్రయ్య, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆంగోత్ రాజు నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ వర్కల యాదగిరి గౌడ్, యూత్ అధ్యక్షుడు శ్రీను, పిఎసిఎస్ డైరెక్టర్ కడమోని ప్రభాకర్, శివ గంగా దేవాలయ మాజీ చైర్మన్ నిమ్మగూడెం సుధీర్ గౌడ్, నాయకులు మునగపాటి నవీన్, సయ్యద్ ఆదిల్ అలీ, నరసింహ గౌడ్, ఆంజనేయులు గౌడ్, పర్వతాలు గౌడ్, తుక్కుగూడ మున్సిపాలిటీ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు సామేల్ రాజు, మాజీ సర్పంచ్ అనిత ప్రభాకర్ రెడ్డి, సాజిత్, దుడ్డు కృష్ణ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీరామస్కూల్ లో మెడి కోవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్



శేరిలింగంపల్లి, 25 ఆగష్టు ( నిజాం చెపుతాం ):– శేరిలింగంపల్లి ప్రతినిధి.. శ్రీ రాంనగర్ కాలనీ లో ఆదివారం రోజు శ్రీ రాంనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం, ప్రెసిడెంటు కె. శివకుమార్ ఆధ్వర్యంలో కాలనీ లోని శ్రీరామ స్కూల్ లో మెడికోవర్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత మెడికల్ క్యాంప్ ను ఉదయం ఎనిమిది గంటల నుండి ఒంటి గంట వరకు నిర్వహించారు. ప్రజలకు వ్యాధుల పట్ల అవగాహన ఉండాలి అని దాని కోసం వ్యాధి ని ర్ధరణ పరీక్షలు చేయించుకుని రాబోయే వ్యాధుల పట్ల అప్రమత్తత తో ఉండి వ్యాధి సంబంధిత డాక్టర్ ల పర్యవేక్షణలో చికిత్స పొంది ఆరోగ్యంగా ఉండాలనీ ఈ సందర్భంగా తెలిపారు. కంటి, డెంటల్, షుగర్, వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీరామ స్కూల్ ప్రిన్సిపాల్ వేంకటేశ్వర రావు, కాలనీ వైస్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రాము, జాయింట్ సెక్రటరీలు, ప్రసాద్ , డాక్టర్ మల్లేష్, తిరుపతి యాదవ్ . నర్సింహా రెడ్డి, ప్రసాద రావు , శ్రీనివాస్ , రఫీ, ధనుంజయ్ లు పాల్గొన్నారు.

## మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్



**శేరిలింగంపల్లి, 25 ఆగష్టు ( నిజాం చెపుతాం ) :-**
**ఈరోజు** దిల్?సుఖ్?నగర్,బృందావన్ ఫ్రైడ్ బాంక్వెట్ హాల్ లో రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమ కార్యశాల లో మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మరియు ఎస్సీ మోర్చ జాతీయ నాయకులు కుమార్ తో కలిసి పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన దేశం లో అత్యధికంగా దేశం కోసం ధర్మం కోసం పనిచేసే సిద్ధాంత పరమైన క్రమశిక్షణ కలిగిన కార్యకర్తలు మన భారతీయ జనతా పార్టీ లోనే ఉన్నందుకు మనం గర్వించాలన్నారు, భారతీయ జనతా పార్టీ అధినాయకత్వం ఆదేశాల మేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతి కార్యకర్త కనీసం 1000 మంది సభ్యులను సమోదు చేయించాలని దేశం మొత్తంలో మన తెలంగాణ నుండి అత్యధిక సభ్యులను నమోదు చేయించి అందరికీ ఆదర్శంగా నిలవాలని, సభ్యత్వ నమోదు కొరకు 8800002024 నంబర్ కు మిస్డ్ కాల్ ఇప్పించాలని ఈ నంబర్ ను విస్తృతంగా ప్రచారం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ నాయకులు, వివిధ మోర్చల నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కష్టాల్లో ఉన్నవారిని వెతికి మరీ సాయం చేసిన విశ్వమాత: మదర్ థెరిసా

**- దివ్యాంగులకు సరిపడా నిత్యవసర వస్తువులు అందజేసే : యస్ఐ.ఆసిఫ్ అలీ**



పటాన్ చెరు ఆగస్టు 25 (నిజం చెపుతాం)దృఢ చిత్తంతో ఉండాలి పటాన్ చెరు యస్ఐ, ఆసిఫ్ అలీ ఆదివారం నాడు పటాన్ చెరు మండల పరిధి లోని ఇస్నాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కండర క్షీణత వ్యాధి బాధితుల సంఘం ఆధ్వర్యంలో మదర్ థెరీసా జన్మదిన పురస్కరించుకొని దాతలు చిట్కుల్ బ్యాలా చర్చ్ రాజ్యలక్ష్మి, ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శిరీష, అమెరిక ఫ్లోరిడాకు చెందిన రోనిత్ బొక్కిసం, రిషాంత్ బొక్కిసం, వీరందరి సహకారంతో 20మంది తీవ్రవైకల్య దివ్యాంగులకు ఒక నెలకు సరిపడా నిత్యవసర వస్తువులు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పటాన్ చెరు యస్ఐ ఆసిఫ్ అలీ పాల్గొని ఇలాంటి కదలలేని స్థితిలో ఉన్నా ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం అభినందించాల్సిన విషయం ఎంత కష్టమైన దృఢమైన మనస్సు తో ఉండాలి.మీకు ఎలాంటి సహాయం కావాలన్నా మేం మీకు చేస్తాం అని అభయం ఇచ్చారు.అమెరికా దేశంలోని ఫ్లోరిడా రాష్ట్రానికి చెందిన రోనిత్ బొక్కిసం (మెడిసిన్), రిషాంత్ బొక్కిసం (ఇంటర్మీడియట్) చదువుతున్న వీరిద్దరు అన్నదమ్ములు వాళ్ల అమ్మానాన్న సూచన మేరకు పార్ట్ టైం జాబ్ ద్వారా సంపాదించిన సంపాదనలో నుండి కొంచెం డబ్బుని సేవా కార్యక్రమాలకు ఖర్చు పెట్టడం విశేషం.రవికుమార్ మాట్లాడుతూ ఈ విద్యార్థులు ఇకనుండి కేకేవిబిఎస్ నిర్వహించే సేవా కార్యక్రమాలకు తమ వంతు సహకారం ఉంటుందని తెలియజేశారని జూన్ నెలలో నన్ను ప్రత్యేకంగా కలిసి మాట ఇచ్చారు ఆ మాట ప్రకారం ఈరోజు ఈ కార్యక్రమానికి సహాయం చేయడం జరిగిందని అన్నారు.ఈకార్యక్రమంలో మహేష్, వెంకోబా, శ్రీనివాస్, బాపువెంకన్న, ప్రభుత్వ ఉపాధ్యాయురాలుశిరీష ,సునీత తదితరులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ఘనంగా సౌడమ్మ, మల్లన్న బోనాలు



మహేశ్వరం, ఆగస్టు 25 నిజం, న్యూస్ ప్రతినిధి: మహేశ్వరంలో సౌడమ్మ మల్లన్న బోనాలు అత్యంత ఘనంగా యాదవ సోదరులు జరుపుకున్నారు. ఉదయం నుండి ఆయా దేవాలయాల వద్ద బోనాల సందడి నెలకొంది. గ్రామ దేవతలకు బోనాలను సమర్పించుకొని ప్రజలు మొక్కులను చెల్లించుకున్నారు. మల్లన్న గుడి దేవాలయం వద్ద పేయాల మహేందర్ కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం నిర్వహించారు. అనంతరం అన్నదాత నిర్వాహకునికి యాదవ సంఘం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు దుడ్డు కృష్ణ యాదవ్, యాదవ సంఘం నాయకులు మాజీ ఎంపిటిసి సుదర్శన్ యాదవ్, వంగూరు మల్లయ్య, నాగేష్, నవీన్, శ్రీశైలం, యాదగిరి, మాజీ సర్పంచ్ ఆనందం, గోల్కొండ సాంబయ్య, చిట్టప్ప, శివగంగ దేవాలయ మాజీ డైరెక్టర్ పేయల బాలమణి తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాలు చైతన్యం ద్వారానే హక్కులు సాధించుకుంటాం





**- అనేక రకాలుగా బుసలు కొడుతున్న కులవివక్షత.**
**- యువతరాన్ని చైతన్యం చేయడం కోసమే జ్ఞానమాల నిర్వహణ.**
**- దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి శంకర్.**

మహేశ్వరం, ఆగస్టు 25 నిజం, న్యూస్ ప్రతినిధి:అణగారిన వర్గాల ప్రజలందరూ చైతన్యం ద్వారానే తమ తమ హక్కులను సాధించుకోవాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి ఎల్ జి శంకర్ అన్నారు. అల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని మచ్చ బొల్లారం డివిజన్ కౌకూర్ లో ఆదివారం 31 వ వారం మహనీయులకు నిర్వహించే జ్ఞానమాల కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు తో కలిసి ఆయన పాల్గొన్నారు . ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలోని నిచ్చెన మెట్ల కుల వ్యవస్థలో అంటరానితనం వివక్షత అనేక రూపాల్లో బుస కొడుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అర్హులకు అందాలంటే ప్రతి ఒక్కరు చైతన్యవంతులు కావాలని దాని ద్వారా వారి వ్యక్తిగత అభివృద్ధికి ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. అణగారిన వర్గాల ఐక్యత తోటి హక్కులు సాధించుకుంటామని పి ఎల్ జి శంకర్ స్పష్టం చేశారు. కార్యక్రమంలో కౌకూరు లో మహనీయుల విగ్రహాలకు జ్ఞానమాల నిర్మాణ కమిటీ అధ్యక్షులు పోతురాజు శ్రీనివాస్ తో పాటు కమిటీ సభ్యులు జి పి శ్యామల రావు , జక్కుల భాగ్యమ్మ, ఎం మంగాదేవి , జి నాగమణి , పి శ్రీనివాస్ , జి బాల నరసింహ , బి ఎస్ రవీంద్రనాథ్, బాలయ్య, నాగేశ్వర్, పి రాజు , పి శంకర్, కే జగదీష్, జి రాజు , బి నరసింహ, పి మహేష్ , వై రవి, బి దుర్గా దాస్ , పి దత్త సాయి లు పాల్గొన్నారు. లోతుకుంట లో 77 వ వారం జ్ఞానమాల నిర్వహణ కంటోన్మెంట్ అల్వాల్ సరిహద్దులోని లోతుకుంటలో 77వ వారం జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అనంతరాజు, పురం కన్నయ్య, అస శ్రావణ్ కుమార్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్ లో 62 వ వారం జ్ఞానమాల నిర్వహణ అల్వాల్ మున్సిపల్ సర్కిల్ పరిధిలోని ఓల్డ్ ఆల్వాల్ అంబేద్కర్ నగర్ లో గంపల రాజయ్య ఆధ్వర్యంలో 62వ వారం జ్ఞానమాల నిర్వహణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ , మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. యాప్రాల్ లో 32 వ వారం జ్ఞానమాల నిర్వహణ యాప్రాల్ లో 32వ వారం యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళి అర్పించారు.

## అసైన్డ్ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



చేవెళ్ల, ఆగస్టు 25 (నిజం న్యూస్) : రంగారెడ్డి జిల్లా శంకర్పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో ఎన్నో ఏండ్ల నుంచి వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్న కొండకల్ తండా వాసుల అసైన్డ్ భూములను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని భూ బాధితులు ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మిర్సాంబ్ కుంట, వల్లభ స్వామి కుంట, బిల్లా దఖలు, గిరిజనుల అసైన్డ్ భూములను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న అపర్ణ కన్స్ట్రక్షన్స్?? ప్రైవేట్ లిమిటెడ్ వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తండాలో శ్మశాన వాటికలను ధ్వంసం చేసి తండావాసులను బెదిరింపులకు గురిచేస్తున్నారని భూ బాధితులు వాపోయారు. అపర్ణ కన్స్ట్రక్షన్స్?? ప్రైవేట్ లిమిటెడ్ నిర్వాహకులపై అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వేడుకుంటున్నారు. ఈ కార్యక్రమంలో తండావాసులు శంకర్ నాయక్, చందర్ రెడ్యా, రవి, రమేశ్, లక్ష్మణ్, దుబ్యా, గోపాల్, శంకర్, రమేశ్, బాలు, బాబు, స్లోమా, శంకర్, సురేశ్, రాజు, రవి, మూడవత్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## చదువు యాదయ్య ధైర్యసాహసాలు తెలంగాణకు గర్వకారణం

**- ఎమ్మెల్యే కాలే యాదయ్య**



చేవెళ్ల, ఆగస్టు 25 (నిజం న్యూస్) :చదువు యాదయ్య ధైర్యసాహసాలు తెలంగాణకు గర్వకారణమని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన పోలీసు సిబ్బంది, అగ్నిమాపక దళ సభ్యులు, హెూంగార్డులు తదితరుల పేర్లను కేంద్ర హెూం మంత్రిత్వ శాఖ రాష్ట్రపతి గ్యాలంటరీ పథకానికి ఎంపిక చేసి ప్రకటించిన విషయం తెలిసిందే. దానిలో చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ చదువు యాదయ్య రాష్ట్రపతి గ్యాలంటరీ పథకానికి ఎంపిక అవ్వడం అభినందనీయమని ఎమ్మెల్యే యాదయ్య పేర్కొన్నారు. ఆదివారం చదువు యాదయ్య స్వగ్రామమైన మీర్జాగూడ గ్రామంలో ఆయనకు సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాలే యాదయ్య ముఖ్య అతిథిగా హాజరై కానిస్టేబుల్ యాదయ్య దంపతులకు శాలువాలు కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. విధి నిర్వహణలో తన ప్రాణాలను లెక్క చేయకుండా వీరోచితంగా పోరాడి దొంగలను పట్టుకున్న యాదయ్య లాంటి వారు పోలీసు శాఖలో అరుదుగా ఉంటారని, తన ధైర్య సాహసాలు అనుసరణీయమన్నారు. మిర్జాగూడ గ్రామం నుంచి ఏకంగా రాష్ట్రపతి శౌర్య పతాకానికి ఎన్నికవ్వడం, అందులో చేవెళ్ల నియోజకవర్గం నుంచి ఎన్నికైనందుకు ఎంతగానో గర్వపడుతున్ననన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీ అధ్యక్షులు పడాల వెంకటస్వామి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సున్నపు వసంతం, మిర్జాగూడ మాజీ సర్పంచ్ భీమయ్య, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజా ఆగిరెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మర్పల్లి కృష్ణారెడ్డి, గుండాల రాములు, పెంటయ్య గౌడ్, శంకర్, బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి అత్తెల్లి అనంత్ రెడ్డి, బీజేపీ యువ నాయకులు డా.వైభవ్ రెడ్డి, నాయకులు ప్రభాకర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయం

**- బీఆర్ఎస్ నాయకులు నడికుడ అంజన్ గౌడ్**



చేవెళ్ల, ఆగస్టు 25 (నిజం న్యూస్) : గ్రామీణ ప్రాంతాల్లో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటుచేసి పేదలకు సేవచేయడం అభినందనీయమని బీఆర్ఎస్ నాయకులు నడికుడ అంజన్ గౌడ్ అన్నారు. ఆర్గానో, శ్రీశ్రీ హెూలిస్టిక్స్ వారి ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్ల మండల పరిధిలోని అంతారం గ్రామంలో నిర్వహించిన వైద్య శిబిరానికి హాజరై మాట్లాడారు. ఉచిత వైద్య శిబిరాల్లో ముందస్తు ఆరోగ్య పరీక్షలు చేసుకోవడం వల్ల సకాలంలో వ్యాధి నిర్ధారణ జరుగుతుందని, తద్వారా సకాలంలో చికిత్స పొందవచ్చన్నారు. ప్రస్తుతం మన తీసుకునే ఆహారం, వాతావరణంలో వస్తున్న మార్పులు, ఇతర కాలుష్యాల వలన ప్రతి ఒక్కరు అనారోగ్యాల బారిన పడుతున్నారని, ఇలాంటి పరిస్థితిలో ఆరోగ్యం పట్ల నిర్లక్షం వద్దని, ప్రతిఒక్కరూ ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు చేసుకొని ఆరోగ్య జాగ్రత్తలు పాటించాలని సూచించారు. పేద ప్రజలు ఉచిత వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో సుమారు 120 కి పైగా మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందించినట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్గానో ఫౌండర్ అడిగోపుల విజయదుర్గ, వైద్యులు డాక్టర్ ఎంఏ రషీద్, డాక్టర్ నాగరాజు, ఆర్గానో డిప్యూటీ మేనేజర్ రవీందర్, బీఆర్ఎస్ నాయకులు వీరాంజనేయులు, పాండు, అంబేద్కర్ యూత్ అధ్యక్షుడు మణికంఠ, గ్రామ యువకులు మహేష్, చంద్రశేఖర్, వైద్య సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

జా



మాడ్గుల ఆగస్టు 25 (నిజం చెపుతాం): రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆర్ఓఆర్ 2024 ముసాయిదాపై శనివారం నిర్వహించిన అవగాహన సదస్సులో మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి మండల కాంగ్రెస్ నాయకులతో కలిసి తెలంగాణ భూమి హక్కుల రికార్డుల పై నిర్వహించిన సదస్సులో పాల్గొని కాంగ్రెస్ ప్రభుత్వంలో భూమి హక్కులపై కొత్తగా ఏర్పాటు చేసే చట్టంపై ఆయన తగు సలహాలు,సూచనలు తెలియజేసినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొప్పుల జగన్ గౌడ్ ఎరుకలి శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన ఎ ప్రదీప్



చేవెళ్ల, ఆగస్టు 25 (నిజం న్యూస్) :చేయాలని బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు, అవార్డు సెలక్షన్ నేషనల్ కమిటీ ఛైర్మన్ నల్లా రాధాకృష్ణ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన ఎ ప్రదీప్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం నగరంలో అవార్డు నేషనల్ కమిటీ ఛైర్మన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎ ప్రదీప్ మాట్లాడుతూ.. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు అంబేద్కర్ అని, రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్కే దక్కిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడానికి కృషి చేసిన పెద్దలకు రుణపడి ఉంటానని, వారి నమ్మకాలను వమ్ము చేయకుండా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని చెప్పారు.

# ఇర్విన్ లో జియో సిగ్నల్స్ లేక ఇబ్బందులు



మాడ్గుల ఆగస్టు 25 (నిజం చెపుతాం): రంగారెడ్డి జిల్లా మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో జియో టవర్ ఉన్నప్పటికీ గత ఆరు నెలల నుండి సిగ్నల్స్ సక్రమంగా రాక వినియోగదారులు వందల రూపాయలు పెట్టి రీఛార్జి చేసుకొని నష్టపోతున్నామని ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై టవర్ యజమాన్యం, ఉద్యోగులు తక్షణమే స్పందించి సిగ్నల్స్ సక్రమంగా అందేలా చూసి వినియోగదారుల బాధలు తీర్చాలని ఇర్విన్ గ్రామంతో పాటు సమీప గ్రామాలలోని జియో సిమ్ కార్డులు వాడే వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు.దులు

# సీపీఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కె రామస్వామి ఎన్నిక



చేవెళ్ల, ఆగస్టు 25 (నిజం న్యూస్) : ఆగస్టు 22 నుండి 24 వరకు వరంగల్ హనుమకొండలో భారత కమ్యూనిస్టు పార్టీ తెలంగాణ రాష్ట్ర నిర్మాణ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశాలలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా కె రామస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. నాపై మరింత బాధ్యత పెరిగిందని, పార్టీ బలోపేతానికి మరింత ఉత్సాహంగా కృషి చేస్తానని, కార్మిక, కర్షక, రైతు ,ప్రజా సమస్యలపై మరింతగా గళం ఎత్తుతానని, నామీద నమ్మకం ఉంచి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా ఎన్నుకున్నందుకు సీపీఐ తెలంగాణ రాష్ట్ర పార్టీ నాయకులకు, జిల్లా పార్టీ నాయకులకు, చేవెళ్ల నియోజకవర్గం పార్టీ నాయకులకు ప్రత్యేకంగా విప్లవ కృతజ్ఞతలు తెలుపుతునని అన్నారు.

# అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికైన ఎ ప్రదీప్



**- అంబేద్కర్ ఆశయ్య సాధనకు కృషి చేస్తానన్న ప్రదీప్**

చేవెళ్ల, ఆగస్టు 25 (నిజం న్యూస్) : మహనీయుల అడుగుజాడల్లో నడిచి వారి ఆశయ సాధనకు కృషి చేయాలని బీఎస్ఏ జాతీయ అధ్యక్షుడు, అవార్డు సెలక్షన్ నేషనల్ కమిటీ ఛైర్మన్ నల్లా రాధాకృష్ణ అన్నారు. చేవెళ్ల మండల పరిధిలోని ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన ఎ ప్రదీప్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డుకు ఎంపికయ్యారు. ఆదివారం నగరంలో అవార్డు నేషనల్ కమిటీ ఛైర్మన్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు గ్రహీత ఎ ప్రదీప్ మాట్లాడుతూ.. అనగారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడిన మహనీయులు అంబేద్కర్ అని, రాజ్యాంగంలో అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన ఘనత అంబేద్కర్‌కే దక్కిందన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ అవార్డు రావడానికి కృషి చేసిన పెద్దలకు రుణపడి ఉంటానని, వారి నమ్మకాలను వమ్ము చేయకుండా అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తానని చెప్పారు. ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని, దళితులను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు తనవంతు సహకారం అందిస్తానని వెల్లడించారు. ప్రదీప్ కు అవార్డు రావడం పట్ల చేవెళ్ల సహకార సంఘం డైరెక్టర్ ఫైండ్ల మధుసూదన్ రెడ్డి హర్షం వ్యక్తం చేస్తూ ప్రదీప్ ను అభినందించారు.

# రక్త దానం... చేయండి ప్రాణదాతలుకండి....



**- తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్ జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి.**

–మహేశ్వరం, ఆగస్టు 25 నిజం, న్యూస్ ప్రతినిధి:హైదరాబాద్ పహడిషరీఫ్ సాయినగర్ లోని సున్ సైన్ అకాడెమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో ముఖ్య అతిథిగా తెలంగాణ పట్టణ ఆర్థిక మరియు మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ఛైర్మన్, కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో, ప్రమాద సమయంలో రక్త దానం చేయడం అనేది ఒక ప్రాణాన్ని కాపాడటమే కాకుండా ఒక కుటుంబాన్ని కూడా ఎంతో మేలు చేసినవాళ్లు అవుతారని ఆయన అన్నారు. ముఖ్యంగా యువత బాధ్యతతో ముందుకు వచ్చి ఇలాంటి మంచి పనులు చేయడం చలా అభినందనీయం అని ఆయన కొనియాడారు. ఇంత మంచి కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులకు ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సున్ సైన్ అకాడెమీ డైరెక్టర్ షారుఖ్ ఉద్దీన్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మహమ్మద్, బారీ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అంబెద్కర్ అందరివాడు ఏ ఒక్క సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదు.. అయన ఒక యూనివర్సల్

**- అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ**





ఇల్లంతకుంట ఆగస్టు 25(నిజం చేపుతాం)ఇల్లంతకుంటమండలంలోని కందికట్కూర్ గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆవిష్కరణ మరియు అంబేద్కర్ కమ్యూనిటీ భవనం ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంబించిన మానకొండూర్ నియోజకవర్గ శాసనసభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డా. బాబాసాహెబ్ అంబేద్కర్ ఒక మాల మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని ఆపాదించుకుంటూ ఆయనను విస్మరిస్తున్నారు.కులమతాలకు అతీతంగా భారతదేశంలో సమప్రాతపాదికంగా వ్యవహరించేది ఒక అంబేద్కర్ మాత్రమేనని తెలిపారు.అదే విధంగా అప్పుడున్నటువంటి అశ్రుస్పృత అవమానకరమైన సంఘటన ఎదుర్కొని నిమ్న జాతిలో పుట్టి అంకుటిత దీక్షతో చదువు అనే ఒక ఆయుధాన్ని సమకూర్చుకొని దాని మూలంగా అనేక డిగ్రీలను సొంతం చేసుకొని ప్రపంచ మేధావిగా వర్ధిల్లుతూ ఈరోజు మన ముందు ఉన్నాడు ప్రపంచంలోని అత్యధిక డిగ్రీలు సంపాదించిన వారు నలుగురు వ్యక్తులు ఆ జాబితాలో అంబేద్కర్ ఒకరు.మన భారతదేశంలో ఆయనను ఒక భారత రాజ్యాంగం రచించడం మూలంగానే గుర్తిస్తూన్నారే తప్ప వేరే ఏ విషయంలో గుర్తించడం ఎందుకనగంటే ఆయన పుట్టడం నిమ్న జాతులలో పుట్టి ఈరోజు ప్రపంచంలో అందరి కంటే ఎత్తులో ఉన్నాడు.దానిని బేరీజు చేసుకొని కొన్ని సామాజిక వర్గాలు బురదజల్లే ప్రయత్నం చేస్తూనే ఉన్నాయి.ఆయన ఏ రోజు కూడా ఏ మతాన్ని అయినా ఏ కులానైనా కించపరిచేలా చేయకుండా అన్ని కులాల అన్ని మతాల ప్రాతిపాదికంగా రాజ్యాంగాన్ని తనకున్నటువంటి పరిస్థితులు తగ్గట్టుగా భవిష్యత్తును ఆలోచించి ముందు తరాల వారికి సమతూకంగా ఉండాలని ఒక సంకల్పంతో రాజ్యాంగాన్ని వ్రాశాడు.గొప్ప రాజనీతి తత్వాన్ని అలవర్చుకొని భారత రాజ్యాంగాన్ని రచించడం జరిగింది.ఆ ముసాయిదా కమిటీలో కూడా ప్రతి సామాజికవర్గం నుండి తీసుకొని వారికి సమనప్రతిఫలాలు అందేలా వారు కృషిచేశారు.ఆయన ఇతర దేశాల్లో చదువుకునే రోజుల్లో ఏ విధంగా ప్రజలు అక్కడ వారి హక్కులను ఏ విధంగా పొందుతున్నారని పరిశీలన చేశారు.అదే తృణప్రాయంగా మనదేశంలోని ప్రతి ఒక్క పౌరుదు లింగ వివక్షత లేకుండా సమపాతిపాదితంగా హక్కుల సంక్రమించాలని ఉద్దేశంతో అందులో పొందుపరచడం జరిగినది పేర్కొన్నారు.ఆయన చదువుకున్న రోజుల్లో అతను ఇబ్బందులు ఎదుర్కొన్న సంఘటనలను తన జాతి యొక్క ప్రజానీకానికి రాకుండా వెసులుబాటు కల్పించాలని దృఢమైన భారత రాజ్యాంగాన్ని రచించిన గొప్ప మేధావి ఇప్పటివరకు కూడా మన దేశంలో గుర్తించలేని అమెరికాలోని ఒక యూనివర్సిటీ వారు అతనిపై పరిశోధనలు చేసి ఒక సంవత్సర కాలంలో ఒక రోజును ఆయన సింభాలిక్ గా(నాలెడ్జ్) పేర్కొనడం జరిగినది.అనంతరం ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం అధిపతి ప్రొఫెసర్ కాశీం మాట్లాడుతూ అంబేద్కర్ అంటే ఒక మాల మాదిగ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి కాదు భారతదేశంలో అన్ని కులాలకు మతాలకు సంబంధించిన వ్యక్తి ఆయన రచించిన రాజ్యాంగ మూలంగానే ఈ నాడు మనము సమాజంలో మర్యాదలు వెసులుబాటు కల్పించడం జరుగుతుందని తెలియజేశారు.గాంధీ,నెహ్రూ,అంబేద్కర్ ఈ ముగ్గురి యొక్క తారతమ్య భేదాలను క్లుప్తంగా వివరించడం జరిగినది నెహ్రూ బ్రాహ్మణ సామాజిక వర్గానికి గాంధీజీ వైశ్య సామాజిక వర్గానికి అంబేద్కర్ దళిత సామాజిక వర్గానికి ఆపాదించి వారిద్దరిని స్వాతంత్ర సమరయోధులకు గుర్తించడం జరిగింది కానీ అంబేద్కర్ ని దళిత సామాజిక వర్గానికి మాత్రమే ఆపాదించి గుర్తించడానికి వెసులుబాటు కల్పించలేదు ఎందుకంటే ఆయన పుట్టుకనే నిమ్నజాతిలో పుట్టడం వలన అందుకే ఆయన ఎంచుకున్న మార్గం చదువు ఈ చదువు అనే అంకుటిత దీక్షతోని అనేక డిగ్రీలు అనగా 18 డిగ్రీలు చేసి ఒక మహోన్నతమైన వ్యక్తిగా కీర్తించబడుతున్నాడు.మరొక విషయం ఏమిటంటే అంబేద్కర్ యొక్క జీవిత చరిత్ర మనము గమనించినట్లయితే భారత రాజ్యాంగాన్ని రెండు సంవత్సరాల 11 నెలల 18 రోజులలో రచించడం జరిగినది అదేవిధంగా జయంతి వర్ధంతిలను మాత్రమే మనం గుర్తుపెట్టుకుని ఏప్రిల్ 14న జయంతిని డిసెంబర్ 6వ తేదీన వర్ధంతికి మాత్రమే గుర్తు పెట్టుకొని ఆయన విగ్రహానికి మాలలు వేస్తూ నివాళులర్పిస్తున్న అనే తప్ప ఆయన చూపిన సన్మాన మార్గాన్ని మనం ఎంచుకోలేకపోవడం గమనార్హం ఒకటి ఆయన చూపించినటువంటి మార్గ నిర్దేశాలు మనం నడవకపోవడం మన దుర్మార్గమైన చర్యగా భావించవచ్చు చదువుకోవడానికి కూడా అంటరాని తత్వాన్ని అనుభవించిన వ్యక్తి అటువంటి అంటరాని తత్వాన్ని రాకుండా నా జాతి ప్రజలకు చూసుకోవాల్సిన బాధ్యత తనపై ఉందని ఈరోజు భారత రాజ్యాంగాన్ని రచించి మన ముందు ఉంచడం జరిగింది కానీ మనము చదువును మాత్రం నిర్లక్ష్యం చేస్తూ ఎప్పటిలాగే వ్యవహరించడం సరికాదన్నారు ఇకనైనా ప్రతి ఒక్కరు చదువుకుంటేనే నైతిక విలువలు ఉంటాయని సమాజంలో మంచి గుర్తింపు దొరుకుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఆహార భద్రత కమిషన్ సభ్యులు ఓరుగంటి ఆనంద్,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్,అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు తడ్కపెల్లి భూమయ్య,కెవిపిఎస్ అధ్యక్షులు భూరం అభినవ్,కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి పసుల వెంకటి,తెలంగాణ అంబెద్కర్ సంఘ ఆర్గనైజింగ్ సెక్రెటరీ సావనపెల్లి రాకేష్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ విభాగం అధ్యక్షుడు అంతగిరి వినయ్ కుమార్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూంపెల్లి రాఘవ రెడ్డి,అంబెద్కర్ యువజన సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు బిగుళ్ల కృష్ణ అంబేద్కర్ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు భరోసా అందక- వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు





పెన్ పహాడ్ ప్రతినిధి ఆగస్టు 25 నిజం చెపుతాం:రైతు భరోసా అందక వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తున్న రైతులు, రైతు భరోసా కోసం రైతుల ఎదురుచూపు లు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు మేము అధికారంలోకి వస్తే రైతు భరోసాను 7500 ఇస్తామని చేసిన వాగ్దానం ప్రకటనకే పరిమితమై నీటి మీద మూటలుగా మారింది, వానాకాలం సీసన్ ప్రారంభమై నెల రోజులు కావస్తున్నా వ్యవసాయ నాట్లు ముమ్మరంగా కొన సాగుతున్న నేటికి రైతుల అకౌంట్లో రైతు భరోసా జమ కాక రైతులు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారు. ఏ పథకానికి లేని అభిప్రాయ సేకరణ రైతు సంక్షేమ పథకాలకు ఎందుకని రైతులు ప్రశ్నిస్తున్నారు. పంట వేసే ముందు ఇవ్వాల్సిన రైతు సాయం ఇవ్వకుండా రుణమాఫీ పేరుతో రైతులను ఆగం చేస్తున్నారని రైతు భరోసా ఇవ్వకుండా కప్పిపుచ్చుకోవడం కోసం కాలయాపన చేస్తున్నారని విమర్శలు రైతుల నుండి, సర్వత్ర రైతు సంఘం నాయకుల నుండి, వినవస్తున్నాయి కొంతమంది నాయకుల పొంతనలేని ప్రకటనలు చేయడంతో అసలు వస్తాయా రావా అని సందిగ్ధంలో రైతులు కొట్టుమిట్టాడుతున్నారు. సేద్యం చేసే భూమికి ఇస్తామని ఒకసారి, 10 ఎకరాలు వరకేనని ఒకసారి, ఐదు ఎకరాల అని ఒకసారి చేస్తున్న ప్రకటనలతో రైతులు అయోమయానికి గురి అవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు యుద్ధప్రాద పదికన రైతు సహాయం అకౌంట్లో జమ చేసి వడ్డీ వ్యాపారుల కబంధహస్తాల నుండి రైతులను కాపాడాలని రైతులు రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా బీపీ మండల్ 106వ జయంతి వేడుకలు

**- బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి**



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 25(నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని జ్యోతి రావు పూలే విగ్రహం వద్ద బీసీ రిజర్వేషన్ల పితామహుడు మాజీ ముఖ్యమంత్రి మాజీ జాతీయ బీసీ కమిషన్ ఛైర్మన్ బిందేశ్వర ప్రసాద్ బిపి మండల్ 106వ జయంతిని జిల్లా బీసీ సంక్షేమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి అధ్యక్షత వహించి ఈ సంధర్భంగా మాట్లాడుతూ..బీసీల అధ్యుడు.(బీపీ మండల్) బిందెశ్వరి మండల ప్రసాద్ ఉత్తర ప్రదేశ్ లో 25 ఆగస్టు 1918లో జన్మించారు. ఆయన పెరిగింది. బీహార్ లోని మాదాపూర్ జిల్లా మోరి గ్రామంలో 1952లో బీహార్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున తొలిసారి గెలుపొందారు. బలహీన వర్గాలైన కుర్మిలపై అగ్రవర్ణ రాజపుత్రుల దాడులను ఖండించారు. ఈ దాడులపై అసెంబ్లీలో మాట్లాడానికి నాడు అసెంబ్లీలో బీహార్ సీఎం అవకాశం ఇవ్వకపోవడంతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. అనంతరం సంయుక్త సోషలిస్టు పార్టీని స్థాపించారు. బీహార్ లో ఏడవ ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చిన వెంటనే 1978లో మండల కమిషన్ ఏర్పాటు చేశారు.1980 డిసెంబర్ 31న నివేధిక కూడా సమర్పించారు. ఆ నివేదిక పది సంవత్సరాల తర్వాత వీపీ సింగ్ ప్రధాని కలిసి మండల కమిషన్ సిఫారసులు అమలు చేయాలని కోరారు. ఈ రకంగా ఆయన ఎన్నో సేవలను బీసీల కోసం అందించడం జరిగింది. మనమంతా ఆయనను ఆదర్శంగా తీసుకోవాలని బీసీలను కోరారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘాల రాష్ట్ర నాయకులు పథకం లక్ష్మీనారాయణ గౌడ్, సాబన్ కార్ వెంకటేష్, రేకల శ్రీనివాస్, సత్యనారాయణ గౌడ్ వెంకటాచారి,నరేష్, నారాయణ,మోహన్ తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

# మంగూర్ గ్రామంలోని శ్రీ శ్రీ శ్రీ భరణి పోచమ్మ బోనాల పండగ



- కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలం నిజం సాగర్ మండలం ( నిజం చెపుతాం ):- ఆగస్టు 25 మంగళూరు గ్రామంలో శ్రీ శ్రీ భరణి పోచమ్మ తల్లి బోనాల పండుగలు పోతురాజుల బోనాల ఉత్సవాలలో గ్రామ పెద్దలు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సాకలి సాయిలు గ్రామ మాజీ సర్పంచ్ రమేష్ ఉప సర్పంచ్ దత్తు గ్రామ పెద్దలు లక్ష్మారెడ్డి కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.బోనాల పండగ

# కూచిపూడి నాట్యంతో యూనివర్సల్ బుక్ ఆఫ్ అవార్డు అందుకున్న కుమారి జ్యోతిర్మయి రెడ్డి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో ఆగస్టు 25(నిజం చెపుతాం) హైదరాబాద్ రవీంద్ర భారతిలో ఆదివారం రోజు మైథిలి ఆర్ట్స్, హైదరాబాద్ వారు నిర్వహించిన కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా, భువనగిరి పట్టణానికి చెందిన మోత్కూపల్లి ప్రియాంక రెడ్డి,హరినాథ్ రెడ్డి గారి కుమార్తె కుమారి జ్యోతిర్మయి రెడ్డి కూచిపూడి నాట్యమును చూసీ యూనివర్సల్ బుక్ ఆఫ్ అవార్డు కార్యక్రమ నిర్వాహకులు ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా డాన్స్ మాస్టర్ రమేష్ రాజ్, రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి మాజీ అధ్యక్షులు డాక్టర్ ఏంపల్ల బుచ్చిరెడ్డి,గడ్డం జ్ఞాన ప్రకాష్ రెడ్డి తదితరులు కుమారి జ్యోతిర్మయికీ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు.